జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 18 జూలై 2026 | సంపుటి: 19 | సంచిక: 133 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , ఆషాఢ మాసము , తిథి: పాడ్యమి - 11:53:40 వరకు నక్షత్రంపుష్యమి - 21:47:53 వరకు కరణంబవ - 11:53:40 వరకు, బాలవ - 22:21:00 వరకు పక్షంశుక్ల యోగంహర్షణ - 08:04:35 వరకు, వజ్ర - 28:30:30 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## బ్రిటన్ కొత్త ప్రధానిగా ఆండీ బర్న్‌హామ్

### కీర్ స్టార్మర్ రాజీనామాతో కొత్త ప్రభుత్వ ఏర్పాటు

న్యూఢిల్లీ,జులై17(ప్రజాజ్యోతి): బ్రిటన్ రాజకీయాల్లో కీలక పరిణామం జరిగింది. అధికార లేబర్ పార్టీ కొత్త నాయకుడిగా ఆండీ బర్న్‌హామ్ శుక్రవారం రోజు అధికారికంగా ఎన్నికయ్యారు. దీంతో ఆయన వచ్చే సోమవారం రోజు యునైటెడ్ కింగ్‌డమ్ కొత్త ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుత ప్రధాని కీర్ స్టార్మర్ రాజీనామా సమర్పించిన వెంటనే కింగ్ ఛార్లెస్- ××× ఆయనను ప్రభుత్వం ఏర్పాటు

## 60శాతం సర్ డిజిటైజేషన్ పూర్తి

### రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్,జులై17(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ఇప్పటి వరకూ సర్ ప్రక్రియ 60 శాతం డిజిటైజేషన్ పూర్తయిందని రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలోని సుల్తాన్పూర్, ఐలాపూర్, పటాన్ చెరులో బీఎల్వోలు నిర్వహిస్తున్న సర్ శిబిరాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. సర్ ప్రక్రియపై బీఎల్వోలను అడిగి మిగతా 2లో..

## భారతీయ రైల్వే చరిత్రలో

# మరో మైలురాయి

- హైడ్రోజన్ రైలుతో నూతన శకం ఆరంభం
- తొలి రైతులను జెండా ఊపి ప్రారంభించిన మోదీ
- అనేక ప్రత్యేకతలతో పర్యావరణహితంగా తయారీ



న్యూఢిల్లీ,జులై17(ప్రజాజ్యోతి): భారతీయ రైల్వే చరిత్రలో మరో మైలురాయి చేరింది. భారత రైల్వే చరిత్రలో నూతన శకం ఆరంభమైందనే చెప్పాలి. రైల్వే రంగంలో పర్యావరణహిత విధానాలను ప్రవేశపెట్టే దిశగా కీలక ముందడుగు పడింది. దేశంలోనే తొలిసారిగా హైడ్రోజన్‌తో నడిచే రైలు శు క్రవారం పట్టాలెక్కింది. హైడ్రోజన్‌తో నడిచే తొలి రైలును ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రారంభించారు. హరియాణాలోని జింద్-సోనిపట్ మధ్య 89 కిలోమీటర్ల మార్గంలో ఈ రైలు ప్రయాణించనుంది. ఉత్తర రైల్వేలో ప్రయోగాత్మక ప్రాజెక్టుగా దీనిని ప్రవేశపెట్టారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ సాంకేతికతను రైల్వేలో వినియోగిస్తున్నారు. హైడ్రోజన్ ద్వారా విద్యుదుత్పత్తి చేసి రైలును నడిపే ఈ సాంకేతికతను డీజిల్ ట్రైన్స్‌కు ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్టులో హైడ్రోజన్ నిల్వ, ఇంధనం నింపే ప్రత్యేక సదుపాయాలనూ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'హైడ్రోజన్ రైలు సేవలను ప్రారంభించిన దేశాల మిగతా 12లో..




## ధరణి అక్రమాలపై విచారణకు

# సిట్ ఏర్పాటు

- ఇక పంచాయితీల నిధులను నేరుగా బ్యాంకులో జమ
- ట్రెజరీలో జమచేసే నిబంధన ఎత్తివేసిన కేబినేట్
- జగిత్యాల జిల్లా డిగ్రీకాలేజీలో పోస్టు భర్తీకి ఆమోదం
- పటాన్‌చెరులో ఇందిరమ్మ ఇళ్లకు భూ కేటాయింపు
- బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ మార్పునకు ఆమోదం
- తెలంగాణ రాష్ట్ర కేబినేట్ కీలక నిర్ణయం
- పలు ప్రాజెక్టుల అంచనా వ్యయాల పెంపు

భూముల రికార్డులు, భూ క్రయ విక్రయాలకు సంబంధించి ధరణి పోర్టల్ ద్వారా జరిగిన అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణకు ప్రత్యేక సిట్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి తెలిపారు. 2020 అక్టోబర్ 29 నుంచి ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చిందన్నారు. అప్పటి నుంచి రాష్ట్రంలో జరిగిన భూముల రిజిస్ట్రేషన్లు, రికార్డుల మార్పులు, వ్యవసాయ భూములు, అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూముల బదలాయింపులు సహా జరిగిన అన్ని అనుమానాస్పద లావాదేవీలను లోతుగా పరిశీలించాలని మంత్రివర్గం నిర్ణయించిందని వివరించారు.

హైదరాబాద్,జూలై17(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. ప్రజా సంక్షేమం, పరిపాలన సంస్కరణలు, మౌలిక వసతుల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలను తీసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశం ముగిసింది. దాదాపు మూడుగంటలపాటు సమావేశమైన మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సందర్భంగా ధరణి, నీటిపారుదల ప్రాజెక్టులు, బుల్లెట్ ట్రైన్, డిగ్రీ కళాశాలల్లో పోస్టుల భర్తీ, ఇందిరమ్మ ఇళ్లు, గ్రామ పంచాయతీల ఆదాయం వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి.క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ధరణి లావాదేవీలపై సమగ్ర విచారణ జరపాలని మంత్రివర్గం నిర్ణయించింది. వివిధ శాఖల అధికారులు, నిపుణులతో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ధరణిపై దర్యాప్తునకు ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేయడంతో పాటు ధరణి ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.గ్రామ పంచాయతీల సొంత ఆదాయం పంచాయతీ ఖాతాలోనే జమ చేయాలనే నిర్ణయానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో విద్యా మిగతా 2లో..

## భారత్‌పై 100 శాతం టారిఫ్‌లు

- ఐరోపా దేశాలకు మినహాయింపు
- అమెరికా ద్వంద్వ విధానాలు

న్యూఢిల్లీ,జులై17(ప్రజాజ్యోతి): ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యాను కట్టడి చేసే నెపంతో ఆ దేశం నుంచి ముడి చమురును కొనుగోలు చేస్తున్న దేశాలపై కొరడా ఝుళిపించేందుకు అమెరికా సిద్ధమైంది. ఇందులో భాగంగా రష్యా నుంచి అత్యధికంగా చమురు కొనుగోలు చేస్తున్న



## నగరంలో నేడు,రేపు బార్లు.. బార్లా

2లో



## దేవాదాయ శాఖలో

# అరుదైన ఘట్టం

- ఏకంగా 191 మందికి ఉద్యోగ నియామక పత్రాలు
- రవీంద్రభారతి వేదికగా మయంత్రి కొండా సురుఖ అందచేత
- దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామన్న మంత్రి
- వర్షాల కోసం ఆలయాల్లో వరుణయాగం నిర్వహణకు సంకల్పం



హైదరాబాద్,జూలై17(ప్రజాజ్యోతి): దేవాలయం అనేది భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, వైదిక విజ్ఞానానికి, ధర్మ పరిరక్షణకు కేంద్రంగా నిలిచే పవిత్ర క్షేత్రమని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. అలాంటి దేవాలయాల వైభవాన్ని పరిరక్షించే బాధ్యతను నిర్వర్తించే అర్చకులు, వేదపండితులు, పరిచారకులు, వాయిద్య కళాకారులు, దేవాలయ వంట సిబ్బంది సేవలు అత్యంత పవిత్రమైనవని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ఎంతో అదృష్టం చేసుకుంటేగానీ దేవుని సేవలో తరించే భాగ్యం దక్కదని మంత్రి సురేఖ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో 191 మంది మతపరమైన ఉద్యోగుల నియామక ఉ త్తర్వుల అందజేత కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ మిగతా 2లో..

# రణరంగంగా పశ్చిమాసియా

- ప్రతీకార దాడులకు దిగిన ఇరాన్
- బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో ఇరాన్ దాడి
- అమెరికా యుద్ధ విమానాల కూల్చివేత
- సిరియాలో అమెరికా స్థావరాల ధ్వంసం
- అమెరికా సైతం ఇరాన్ పై తీవ్ర దాడులు
- టెహ్రాన్ వంతెన, విద్యుత్ కేంద్రాలపై దాడి
- ఏడుగురు మరణించినట్లు ఇరాన్ వెల్లడి
- కూలిపోయిన చాబహార్ పోర్టు టవర్!



న్యూఢిల్లీ,జులై17(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో పరిస్థితులు అంతకంతకూ పెరిగిపోతూ ఉన్నాయి. అమెరికాకు చెందిన యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు ఇరాన్ ప్రకటించింది. జోర్డాన్ స్థావరంలో ఖూ సేనలకు భారీ నష్ట వాటిల్లేలా చేశామని ×=+జ తెలిపింది. సిరియాలోని అల్-తన్ఫ్‌లోని అమెరికా స్థావరాన్ని ధ్వంసం చేసినట్లు వివరించింది. ఇరాన్‌లో సైనిక స్థావరాలతో పాటు వంతెనలు, విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, విద్యుత్ కేంద్రాలపై అమెరికా దాడులు చేయగా టెహ్రాన్‌లో ఏడుగురు మరణించినట్లు మిగతా 2లో..

## ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త

### నగదురహిత వైద్య సేవలకు శ్రీకారం

### ఇచ్చిన హామీ మేరకం పథకం ప్రారంభం

హైదరాబాద్,జూలై17(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నగదు రహిత వైద్య సేవల పథకాన్ని ప్రారంభించింది. దీనిని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పోర్టల్, మిగతా 12లో..




## ప్రజాప్రతినిధులపై కేసులతో పదవుల నుంచి తొలగింపు

### 130వ రాజ్యాంగ సవరణ బిల్లును వాయిదా వేసిన కేంద్రం

న్యూఢిల్లీ,జూలై17(ప్రజాజ్యోతి): దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లు-2025కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. రాబోయే వర్షాకాల సమావేశాల్లో ఈ వివాదాస్పద బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టకూడదని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించింది. బిల్లుపై అధ్యయనం చేస్తున్న సంయుక్త పార్లమెంటరీ మిగతా 2లో..

## నేడు బిఆర్ఎస్ యువ సంగ్రామ సభ

- సరూర్ నగర్ స్టేడియంలో సభ నిర్వహణ
- పోలీసుల అనుమతి నిరాకరణ.. హైకోర్టు అనుమతి
- యువ సంగ్రామ సదస్సుపై రేవంత్ కుట్ర
- అనుమతిని అడ్డుకున్నా ..హైకోర్టు ఆర్డర్ ఇచ్చింది
- నిరుద్యోగుల గళం వినిపిస్తామన్న కేటీఆర్

హైదరాబాద్,జూలై17(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'బీఆర్ఎస్ యువ సంగ్రామ సభ'కు తెలంగాణ హైకోర్టు అనుమతి ఇచ్చింది. శనివారం నాడు హైదరాబాద్‌లోని మిగతా 12లో..

# సంపాదకీయం

## హాట్‌హాట్‌గా సాగనున్న పార్లమెంట్ !

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు సమయం ఆసన్నమైంది. ఈ సమావేశాలు అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకోబోతున్నాయి. ఈ క్రమంలో ఎవవరి వ్యూహాల్లో వారు ఉన్నారు. విపక్ష పార్టీలు కూడా తగిన వ్యూహాలతో సిద్ధం అవుతున్నారు. అధికార పార్టీ వేసే ఎత్తుగడలకు ధీటుగా నిలవాలని ఇండియా కూటిమి సన్నద్ధం అవుతోంది. సోమవారం నుంచి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత జరుగుతున్న సమావేశాలు కాబట్టి ఈసారి హాట్‌హాట్‌గా జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఇక కేంద్ర ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు కాంగ్రెస్ వ్యూహం సిద్ధం చేసింది. అయోధ్య రామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలు, విద్యా వ్యవస్థలో అవ్యవస్థలు, అవినీతి, ధరల పెరుగుదల, విదేశాంగ వైఫల్యాలు వంటి కీలక అంశాలపై మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలని నిర్ణయించింది. అలాగే నియోజక వర్గాల పునర్విభజన, మంత్రులు-ముఖ్యమంత్రుల తొలగింపుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లులను తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేసింది. డీలిమిటేషన్‌పై అఖిలపక్ష భేటీ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అయితే అధికార ఎన్‌డిఏ పెద్దగా పట్టించుకోవడం లేదు. గత పార్లమెంట్ సమావేశాలకు ముందు కూడా ఇలాంటి డిమాండ్ వచ్చింది. అయినా కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. పార్లమెంటులో చర్చించే ముందు అఖిలపక్షంతో చర్చించడం ఆనవాయితీ ఉండేది. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత దానిని తుంగలో తొక్కారు. అఖిలపక్షాలు ఏర్పాటు చేయడం, చర్చించడం మోడీకి పెద్దగా ఇష్టం ఉండదని గత 12 ఏళ్లుగా చూస్తున్నాం. ఇకపోతే జూలై 20 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశమై వ్యూహాన్ని ఖరారు చేసుకుంది. రామ మందిర విరాళాల దుర్వినియోగం, ప్రశ్నాపత్రాల లీకులు, విద్యా వ్యవస్థలో క్షీణత, రాజ్యాంగ సంస్థల బలహీనత, రాజకీయ పార్టీల విభజన, అవినీతి, ధరల పెరుగుదల, విదేశాంగ వైఫల్యాలు, ఎథనాల్ మిశ్రమ ఇంధన విధానం, అటవీ నరికివేత, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీల హక్కులపై దాడులు వంటి అంశాలపై మోడీ ప్రభుత్వాన్ని నిలదీస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లి కార్జునఖర్గే తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా డీలిమిటేషన్ బిల్లును మళ్లీ తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్.. ఆరోపించారు. ఏప్రిల్ 17న ప్రభుత్వం రెండు మూడవ వంతు మెజారిటీ సాధించడంలో విఫలమైందని, ఇప్పుడు మరోసారి అదే బిల్లును తీసుకురావాలని చూస్తోందన్నారు. డీలిమిటేషన్ బిల్లును కాంగ్రెస్ గతంలో ఎలా వ్యతిరేకించిందో ఇప్పటికీ అదే వైఖరి కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అలాగే 30 రోజుల పాటు జైలులో ఉన్న మంత్రులు, ముఖ్యమంత్రులను పదవి నుంచి తొలగించే రాజ్యాంగ సవరణ బిల్లును కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తామని వెల్లడించారు. వన్ నేషన్-వన్ ఎలక్షన్ అంశంపై ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ జేపీసీపై కూడా సమావేశంలో చర్చ జరిగినట్లు జైరాం రమేష్ తెలిపారు. అలాగే వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు, ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు, జాతీయ ఆహార భద్రత చట్టం-2013 సవరణలు వంటి బిల్లులను కూడా కాంగ్రెస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందని చెప్పారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం తీసుకురానున్న శాసనసభ్య కార్యక్రమాల్లో కాంగ్రెస్ మద్దతు ఇవ్వగల బిల్లు ఏదీ కనిపించడం లేదని వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్‌ను ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్య ఆధారంగానే అమలు చేస్తే కాంగ్రెస్ పూర్తిగా మద్దతు ఇస్తుందని జైరాం రమేష్ స్పష్టం చేశారు. అమిత్ షా రాజకీయ పార్టీలను చీల్చి రెండు మూడవ వంతు మెజారిటీ సాధించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించిన ఆయన.. అది రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి అవమానమని విమర్శించారు. అయితే బీజేపీకి లోక్‌సభలో రెండు మూడవ వంతు మెజారిటీ సాధ్యం కాదని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ సమావేశాలకు ముందు ఇండియా కూటమి సోమవారం వ్యూహ సమావేశం నిర్వహించనుంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఆదివారం అన్ని రాజకీయ పార్టీల నేతలతో సమావేశమై వర్షాకాల సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై చర్చించనుంది. జూలై 20 నుంచి ప్రారంభ మయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 13 వరకు కొనసాగే అవకాశం ఉంది. ఈ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లు, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రుల తొలగింపుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లులతో పాటు పలు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశం ఉంది. మరోవైపు నీట్ ప్రశ్నాపత్రాల లీక్, రామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలు, పెరుగుతున్న చమురు ధరలు, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం వంటి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రతిపక్షాలు నిర్ణయించాయి. కేంద్రం కూడా తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నచందంగా వ్యవహరిస్తోంది. దేశం అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నా, వాటిని పెద్దగా పట్టించుకోవడం లేదు. వాటిపై చర్చించి నిర్ణయం తీసుకునే చొరవ కూడా తీసుకోవడం లేదు. మొత్తంగా ఈ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లు ప్రవేశ పెడితే ఎలా నెగ్గుకు వస్తారన్నదే ఆసక్తిగా మారింది. మహిళా బిల్లును కలిపే పెడతారా అన్నది తెలియదు. అఖిలపక్షంలో చర్చించేందుకు ఎందుకనో మోడీ ఇష్టపడడం లేదని తెలుస్తోంది. అదేదో పార్లమెంటులోనే చర్చించాలన్నది ఆయన వ్యూహంగా ఉన్నట్లు అర్థం అవుతోంది.

## భారత్‌పై 100 శాతం టారిఫ్‌లు

మొదటిపేజీ తరువాయి..

ప్రపంచంలోని టాప్-5 దేశాలపై 100 శాతం టారిఫ్‌లు విధించేందుకు సెనేట్‌లో గురువారం ఒక బిల్లును ప్రవేశపెట్టారు. 60 మందికి పైగా చట్టసభ సభ్యులు ఈ బిల్లుకు మద్దతు తెలిపారు. ఈ చట్టం ప్రకారం, చైనా, భారత్, స్లొవేకియా, హంగేరీ, అజర్‌బైజాన్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువులపై 100 శాతం అదనపు సుంకాలు విధించనున్నారు. తమకు, ఐరోపా దేశాలకు ఒక న్యాయం, ఇతరులకు మరో న్యాయం అన్నట్లుగా ఈ బిల్లులో అమెరికా ద్వంద్వ వైఖరి స్పష్టంగా కనిపిస్తోంది. అమెరికా ట్రేడ్ రిప్రజెంటేటివ్ ప్రతి 180 రోజులకు ఒకసారి ఈ టాప్-5 కొనుగోలుదారుల జాబితాను సమీక్షించి, టారిఫ్ రేట్లను మార్చేలా ఈ బిల్లులో నిబంధనలు పొందుపరిచారు. అయితే



ఇక్కడే అమెరికా ద్వంద్వ వైఖరి బయటపడింది. భారత్, చైనాపై 100 శాతం టారిఫ్‌లు అంటున్న అమెరికా ఐరోపా దేశాలకు మాత్రం మినహాయింపులు ఇచ్చింది. రష్యా మొత్తం ఎగుమతుల్లో 15 శాతం కంటే తక్కువ సహజ వాయువును కొనుగోలు చేస్తున్న ఐరోపా దేశాలకు ఈ ఆంక్షల నుంచి సడలింపు ఇచ్చారు. అంతేకాదు, అణు రియాక్టర్లు, వైద్య అవసరాల కోసం అమెరికా స్వయంగా రష్యా నుంచి కొంటున్న యురేనియంకు కూడా ఈ బిల్లులో ప్రత్యేక మినహాయింపు ఇవ్వడం గమనార్హం. అలాగే అంతరిక్ష, అణు రంగాల్లో రష్యాతో అమెరికా జరిపే ప్రాజెక్టులకు కూడా ఎటువంటి ఆంక్షలు ఉండవని ఈ బిల్లులో ఉంది. అంటే తమ అవసరాలకు ఒక రూల్, భారత్ లాంటి దేశాలకు మరో రూల్ పెట్టి అమెరికా ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తోంది. డెమొక్రాట్ సెనేటర్ రిచర్డ్ బ్లూమెంతాల్, ఇటీవల కన్నుమూసిన రిపబ్లికన్ సెనేటర్ లిండ్సే గ్రాహం ఈ బిల్లును సంయుక్తంగా రూపొందించారు. నిజానికి గతంలో రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న దేశాలపై 500 శాతం టారిఫ్ విధించాలని భావించినా, ఇప్పుడు దానిని 100 శాతానికి మార్చారు. అయితే రష్యా చమురు కొనుగోలు విషయంలో భారత్ మొదటి నుంచి తన వైఖరిని స్పష్టంగా చెబుతూనే ఉంది. 140 కోట్ల మంది భారతీయుల ఇంధన అవసరాలను తీర్చడమే తమ ప్రథమ ప్రాధాన్యమని, ఎవరి వద్ద చౌకగా ఆయిల్ దొరికితే వారి దగ్గరే కొంటామని భారత ప్రభుత్వం గతంలోనే అమెరికాకు తేల్చి చెప్పింది. ఇదిలా ఉండగా, రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ ఉక్రెయిన్‌లో పుతిన్ సృష్టిస్తున్న రక్తపాతానికి భారత్, చైనా, బ్రెజిల్ పరోక్షంగా నిధులు సమకూరుస్తున్నాయని అప్పట్లో గ్రాహమ్ ఆరోపించారు. టారిఫ్‌లు పెంచే బిల్లు ప్రవేశం పెట్టడం ద్వారా ఇకపై ఆ దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకుండా అడ్డుకోవచ్చునని అభిప్రాయపడ్డారు. ఓ వైపు, ఉక్రెయిన్‌తో కొనసాగిస్తున్న యుద్ధాన్ని ముగించేందుకు సిద్ధమంటూ చెబుతూనే, పుతిన్ అమాయకులను చంపుతున్నారని గ్రాహమ్ అప్పట్లో వ్యాఖ్యానించారు. ఇక, రష్యా సహజ వాయువును దిగుమతి చేసుకునే అతిపెద్ద దేశాల్లో చైనా, ఫ్రాన్స్, హంగరీ, జపాన్, బెల్జియం ఉన్నాయి. ఇదిలా ఉండగా, పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు కనిపిస్తున్నాయి. శాంతి ఒప్పందం జరిగిన కొద్దిరోజులకే మళ్లీ అమెరికా, ఇరాన్ దేశాలు ప్రతిదాడులతో విరుచుకుపడుతున్నాయి. ఇక ఒప్పందాలకు ఆస్కారమే లేదంటూ ఇరాన్ చెప్పగా, చర్చలకు రాకుంటే టెహ్రాన్‌పై దాడులను తీవ్రతరం చేస్తామని అగ్రరాజ్యం ఇటీవల హెచ్చరించింది.

## రణరంగంగా పశ్చిమాసియా

మొదటిపేజీ తరువాయి..

ఇరాన్ వెల్లడించింది. ఇరాన్ కువైట్‌లో డీశాలినేషన్ ప్లాంట్‌పై దాడి చేయడం కలకలం రేపుతోంది. అమెరికా దాడులకు ప్రతీకారంగా జోర్డాన్‌లో ఉన్న పలు అమెరికా రీఫ్యూయెలింగ్ విమానాలు, ఫైటర్ జెట్‌లను ధ్వంసం చేశామని మరికొన్నింటికి తీవ్ర నష్టం కలిగించామని ఇరాన్ తెలిపింది. ఇందుకోసం బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లను ఉపయోగించినట్లు పేర్కొంది. మూడు ఇరాన్ క్షిపణులను కూల్చివేశామని ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని జోర్డాన్ సైన్యం ప్రకటించిన కొన్ని గంటల తర్వాతే ×=+జ ఈ విషయాన్ని వెల్లడించింది. ఇరాన్ సైనికుల హత్యకు ప్రతీకారంగా సిరియాలోని అల్-తన్ఫ్‌లో ఉన్న అమెరికా ప్రత్యేక ఆపరేషన్ల కమాండ్ సెంటర్‌పై కూడా దాడి చేశామని ×=+జ తెలిపింది. అయితే అల్-తన్ఫ్ స్థావరం నుంచి తాము బలగాలను పూర్తిగా ఉపసంహరించినట్లు ఫిబ్రవరిలోనే అమెరికా సైన్యం తెలిపింది. పశ్చిమాసియాలోని అమెరికా మిత్రదేశాలపై టెహ్రాన్ క్షిపణి దాడులు చేసింది. బహ్రెయిన్, జోర్డాన్‌పై క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించింది. ఇరాన్ క్షిపణుల వర్షం కురిపించడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని శుక్రవారం ఖతార్ రెండుసార్లు హెచ్చరించింది. క్షిపణులను అడ్డుకునేందుకు వాయు రక్షణ వ్యవస్థలు పేల్చడంతో ప్రజలు పేలుళ్ల శబ్దాలను విన్నారు. కూలిన శిథిలాల వల్ల ఒక చిన్నారికి గాయాలయ్యాయని ఖతార్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. కువైట్‌లోని పవర్, వాటర్ డీశాలినేషన్ ప్లాంట్‌పై ఇరాన్ దాడి చేసింది. భారీ నష్టం జరిగిందని కువైట్ అధికారులు వెల్లడించారు. హర్మూజ్ గుండా ఒమన్‌కు అతి సమీప మార్గంలో ప్రయాణిస్తున్న ఒక ట్యాంకర్ దాడికి గురైందని బ్రిటిష్ సైన్యం తెలిపింది. ఓడకు స్వల్ప నష్టం వాటిల్లిందని, సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదని పేర్కొంది. ఒమన్ సమీపంలోని మార్గంలో ప్రయాణిస్తున్న ట్యాంకర్లపై ఇరాన్ దాడులు చేస్తోంది. అంతకుముందు, ఇరాన్‌పై అమెరికా వైమానిక దాడులను ఉధృతం చేసింది. వంతెనలు, ఎయిర్‌పోర్టులు, రైల్వే స్టేషన్లు, విద్యుత్ మౌలిక వసతులపై దాడి చేసింది. హోర్మోజ్‌గాన్ ప్రావిన్స్‌లో అమెరికా చేసిన వైమానిక దాడుల్లో వంతెనలు దెబ్బతిన్నాయని, కనీసం ఏడుగురు మరణించారని ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ నివేదించింది. హర్మూజ్ జలసంధి తీరంలో ఉన్న ఇరాన్ నగరమైన బందర్ ఖమీర్‌పై ఈ దాడులు జరిగాయి. ఇరాన్ ప్రధాన ఓడరేవు బందర్ అబ్బాస్‌ను, టెహ్రాన్‌కు వెళ్లే రోడ్ల నుంచి వేరు చేయడమే లక్ష్యంగా హైవే, రైల్వే వంతెనలపై దాడులు జరిగాయి. ఇది సైనిక సామగ్రి,ఇరాన్ ప్రజలకు అవసరమైన వస్తువుల రవాణాకు అంతరాయం కలిగించే అవకాశముంది. అమెరికా వైమానిక దాడుల్లో విద్యుత్ మౌలిక సదుపాయాలపై దాడులు జరిగినట్లు ఇరాన్ తొలిసారిగా అంగీకరించింది. దక్షిణ ప్రావిన్సుల్లోని ప్రజలు తక్కువ విద్యుత్‌ను వినియోగించాలని ఇరాన్ ఇంధన మంత్రిత్వ శాఖ శుక్రవారం ఒక పిలుపునిచ్చింది. భారత్ మద్దతుతో ఇరాన్ నిర్వహిస్తున్న చాబహార్ ఓడరేవు పదేపదే అమెరికా వైమానిక దాడులకు లక్ష్యంగా మారింది. ఓడరేవులోకి వాణిజ్య ట్రాఫిక్‌ను పర్యవేక్షించే టవర్‌ను అమెరికా దళాలు కూల్చివేశాయి. చాబహార్‌పోర్ట్‌లోని టవర్ కూలుతున్న చిత్రాన్ని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్ పోస్టు చేశారు. శుక్రవారం ఉదయం 6 గంటల సమయానికి, అమెరికా దాడుల్లో మరణించినవారి సంఖ్య 38కి చేరిందని, 400మందికిపైగా గాయపడ్డారని ఇరాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధి హొస్సేన్ కెర్మాన్‌పుర్ తెలిపారు.

అఫ్గానిస్థాన్‌కు కీలక వాణిజ్య మార్గమైన ఒమన్ గల్ఫ్‌లోని చాబహార్ పోర్టుపై అమెరికా శుక్రవారం విరుచుకుపడింది. వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో ఇరాన్‌లోని చాబహార్ పోర్టు నిఘా టవర్ కూలిపోయినట్లు తెలుస్తోంది. అందుకు సంబంధించిన ఫొటోను అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సేత్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. అంతకుముందు నిఘా టవర్ కూలుతున్న ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. చాబహార్ పోర్టు అమెరికా వైమానిక దాడులకు పదేపదే లక్ష్యంగా మారుతోంది. అయితే చాబహార్ పోర్టు టవర్ కూలిపోయిన విషయాన్ని ఇరాన్ అంగీకరించలేదు. చాబహార్ పోర్టులోని టవర్‌పై అమెరికా మూడోసారి దాడులు జరిపినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా పేర్కొంది. పోర్టులోకి వచ్చే వాణిజ్య రవాణాను ఆ టవర్ పర్యవేక్షిస్తుందని వెల్లడించింది. కాగా, ఇరాన్ పారామిలిటరీ దళమైన రివల్యూషనరీ గార్డ్ దేశవ్యాప్తంగా ఉన్న పోర్టుల కార్యకలాపాలను పర్యవేక్షిస్తోంది.

## దేవాదాయ శాఖలో అరుదైన ఘట్టం

మొదటిపేజీ తరువాయి..

పాల్గొన్నారు. ఉద్యోగాలు సాధించిన పలువురికి నియామక పత్రాలు అందజేశారు. వీరిలో రాష్ట్రవ్యాప్తంగా 47 ఆలయాలకు ఎంపికైన అర్చకులు, వేదపండితులు, పరిచారకులు, మృదంగం, డోలు, సన్నాయి, శృతి, తాళం తదితర విభాగాలకు చెందిన ఉద్యోగులున్నారు.




191 మంది ఉద్యోగుల నియామకం చేపట్టడం తెలంగాణ దేవాదాయ శాఖ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ చారిత్రాత్మక ఘట్టమని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరక్టర్ హనుమంతరావు, ధార్మిక సలహాదారు గోవింద హరి, స్టేట్ ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ డైరక్టర్ విజయ రాఘవాచార్యులు, దేవాదాయశాఖ ఆర్‌జెసి రామకృష్ణారావు, డిసి కృష్ణప్రసాద్, ఎడిసి లు శ్రీనివాస్, జ్యోతి, ఎసి రామాల సునీత, తెలంగాణ దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగ జాక్ కన్వీనర్ డి.వి.ఆర్.శర్మ, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, డాక్టర్ ఆర్. శ్రీరామ ఘనాపాటి, కేంద్రమాజీ మంత్రి డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి,పలువురు దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి, భక్తులకు నాణ్యమైన సేవలు అందించడానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఆలయాల్లో ఖాళీగా ఉన్న మతపరమైన పోస్టులను భర్తీ చేయడం ద్వారా నిత్యకైంకర్యాలు, వేదపారాయణాలు, ఉత్సవాలు, ధార్మిక కార్యక్రమాలు మరింత క్రమబద్ధంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని స్పష్టం చేశారు. అర్చకుల దేవతారాధన, వేదపండితుల వేద పారాయణం, పరిచారకుల నిత్య కైంకర్య సేవలు, ఆధ్యాత్మికశోభను పెంపొందించే మృదంగ వాయిద్య కళాకారులు, దైవానికి నైవేద్యం, భక్తులకు ప్రసాదాన్ని సిద్ధంచేసే వంటవారు తదితర ఉద్యోగులంతా నిష్ఠతో వుంటేనే దేవాలయాల వైభవం, పవిత్రత, ప్రతిష్ఠలు మరింత ఇనుమడిస్తాయని మంత్రి సురేఖ పేర్కొన్నారు. దేవాలయ ఉద్యోగమంటే ఉపాధి లేదా ఉద్యోగంగా భావించకుండా భగవంతుని సేవ చేసే అరుదైన అవకాశం, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించే గొప్ప బాధ్యత అని మీరు భావించాలి. ఈ బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వర్తించి భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టాలని మంత్రి సురేఖ నియామక ఉత్తర్వులందుకున్న ఉద్యోగులకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయా దేవాలయాలకు ప్రత్యేకంగా భావించే రోజుల్లో ఆధ్యాత్మిక, ధార్మిక, పురాణ ప్రవచనాలు చెప్పే విధంగా త్వరలో ఉత్తర్వులిస్తామని మంత్రి సురేఖ ప్రకటించారు. త్వరలో ఆయా గుళ్ళలో పనిచేసే అన్ని విభాగాల ఉద్యోగస్తులకు పనితీరును బట్టి అవార్డులు ఇస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇప్పటికే సరస్వతి నది ఆది, అంత్య పుష్కరాలను వైభవోపేతంగా నిర్వహించిందని, రాబోయే రోజులు గోదావరి, కృష్ణ నదీ పుష్కరాలను అదే స్థాయిలో నిర్వహిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. గిరిజన జాతరగా ఖ్యాతిగాంచిన మేడారం సమ్మక్క సారక్క జాతర ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దిన విషయాన్ని గుర్తు చేశారు. ÷ూప్త్రంలో ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో వరుణయాగం నిర్వహిస్తామని మంత్రి ప్రకటించారు. ఈ యాగాల ద్వారా రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయా దేవాలయాల్లో పూజలు చేయాలని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖని దేవాదాయ ఉద్యోగులు గజమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## ధరణి అక్రమాలపై విచారణకు సిట్ ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి..

ప్రమాణాలను పెంచేందుకు, విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు వీలుగా పలు కొత్త పోస్టుల భర్తీకి క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. అలాగే, పఠాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు అవసరమైన భూమిని కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. సాంకేతిక కారణాలు, ప్రయాణికులకు మరింత లబ్ది చేకూర్చేలా బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ మార్పు ప్రతిపాదనకు కూడా మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ క్యాబినెట్ సమావేశంలో గ్రామీణ పల్లెల స్వయంప్రతిపత్తిని బలోపేతం చేసే దిశగా అత్యంత కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 సవరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా చట్టంలోని సెక్షన్ 70(3)ను సవరించనున్నారు. ఇప్పటివరకు గ్రామ పంచాయతీలకు పన్నులు, ఇతర వనరుల ద్వారా వచ్చే నిధులు, సొంత ఆదాయంప్రభుత్వ ట్రెజరీలో జమ అయ్యేవి. దీనివల్ల అత్యవసర గ్రామ వికాస పనులకు నిధులు డ్రా చేయడం సర్పంచులు లేదా స్థానిక అధికారులకు ఆలస్యమయ్యేది. ఈ ఇబ్బందులను తొలగిస్తూ, ఇకపై గ్రామ పంచాయతీల సొంత ఆదాయాన్ని ట్రెజరీతో సంబంధం లేకుండా నేరుగా సదరు గ్రామ పంచాయతీ బ్యాంక్ ఖాతాలోనే జమ చేసుకునేలా చట్ట సవరణకు ఆమోదం లభించింది. దీనివల్ల గ్రామాల్లో అభివృద్ధి పనులు మరింత వేగంగా జరగడానికి వీలవుతుంది. ఈ చట్ట సవరణను తక్షణమే అమలుల్లోకి తీసుకువచ్చేందుకు వీలుగా ప్రభుత్వం త్వరలోనే ప్రత్యేక ఆర్డినెన్స్‌ను జారీ చేయనుంది. ఈ సమావేశంలో దేవాదుల, చిన్న కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టుల అంచనా వ్యయాలను పెంచాలని క్యాబినెట్ నిర్ణయించింది. మరోవైపు, మంత్రిమండలి నిర్ణయంతో సిట్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. సిట్ ద్వారా భూ రికార్డుల మార్పులు, అక్రమ మ్యుటేషన్లపై విచారణ చేపట్టాలని భావిస్తోంది. ప్రభుత్వ, అసైన్డ్, వక్ఫ్, దేవాదాయ భూముల లావాదేవీలపైనా ప్రత్యేక దృష్టి సారించనుంది. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అవసరమైతే మాజీ అధికారులు, బాధ్యులకు నోటీసులు జారీ చేయాలని భావిస్తోంది. సాంకేతిక అంశాలపై నిపుణుల సహకారంతో దర్యాప్తు చేపట్టాలని నిర్ణయించింది. ధరణి ద్వారా జరిగిన భూ వివాదాలన్నింటిపైనా వివరాల




సేకరణకు కసరత్తు చేస్తోంది. అక్రమంగా లబ్ది పొందిన వారిపై కేసులు నమోదు చేయాలని నిర్ణయించింది. ఇందుకు రాష్ట్రవ్యాప్తంగా ఫిర్యాదులు, సంబంధిత పత్రాల పరిశీలనను ప్రారంభించాలని తీర్మానించింది. సిట్ ద్వారా ధరణి అక్రమాలపై వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రయత్నాలను ప్రభుత్వం ముమ్మరం చేసింది.

## బ్రిటన్ కొత్త ప్రధానిగా ఆండీ బర్న్‌హామ్

మొదటిపేజీ తరువాయి..

చేయాలని ఆహ్వానించనున్నారు. దీంతో 10 డౌనింగ్ స్ట్రీట్‌లో బర్న్‌హామ్ ప్రధాన మంత్రి పదవిని చేపట్టనున్నారు. లండన్‌లో జరిగిన లేబర్ పార్టీ ప్రత్యేక సమావేశంలో పార్టీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ (ఎన్ ఈసీ) ఛైర్ షబానా మహ్మూద్ బర్న్‌హామ్ ఎన్నికను అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె 'ఈ ఎన్నికలో నామినేషన్ దాఖలు చేసిన ఎంపీ ఒక్కరే. అందుకే ఫలితం ముందుగానే ఖరారైంది' అని వ్యాఖ్యానించారు. ఆండీ బర్న్‌హామ్ ఒక్కరే అభ్యర్థిగా నిలిచారు. ఎలాంటి ఉత్కంఠకు తావులేదు, బరిలో నిలిచింది ఒక్కరేనని సరదాగా వ్యాఖ్యానించారు షబానా. దీంతో ఎన్నిక లాంఛన ప్రాయంగానే జరిగింది. గురువారం రాత్రి నాటికి బ్రిటన్ పార్లమెంట్ దిగువ సభ 'హౌస్ ఆఫ్ కామన్స్'లోని లేబర్ పార్టీకి చెందిన 403 మంది ఎంపీల్లో 379 మంది ఆయన అభ్యర్థిత్వానికి మద్దతు ప్రకటించారు. భారీ మెజార్టీ మద్దతు సాధించడంతో ఆయన విజయం ముందుగానే ఖరారైపోయింది. ఆండీ బర్న్‌హామ్ గతంలో గ్రేటర్ మాంచెస్టర్ మేయర్‌గా పనిచేశారు. అంతకుముందు ఆయన బ్రిటన్ ప్రభుత్వంలో పలు కీలక మంత్రిత్వ శాఖల్లోనూ బాధ్యతలు నిర్వర్తించారు. స్థానిక పాలనలో మంచి గుర్తింపు సంపాదించినప్పటికీ, మాంచెస్టర్ వెలుపల దేశవ్యాప్తంగా ఉన్న ఓటర్లలో ఆయనకు ఇప్పటికీ పెద్దగా గుర్తింపు లేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే లేబర్ పార్టీలో ఆయనకు లభించిన విశేష మద్దతు కారణంగా ప్రధాని పదవికి ఆయన ఎంపికయ్యారు. ప్రధాన మంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత పలు కీలక అంశాలపై ఆయన ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందోననే దానిపై బ్రిటన్‌లో ఆసక్తి నెలకొంది. ఇప్పటివరకు తన ప్రాధాన్యాలపై బర్న్‌హామ్ పూర్తి స్థాయిలో వివరాల్ని వెల్లడించలేదు.

## 60శాతం సర్ డిజిటైజేషన్ పూర్తి

మొదటిపేజీ తరువాయి..

వివరాలు తెలుసుకున్నారు. శిబిరాల వద్ద వివిధ పార్టీలకు చెందిన వారు ఉండటాన్ని గమనించి.. మీకు పార్టీ నుంచి గుర్తింపు కార్డులు ఏమైనా ఇచ్చారా? అని ప్రశ్నించారు. సర్ గడువు పొడిగింపు తేదీని దృష్టిలో పెట్టుకొని పక్రియను కొనసాగించాలని సూచించారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం, పట్టణ ప్రాంతాల్లో 45 శాతం అయిందని తెలిపారు. పీఎల్వో, బీఎల్వోల సహకారంతో సర్ పక్రియ కొనసాగుతోందన్నారు. ఎన్యూమరేషన్ పత్రాలు అందకపోతే.. సూపర్ వైజర్‌లను అడిగి తీసుకోవాలన్నారు.

## నగరంలో నేడు,రేపు బార్లు.. బార్లా

హైదరబాద్,జూలై17(ప్రజాజ్యోతి): ప్రపంచవ్యాప్తంగా ఫుట్‌బాల్ ప్రేమికుల కోసం తెలంగాణ ప్రభుత్వం బార్లు బార్లా తెరవాలని నిర్ణయించింది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. జులై 18, 19 తేదీల్లో రాత్రి తెల్లవారుజామున 4:30 గంటల వరకు మద్యం విక్రయాలు జరుపుకోవచ్చు. అలాగే, జూలై 19న జరిగే గ్రాండ్ ÷నైల్ మ్యాచ్ వీక్షణ కోసం 19-20 మధ్య తెల్లవారుజామున 3:00 గంటల వరకు బార్లను తెరిచి ఉంచేందుకు అనుమతినిచ్చారు. ఈ ప్రత్యేక వెసులుబాటు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పరిధిలోని లైసెన్స్ పొందిన బార్లు, క్లబ్బులు, ÷ఆ1, ÷ఆ2 (టూరిజం బార్లు, మైక్రోబ్రూవరీలకు మాత్రమే వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఫుట్‌బాల్ ప్రేమికులపేఉ ఎంతగానో అలరిస్తున్న ఫిఫా వరల్డ్ కప్ ముగింపు దశకు చేరుకుంది. ఈనెల 19న స్పెయిన్, అర్జెంటీనా టైటిల్ కోసం తలపడనున్నాయి. అలానే జులై 18న మూడో స్థానం కోసం ఫ్రాన్స్, ఇంగ్లండ్ పోటీ పడనున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం క్రీడా అభిమానులకు, నగరవాసులకు తీపి కబురు అందించింది. జూలై 18, 19 తేదీల్లో జరిగే అత్యంత కీలకమైన మ్యాచ్‌ల వీక్షణ కోసం హైదరాబాద్ గ్రేటర్ పరిధిలో బార్ల పనివేళలను పొడిగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.

## ప్రజాప్రతినిధులపై కేసులతో పదవుల నుంచి తొలగింపు

మొదటిపేజీ తరువాయి..

కమిటీ (జేపీసీ) తన నివేదిక సమర్పణకు మరికొంత సమయం కావాలని కోరడంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పార్లమెంట్ అనెక్స్‌లో బీజేపీ ఎంపీ, జేపీసీ చైర్‌పర్సన్ అపరాజిత సారంగి అధ్యక్షతన శుక్రవారం జరిగిన కమిటీ సమావేశంలో బిల్లుపై విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలు, న్యాయపరమైన చిక్కులు, రాజ్యాంగపరమైన అంశాలను పరిశీలించేందుకు మరింత సమయం అవసరమని కమిటీ అభిప్రాయపడింది. ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసులు, అరెస్టుల అంశానికి సంబంధించి కేంద్రం ఈ బిల్లును తీసుకొచ్చింది. బిల్లు ప్రకారం.. ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు వంటి ప్రజాప్రతినిధులు 30 రోజుల పాటు జైలులో ఉండి బెయిల్ పొందలేని పరిస్థితి ఏర్పడితే పదవులు కోల్పోయే విధంగా నిబంధనలు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదన దేశవ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు కారణమైంది. ప్రతిపక్షాలు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించగా.. అధికార పక్షం మాత్రం పాలనలో పారదర్శకత, నైతికత పెంచేందుకు ఈ మార్పులు అవసరమని వాదిస్తోంది.



# సోన్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన మైనోద్దీన్‌కు సన్మానం



**సోన్, జూలై 17 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షునిగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ మైనొద్దీన్ ను లక్ష్మణ్ చందా మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వోడ్నాల రాజేశ్వర్ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకరి సురేష్,వినేష్ పలువురు సోన్ మండల అధ్యక్షులను మైనొద్దీన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

# ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఆన్ లైన్ వేగంగా పూర్తి చేయాలి

– జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాఆదేశాలు



**ఖానాపూర్ 17 (ప్రజా జ్యోతి) :** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, శుక్రవారం ఖానాపూర్ పట్టణంలో జరుగుతున్న కొనసాగుతున్న ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారముల డిజిటలైజేషన్ సరళిని చూశారు. తప్పనిసరిగా గడువులోగా ఆన్ లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. మొత్తం ఓటర్ల సంఖ్య, ఇప్పటి వరకు తిరిగి తీసుకున్న ఫారములు, పూర్తిచేసిన ఆన్ లైన్ వివరాలు అధికారులను అడిగారు. స్థానిక ఆరవ మూడో వార్డుల, ఉర్దూ భవన్ హెల్ప్ డెస్క్ లో బి ఎల్ ఓ వరలక్ష్మి అనుపమల యాప్ల పరిశీలించారు. ప్రక్రియను మొత్తం పారదర్శకంగా చేయాలని అన్నారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా తమ ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని చెప్పారు. బూత్ లెవెల్ అధికారులు తప్పనిసరిగా క్షేత్ర స్థాయిలో ఓటర్లకు ఫారములు నింపుటలో సహకారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, తహసిల్దార్ సుజాత, డిప్యూటీ తాసిల్దార్ మంజుల మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ సోయబ్ హుస్సేన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాల వ్యాధుల నివారణకు మేయర్ స్పెషల్ డ్రైవ్





**మంచిర్యాలరూరల్ జులై 17 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల పురపాలక పరిధిలో కీటకజనిత వ్యాధుల నివారణకు అధికారులు,ప్రజాప్రతినిధులు సంయుక్తంగా విస్తృత చర్యలుచేపట్టారు. 'ఫ్రైడే–డ్రైడే'కార్యక్రమంలో భాగంగా మేయర్ ధరణి మధుకర్,స్థానిక కార్పొరేటర్లు సౌమ్య కుమారస్వామి, కర్రె శ్రీనివాస్, సంపత్ రెడ్డి,డిఎంహెచ్వో డా.నరేందర్ రాథోడ్‌తో కలిసి నస్పూర్, సీసీసీ, సీతారాంపల్లి వార్డుల్లో ప్రతి ఇంటింటికి వెళ్లి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇళ్ల చుట్టూ నీటి నిల్వలు లేకుండాచూడాలని, టైర్లు, కొబ్బరి బొండాలు, పాడైన పాత్రలు, కూలర్లు వంటి ప్రదేశాల్లో దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఎక్కువగా ఉంటుందని ప్రజలకు వివరించారు. లార్వా దశలోనే దోమలను నిర్మూలించడం ద్వారా డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధులను సమర్థంగా అరికట్టవచ్చని అధికారులు తెలిపారు. ప్రతి వారం మంగళవారం, శుక్రవారం 'డ్రైడే'పాటించాలని, దోమతెరలు, జాలీలు వినియోగించాలని మేయర్ సూచించారు. పరిశుభ్రమైన తాగునీరు తీసుకోవడం ద్వారాటైఫాయిడ్, జాండీస్, విరేచనాలు వంటి నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. చెత్తను రోడ్లపై వేయకుండా మున్సిపల్ సిబ్బందికే అందించాలని, ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ, ఐసీడీఎస్, పురపాలకశాఖ, విద్యాశాఖలతో సమన్వయం చేసుకుని పనిచేయాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో డెమో బుక్క వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్, ఆరోగ్య కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గుంతలతో ప్రమాదకరంగా మారిన జాతీయ రహదారి

– వెంటనే మరమ్మతులు చేయాలి – డివైఎఫ్ఐ డిమాండ్
– బస్టాపు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి



**ఆసిఫాబాద్ జులై 17 ప్రజా జ్యోతి :** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని కాగజ్‌నగర్ క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై ఏర్పడిన భారీ గుంతల వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాలు జరగక ముందే అధికారులు స్పందించి వెంటనే గుంతలను పూడ్చి రహదారికి మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో కాగజ్‌నగర్ క్రాస్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం ఒక బస్టాపును ఏర్పాటు చేయాలని కోరారు. డివైఎఫ్ఐ తరపున ఈ డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు డోంగ్రే గజానంద్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# రానున్న పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేయాలి

ఖానాపూర్ గోదావరి నది పరిసర పుష్కర ఘాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా







**ఖానాపూర్ జూలై 17 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.కలెక్టర్ శుక్రవారం ఖానాపూర్ పట్టణంలో గోదావరి నది పుష్కర ఘాట్లను పరిశీలించారు. గోదావరి నది పుష్కరాల నిర్వహణకు ఇప్పటినుంచే తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు పుష్కరఘాట్లకు చేరుకునే విధంగా తగిన రోడ్డు సౌకర్యం కల్పించాలని అన్నారు. పుష్కర ఘాట్లను భక్తులు పుణ్య స్నానాలు ఆచరించేందుకు వీలుగా సిద్ధం చేయాలని పేర్కొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గోదావరి పరిసరాల తీరుతులను స్థానికలు నరికి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో రాధా రాథోడ్, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలి







రాష్ట్ర కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**ఆసిఫాబాద్, జూలై 17 ప్రజా జ్యోతి :** జిల్లాలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమం కోసం రాజ్యాంగం కల్పించిన హక్కుల మేరకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. హరిత, ఎస్పీ నితికా పంత్, ఎమ్మెల్యే కోవ లక్ష్మీ, కమిషన్ సభ్యులు తదితరులతో కలిసి ఆయన సంక్షేమ పథకాల అమలు, అట్రాసిటీ కేసులు, భూ సమస్యలు, ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో మౌలిక వసతులపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు సకాలంలో అందించడంతో పాటు గురుకులాల్లో పోషకాహారం అందించాలని, పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంచేందుకు నాణ్యమైన విద్యపై దృష్టి సారించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ గ్రామాలకు రహదారులు, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని, అటవీ అనుమతులను వేగంగా మంజూరు చేయాలని పేర్కొన్నారు. అట్రాసిటీ కేసుల్లో త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, బాధితులకు వెంటనే పరిహారం అందించాలని ఆదేశించారు. అవుట్‌సోర్సింగ్ ఉపాధిలో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఉపాధి హామీ పథకం కింద అర్హులైన కుటుంబాలకు 100 రోజుల పని కల్పించాలని సూచించారు. రెవెన్యూ––అటవీ శాఖల మధ్య భూ వివాదాలను ఉమ్మడి సర్వేతో పరిష్కరించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె. హరిత మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీలకు అన్ని సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సమావేశంలో జిల్లా అధికారులు, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కీటక జనిత వ్యాధుల నివారణకు

# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి







- మంచిర్యాల మున్సిపల్ మేయర్ ధరణి మధుకర్
- ఫ్రైడే––డ్రైడే కార్యక్రమం

**మంచిర్యాల, 17, జూలై (ప్రజాజ్యోతి) :** వర్షాకాలంలో కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండి పరిశుభ్రత పాటించాలని మంచిర్యాల మున్సిపల్ మేయర్ ధరణి మధుకర్ అన్నారు. శుక్రవారం నిర్వహించిన "ఫ్రైడే––డ్రైడే" కార్యక్రమంలో భాగంగా నస్పూర్, సీసీసీ, సీతారాంపల్లి వార్డుల్లో మేయర్ ధరణి మధుకర్, స్థానిక కార్పొరేటర్లు సౌమ్య కుమారస్వామి, కర్రే శ్రీనివాస్, సంపత్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్తో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను పరిశీలించి, దోమల లార్వా పెరిగే అవకాశమున్న ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలపై ప్రజలకు సూచనలు చేశారు. టైర్లు, కొబ్బరి బొండాలు, పాడైన పాత్రలు, కూలర్లు, బాత్‌రూమ్ పరిసరాలు, వంటగది వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, మంచిర్యాల పురపాలక పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్యశాఖ, పురపాలక శాఖ, ఐసీడీఎస్, విద్యాశాఖ సమన్వయంతో కీటక జనిత వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి మంగళవారం, శుక్రవారం "ఫ్రైడే––డ్రైడే" కార్యక్రమాన్ని ప్రజలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. దోమలు గుడ్లు పెట్టకుండా నీటి నిల్వలను తొలగించడం, లార్వా దశలోనే దోమలను నిర్మూలించడం అత్యంత ప్రభావవంతమైన చర్య అని పేర్కొన్నారు. దోమతెరలు వినియోగించడం, కిటికీలకు జాలీలు ఏర్పాటు చేసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా డెంగీ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. అలాగే పరిశుభ్రమైన తాగునీరు వినియోగించడం ద్వారా టైఫాయిడ్, అతిసారం, వాంతులు, విరేచనాలు, కామెర్లు వంటి నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టవచ్చని వివరించారు. ఇంటి చెత్తను రోడ్లపై వేయకుండా మున్సిపల్ సిబ్బందికే అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో టెమిఫాస్ మందును ఉపయోగించి లార్వాను నిర్మూలిస్తున్నామని, అన్ని వార్డుల్లో నిరంతరం ఫాగింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ప్రియాంక, సలోని, ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొని ఇంటింటికీ తిరిగి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

# పెంచిన వేతనాలు కొనసాగించాలి

- ఆడిట్ అభ్యంతరాలు ఉపసంహరించాలి
- మంచిర్యాల మున్సిపల్ పీహెచ్, నాన్–పీహెచ్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వినతి
- తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు వినతిపత్రం

**మంచిర్యాల, 17, జులై (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లాలోని మున్సిపల్ పబ్లిక్ హెల్త్ (పీహెచ్), నాన్–పబ్లిక్ హెల్త్ (నాన్–పీహెచ్) విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పెంచిన వేతనాలను యథావిధిగా కొనసాగించాలని, జిల్లా ఆడిట్ అధికారి లేవనెత్తిన అభ్యంతరాలను ఉపసంహరించుకోవాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల కమిషన్‌కు మంచిర్యాల మున్సిపల్ పీహెచ్, నాన్–పీహెచ్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ప్రతినిధులు వినతిపత్రాన్ని సమర్పించారు. వివరాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలను మూడు దఫాలుగా పెంచింది. మొదటగా జూన్ 11, 2021న జి.ఓ.ఎం.ఎస్. నెం.60 మరియు జూన్ 15, 2021న జి.ఓ.ఎం.ఎస్. నెం.63 ద్వారా 30 శాతం వేతన పెంపు అమలు చేసింది. దీంతో కేటగిరీ––1 ఉద్యోగుల వేతనం రూ.12,000 నుంచి రూ.15,600కు, కేటగిరీ––2 ఉద్యోగుల వేతనం రూ.15,000 నుంచి రూ.19,500కు, కేటగిరీ––3 ఉద్యోగుల వేతనం రూ.17,500 నుంచి రూ.22,750కు పెరిగిందని తెలిపారు .తర్వాత మే 1, 2023న జి.ఓ.ఎం.ఎస్. నెం.40 ద్వారా అన్ని కేటగిరీల ఉద్యోగులకు అదనంగా రూ.1,000 పెంచి కేటగిరీ––1కు రూ.16,600, కేటగిరీ––2కు రూ.20,500, కేటగిరీ––3కు రూ.23,750గా నిర్ణయించింది. అనంతరం ఫిబ్రవరి 2, 2024న సీడీఎంఏ మెమో నెం.6603/ఇంజి(1)/2023-3 ద్వారా మరో రూ.1,000 పెంచి ప్రస్తుతం కేటగిరీ––1కు రూ.17,600, కేటగిరీ––2కు రూ.21,500, కేటగిరీ––3కు రూ.24,750 వేతనాలు అమల్లో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం జి.ఓ.ఆర్.టి. నెం.970 (06-05-2024), జి.ఓ.ఆర్.టి. నెం.1037 (12-06-2024) ద్వారా మున్సిపాలిటీల్లో కొనసాగుతున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలను, వారికి చెల్లించిన వేతనాలను ర్యాటిఫై చేసినట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. అనంతరం సీడీఎంఏ మెమో ఆర్.ఓ.సి. నెం.790829/2025/జి-2, తేదీ 20-03-2025 ద్వారా ప్రస్తుతం విధుల్లో ఉన్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జి.ఓ.ఆర్.టి. నెం.1037 ప్రకారం అమలులో ఉన్న వేతనాలనే కొనసాగించాలని, జి.ఓ.ఆర్.టి. నెం.69లో నిర్ణయించిన వేతనాలు కొత్తగా నియమించబడే ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తాయని స్పష్టంగా ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. అయితే ఈ ప్రభుత్వ ఉత్తర్వులు, సీడీఎంఏ ఆదేశాలను పరిగణనలోకి తీసుకోకుండా మంచిర్యాల జిల్లా ఆడిట్ అధికారి ప్రస్తుతం చెల్లిస్తున్న వేతనాలను "అదనపు చెల్లింపులు (ఎక్సెస్ పేమెంట్)"గా పేర్కొంటూ ఆర్డీఎంఏ వరంగల్‌కు నివేదిక పంపినట్లు తెలిపారు. ఆడిట్ అభ్యంతరాల ప్రకారం పబ్లిక్ హెల్త్ వర్కర్ల వేతనాన్ని రూ.17,600 నుంచి రూ.16,600కు, డ్రైవర్ల వేతనాన్ని రూ.21,500 నుంచి రూ.16,600కు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల వేతనాన్ని రూ.24,750 నుంచి రూ.19,500కు, ఆఫీస్ సబార్డినేట్లు తదితర ఉద్యోగుల వేతనాన్ని రూ.17,600 నుంచి రూ.15,600కు తగ్గించాలని సూచించినట్లు తెలిపారు. దీని వల్ల ప్రతి నెల ఉద్యోగులకు రూ.1,000 నుంచి రూ.5,250 వరకు నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అలాగే ఇప్పటికే చెల్లించిన వేతనాలను కూడా రికవరీ చేయాలని ఆడిట్ నివేదికలో సూచించినట్లు తెలిపారు. బెల్లంపల్లి మున్సిపాలిటీలో రూ.27,32,728, మందమర్రి మున్సిపాలిటీలో రూ.10,21,182, చెన్నూరు మున్సిపాలిటీలో రూ.11,56,016, నస్పూర్ మున్సిపాలిటీలో రూ.24,13,666 చొప్పున మొత్తం రూ.73,23,592 రికవరీ చేయాలని ప్రతిపాదించినట్లు వినతిపత్రంలో వివరించారు .ఈ నిర్ణయం అమలైతే వందలాది మంది మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలుగా మున్సిపల్ సేవలను అందిస్తున్న తమ జీవనోపాధి, సేవా హక్కులు ప్రమాదంలో పడతాయని అన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ తక్షణమే జోక్యం చేసుకుని ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.ఆర్.టి. నెం.1037, సీడీఎంఏ మెమో ప్రకారం ప్రస్తుతం అమలులో ఉన్న పెంచిన వేతనాలను కొనసాగించాలని, మంచిర్యాల జిల్లా ఆడిట్ అధికారి పంపిన అభ్యంతర నివేదికను రద్దు చేయించాలని, ఇప్పటికే చెల్లించిన వేతనాలను రికవరీ చేయకుండా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని, పీహెచ్, నాన్–పీహెచ్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సేవా హక్కులు, జీవనోపాధిని పరిరక్షించాలని వినతిపత్రంలో కమిషన్‌ను కోరారు.

# మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కుంటాల జూలై 17 (ప్రజా జ్యోతి) :** కుంటాల మండల కేంద్రంలోని శ్రీ వారాహి అమ్మవారి నవరాత్రులు పురస్కరించుకొని గ్రామంలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శుక్రవారం రోజున భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారికి దూపదీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో హరి ప్రసాద్ గురుస్వామి, పెద్దింటి పోశెట్టి, స్థానిక మహిళలు పూజారి పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**బోథ్, జూలై 17 (ప్రజా జ్యోతి) :** పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎం ఎల్ హెచ్ పి సౌజన్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని బాబేర తాండ గ్రామంలో సర్పంచ్ రూప్ చందు తో కలిసి గ్రామస్తులకు సీజనల్ వ్యాధులపై పరిసరాలు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, సూచించారు. చెత్తాచెదారం లేకుండా ప్రతి ఒక్కరూ చూసుకోవాలని, ఇంటి పరిసరాలలో మురికి నీరు నిలువ లేకుండా చూసుకోవాలని తెలిపారు. దీంతో సమాజం ఆరోగ్యంగా ఉంటుందని, వ్యాధులకు దూరంగా ఉండవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ గ్రీన్ కోర్లో

పాత ఎల్లాపూర్ హైస్కూల్లో మొక్కలు నాటిన సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి



**ఖానాపూర్ జూలై 17 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ హైస్కూల్లో నేషనల్ గ్రీన్ కోర్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి మొక్కలు నాటారు పచ్చదనం పరిశుభ్రతతో తో పాటు పాఠశాల ఆవరణలో సుందరవణాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆసురి రమాదేవి ఉపాధ్యాయులు విద్యార్థులు పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాఠశాల విద్యా కమిటీ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

– రోడ్డు ప్రమాదాల తగ్గింపే లక్ష్యం
– మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్




**మంచిర్యాల, 17, జూలై (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల పట్టణంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, రోడ్డు ప్రమాదాల తగ్గింపే లక్ష్యంగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఐబీ చౌరస్తా, బెల్లంపల్లి చౌరస్తా, లక్ష్మీ థియేటర్ చౌరస్తా తదితర ప్రధాన కూడళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు, ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, రహదారి భద్రత మెరుగుదలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీపీ ఆర్. ప్రకాశ్, టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రావు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హనన్, మేయర్ ధరణి మధు, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ ఎ.భాస్కర్ మాట్లాడుతూ, కార్పొరేషన్‌గా అభివృద్ధి చెందిన మంచిర్యాలలో ట్రాఫిక్ నియంత్రణ, రహదారి క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రధాన రహదారుల ద్వారా వివిధ జిల్లాలు, రాష్ట్రాలకు రాకపోకలు సాగుతుండటంతో కీలక కూడళ్లలో ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉంటోందని అన్నారు. హైదరాబాద్ ట్రాఫిక్ ఇంజినీరింగ్ నిపుణుల అధ్యయనం అనంతరం, స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో తొలి విడతలో నాలుగు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సిగ్నల్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేందుకు ఫ్రీ లెఫ్ట్‌లు, బొల్లార్డులు, స్టాప్ లైన్లు, ప్యాచ్‌వర్క్‌లు, యూ–టర్న్‌ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కొన్ని కూడళ్లు ఐదు, ఆరు రహదారులు కలిసే ప్రాంతాలుగా ఉండటంతో ప్రత్యేక ప్రణాళికతో ట్రాఫిక్ నిర్వహణ చేపడుతున్నామని, ట్రాఫిక్ వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన మార్పులు, మెరుగుదలలు అమలు చేస్తామని డీసీపీ తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి నియమాలను తప్పనిసరిగా పాటించాలని, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని డీసీపీ ఎ.భాస్కర్ విజ్ఞప్తి చేశారు.

## 'సర్' ఓటరు జాబితాలో అర్హులందరికీ చోటు కల్పించాలి

- వనపర్తి మండలంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సుడిగాలి పర్యటన

వనపర్తి, జూలై 17 (ప్రజాజ్యోతి): ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అర్హులైన ప్రతి ఓటరు తుది జాబితాలో చోటు దక్కేలా బీఆర్ఎస్ శ్రేణులు చొరవ చూపాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.



శుక్రవారం వనపర్తి మండలంలోని చందాపూర్, దత్తాయిపల్లి, శ్రీనివాస పూర్, చిన్నగుంటపల్లి తదితర గ్రామాల్లో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ఓలతో పాటు పార్టీ నాయకులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియ గడువు పొడిగింపులో బీఆర్ఎస్ పార్టీ కీలకంగా కృషి చేసిందన్నారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా పార్టీ శ్రేణులు అప్రమత్తంగా పనిచే యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాణిక్యం, రఘువర్ధన్ రెడ్డి, ధర్మానాయక్, మాధవ్ రెడ్డి, దేవర్ల నరసింహ, మహేశ్వర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా భద్రతే లక్ష్యం.. సమిష్టిగా పనిచేద్దాం

- ప్రజా భద్రతకు పోలీసు-ఎక్సైజ్ సమన్వయం
- అక్రమ మద్యం, మాదకద్రవ్యాల నిర్మూలనకు ఉమ్మడి కార్యాచరణ: ఎస్పీ సునితారెడ్డి

వనపర్తి, జూలై 17 (ప్రజాజ్యోతి): ప్రజా భద్రతే లక్ష్యంగా పోలీసు, ఎక్సైజ్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ సునితారెడ్డి, ఐపీఎస్ సూచించారు. ఇటీవల వనపర్తి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం. లింగాచారి శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూ ర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, అక్రమ మద్యం తయారీ, రవాణా వంటి




చట్టవిరుద్ధ కార్యకలాపాల నిర్మూలనకు రెండు శాఖలు సమిష్టిగా పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. ప్రజల ఆరోగ్యం, శాంతిభద్ర తల పరిరక్షణ ప్రతి ప్రభుత్వ శాఖ బాధ్యతేనని పేర్కొన్నారు. చట్టాలపై ప్రజల్లో అవగాహన పెంచుతూ సురక్షిత సమాజ నిర్మాణానికి పోలీసు, ఎక్సైజ్ శాఖలు కలిసి పనిచేయాలని సూచించారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఎక్సైజ్ సూపరింటెండెంట్ లింగాచారికి శుభాకాంక్షలు తెలిపారు.

## జూలై నాటికి యంగ్ ఇండియా స్కూల్ సిద్ధం చేయాలి

- పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం
- తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు వెల్టూరు జెడ్పీహెచ్ఎస్ పరిశీలన

వనపర్తి ప్రతినిధి, జూలై 17 (ప్రజాజ్యోతి): వచ్చే ఏడాది జూలై నాటికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో విద్యా బోధన ప్రారంభించేలా నిర్మాణ పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను పరిశీలించిన ఆయన, భవనాల నిర్మాణ పురోగతి, మౌలిక వసతుల ఏర్పాటుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పనుల వారీగా వర్క్ షెడ్యూల్ రూపొందించి సమర్పించాలని, లక్ష్యాలకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలని సూచించారు. నిర్మాణ నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా గడువులోగా పనులు పూర్తి చేసి విద్యార్థులకు అత్యుత్తమ విద్యా వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. వెల్టూరులో పబ్లిక్ స్కూల్‌కు పరిశీలన వనపర్తి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు ప్రతిపాదనలో భాగంగా పెద్దమందడి మండలం వెల్టూరు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను కలెక్టర్ సందర్శించి అవసరమైన సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాల ఏర్పాటుకు అవసరమైన వ్యయ అంచనాలను



ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించి, సమగ్ర ఎస్టిమేట్ సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానికులు పాఠశాల స్థలాన్ని ముందుగా పూర్తిస్థాయిలో సర్వే చేసి హద్దులు నిర్ధారించిన తర్వాతే నిర్మాణ పనులు చేపట్టాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. స్థలం వృథా కాకుండా నిర్మాణం చేపడితే విద్యార్థులకు ఆటస్థలం, ఇతర కార్యక్రమాలకు విశాలమైన మైదానం అందుబాటులో ఉంటుందని వివరించారు. జడ్పీ సీఈఓ యాదయ్య, ఈడబ్ల్యూఐడీసీ ఇంజినీరింగ్ అధికారులు, ఇతర శాఖల అధికారులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం 'డ్రైడే' తప్పనిసరి.. దోమల నివారణే లక్ష్యం

- కొత్తకోటలో కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి
- డ్రైనేజీల శుభ్రత, నీటి నిల్వల తొలగింపుపై అధికారులకు ఆదేశాలు

వనపర్తి ప్రతినిధి, జూలై 17 (ప్రజాజ్యోతి): డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టేందుకు ప్రతి



శుక్రవారం నిర్వహించే 'ఫ్రైడే డ్రైడే' కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కొత్తకోట మున్సిపాలిటీ 3వ వార్డులో నిర్వహించిన కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి, పారిశుధ్య నిర్వహణ, దోమల నివారణ చర్యలను సమీక్షించారు. ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలకు దోమల నివారణపై అవగాహన కల్పించాలని, నీరు నిల్వ ఉండే పాత్రలను తొలగించేలా చర్యలు చేపట్టాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. జ్వరం లక్షణాలు ఉన్న వారిని వెంటనే గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని, పారిశుధ్యంపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. మున్సిపల్ అధికారులు డ్రైనేజీలను ప్రతిరోజూ శుభ్రపరచాలని, ఎక్కడా బ్లాకేజీలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. శిథిలావస్థలో ఉన్న భవనాల యజమానులతో మాట్లాడి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, కొత్తకోట మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ సునీత పల్లవి, వైద్య, మున్సిపల్ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్స్ కు సంక్షేమ బోర్డు ని ఏర్పాటు చేయాలి

-టియుసి ఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 17 (ప్రజా జ్యోతి): శుక్రవారం ప్రగతిశీల ప్రైవేటు స్కూల్ బస్సు డ్రైవర్స్ యూనియన్ (అనుబంధం టియుసి ఐ) జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావే శానికి రఘు అధ్యక్షత వహించగా టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్ డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ కు చట్ట ప్రకారం వేతనాలు ఇవ్వాలని కోరారు. సీట్ కెపాసిటీకి మించి విద్యార్థులని ఎక్కించిన బాధ్యత తోటి విద్యార్థులను పాఠశాలకు చేర్పించడంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పనికి మించిన భారంతో మానసికంగా కృంగి కృషించిపోతున్నారన్నారు. ఫిట్నెస్ లేని బస్సులను ఇచ్చి డ్రైవర్స్ మీద నెట్టివేయడం దారుణం అన్నాడు. ప్రభుత్వాలు ప్రైవేట్ స్కూలు బస్సు డ్రైవర్స్ కి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని బోర్డ్ ద్వారా ఇన్సూరెన్స్ తదితర సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు డ్రైవర్స్ పట్ల దురుసుగా ప్రవర్తించడం మానుకోవాలన్నారు. చట్ట ప్రకారం తగిన వేతనాలు ఇచ్చి వారి గౌరవాన్ని



కాపాడుకోవాలని గుర్తు చేశారు. స్కూల్ బస్సు డ్రైవర్స్ పైన అక్కడక్కడ దాడులు జరుగుతున్నా యని ఈ దాడులకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని డ్రైవర్స్ కి పిలుపునిచ్చారు. ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ సందర్భంగా సంఘటితంగా పోరాడాలని అందుకోసం టియుసిఐ యూనియన్ ఎల్లవేళలా మీ వెంబడి ఉంటదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈసరి రమేష్, రఘు, భీమయ్య, భాస్కర్ రెడ్డి,శివ, పరశురాం,అనిల్, వెంకట్ రెడ్డి , గోవింద్, సంజీవ్, రాజు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటు బాధిత కుటుంబాలకు రూ.6 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా జమ

గద్వాల జూలై 17(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లాలో పిడుగుపాటు ఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాల్లో రూ.6 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా సాయాన్ని జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఈ ఆర్థిక సహాయాన్ని ఈ నెల 13న ఎలక్ట్రానిక్ క్లియరెన్స్ సిస్టమ్ ద్వారా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,బాధితులకు తక్షణ ఆర్థిక ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ నిబంధనల మేరకు ఎక్స్‌గ్రేషియా సాయం విడుదల చేసినట్లు తెలిపారు.ఈ మేరకు మల్దకల్ మండలం గార్లపాడు గ్రామానికి చెందిన బి.నవీన్ కుమార్,రాజోలి మండలం రాజోలి గ్రామానికి చెందిన కుర్వ వెంకటేష్,మల్దకల్ మండలం పవనపల్లి (హెచ్),పాల్వాయికి చెందిన కె.రాఘవేంద్ర,గద్వాల మండలం బాస్లచెరువు గ్రామానికి చెందిన గొల్ల శశిధర్,అలంపూర్ మండలం క్యాతూర్ గ్రామానికి చెందిన వేముల రాజు,ఇటిక్యాల మండలం పెద్దదిన్నె గ్రామానికి చెందిన పెద్ద నర్సింహులు,మల్దకల్ మండలానికి చెందిన కుమారి వడ్డె ఆదిలక్ష్మి ,గద్వాల మండలం గుంటిపల్లి గ్రామానికి చెందిన బి.రాజు కుటుంబాలకు రూ.6 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ నిబంధనల మేరకు సత్వర ఆర్థిక సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో నిర్లక్ష్యానికి తావులేదు

- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్
- ముగ్గురుఉపాధ్యాయులపై సస్పెన్షన్‌కు సిఫారసు చేయాలని డీఈఓ కు ఆదేశం

కల్వకుర్తి, జులై 17 (ప్రజా జ్యోతి) ప్రభుత్వ పాఠశాలల్లో నిర్లక్ష్యానికి తావులేదు విద్యా ప్రమాణాల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూ డదని నాగర్ కర్నూల్ జిల్లా హేమంత కేశవ్ పాటిల్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి గాంధీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, అనధికారికంగా గైర్హాజరైన ముగ్గురు ఉపాధ్యాయులపై సస్పెన్షన్‌కు సిఫారసు చేయాలని డీఈఓ కు ఆదేశం, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, విద్యా ప్రమాణాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయుల బాధ్యత అత్యంత కీలకమని, విధుల పట్ల అలసత్వం ప్రదర్శించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలకు చేరుకున్న వెంటనే విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు, తరగతుల నిర్వహణ, బోధన విధానం, విద్యార్థుల అభ్యాస స్థాయి, పాఠశాల నిర్వహణ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారు చదువుతున్న పాఠాలు, పుస్తకాల వినియోగం, ఉపాధ్యాయుల బోధన, ప్రతిరోజూ తరగతులు సక్రమంగా జరుగుతున్నాయా అనే విషయాలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో మొత్తం ఐదుగురు ఉపాధ్యాయులు పనిచేస్తుండగా, ప్రధానోపాధ్యాయుడు శంకర్‌తో పాటు ఉపాధ్యాయులు లావణ్య, మానస విధులకు గైర్హాజరైనట్లు కలెక్టర్ గుర్తించారు. ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా ముగ్గురు ఉపాధ్యాయులు ఒకేసారి విధులకు రాకపోవడంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన సమయంలో ఉపాధ్యాయులు విధులకు దూరంగా ఉండడం ఏమాత్రం సమర్థనీయం కాదని ఆగ్రహం కలెక్టర్ వ్యక్తం చేశారు. పాఠశాలలో విధులకు హాజరైన ఉపాధ్యాయులు సరస్వతి, రజితలను కలెక్టర్ వివిధ అంశాలపై ప్రశ్నించారు. విద్యార్థుల హాజరు శాతం, ప్రతిరోజూ నిర్వహిస్తున్న తరగతులు, సబ్జెక్టుల బోధన, విద్యార్థుల అభ్యాస స్థాయి, మధ్యాహ్న భోజన పథకం అమలు, పాఠశాల నిర్వహణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి విద్యార్థుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు మొత్తం 94 మంది విద్యార్థులు ఈ రోజు పాఠశాలకు హాజరైనట్లు తెలుసుకున్న కలెక్టర్, కేవలం ఇద్దరు ఉపాధ్యాయులతో అన్ని తరగతులను ఎలా నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. ఒకేసారి అనేక తరగతు లకు బోధన చేయాల్సి వస్తే విద్యార్థుల అభ్యాసంపై ప్రతికూల ప్రభావం పడుతుందని, చిన్నారులకు నాణ్యమైన విద్య అందకుండా పోతుందని, ప్రతి తరగతికి సమర్థవంతమైన బోధన అందేలా ఉపాధ్యాయులు విధుల్లో తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు. పాఠశాల నుండి జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓతో కలెక్టర్ ఫోన్‌లో మాట్లాడారు. ఎలాంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన ప్రధానోపాధ్యాయుడు శంకర్‌తో పాటు ఉపాధ్యాయులు లావణ్య, మానసపై వెంటనే సస్పెన్షన్‌కు సిఫారసు చేస్తూ తగిన నివేదికలను తనకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతలను విస్మరించే వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....., ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల విశ్వాసం రోజురోజుకు పెరుగుతోందని, అలాంటి సమయంలో ఉపాధ్యాయులు తమ బాధ్యతలను మరింత నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యా యులపై ఉందని, వారి నిర్లక్ష్యం వందలాది మంది విద్యార్థుల విద్యా ప్రగతిపై ప్రభావం చూపుతుందని,పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరై ప్రతి విద్యార్థికి నాణ్యమైన బోధన అందించడం ప్రతి ఉపాధ్యాయుడి ప్రాథమిక బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తూ పాఠశాలల్లో మౌలిక వసతులు, పాఠ్యపుస్త కాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, ఇతర సౌకర్యాలు కల్పిస్తోందని, ఈ లక్ష్యాలు సఫలీకృతం కావాలంటే ఉపాధ్యాయులు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థుల విద్యాభ్యాసంలో అలసత్వం ప్రదర్శించే ఉపాధ్యాయులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా అధికారులు తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని, విధుల్లో నిర్లక్ష్యం, క్రమశిక్షణా లోపాలు, అనధికారిక గైర్హాజరు వంటి అంశాలు ఎక్కడ కనిపించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల అభ్యాస ఫలితాలపై





ప్రత్యేక దృష్టి సారించాలని, తరగతులను సమయానికి ప్రారంభించి నాణ్యమైన బోధన అందించాలని, ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతమైన విద్యాలయాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సూచించారు. ిల్లా కలెక్టర్ వెంట కల్వకుర్తి తహహసిల్దార్ ఇబ్రహీం వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## ప్రణాళికతో చదివితేనే మంచి ఫలితాలు సాధ్యం:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల జూలై 17(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఏ రంగంలోనైనా రాణించాలంటే విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు.శుక్రవారం గద్వాలలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పలు తరగతి గదులను పరిశీలించి ఉపాధ్యాయుల బోధన విధానాన్ని గమనించి తగిన



సూచనలు చేశారు.ప్రభుత్వ ఎంఏఎల్‌డీ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇంటర్న్‌షిప్‌లో భాగంగా కంప్యూటర్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతపై పాఠశాల విద్యార్థులకు సిద్ధాంతంతో పాటు ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించాలని సూచించారు.విద్యార్థులు తరచూ పాఠశాలకు గైర్హాజరవుతే బోధించిన పాఠాలు సరిగా అర్థం కావని,ప్రతిరోజూ హాజరైతేనే అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించగలరని అన్నారు. ముఖ్యంగా వెనుకబడ్డ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.పదో తరగతి విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని,2026–27 విద్యా సంవత్సరంలో ఈ పాఠశాల నుంచే జిల్లా టాపర్ రావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని,ఈ పాఠశాలలో అదనపు తరగతి గదులు నిర్మించిన నేపథ్యంలో విద్యార్థుల ప్రవేశాలు మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు విష్ణును ఆదేశించారు.అనంతరం గద్వాల పట్టణంలోని 16వ,వార్డు భీమ్‌నగర్ పరిధిలోని పోలింగ్ స్టేషన్ నం.256లో బీఎల్ఓలు నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు.ఒక వ్యక్తికి రెండు చోట్ల ఓటు నమోదై ఉంటే ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఒకే చోట మ్యాపింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఓటర్లకు అందజేసిన ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిచేయించి తిరిగి సేకరించి డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.ఓటరు జాబితాలో ఎలాంటి తప్పిదాలు లేకుండా పారదర్శకంగా రూపొందించేందుకే ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని చేపట్టిందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పర్యటనలో గద్వాల తహసీల్దార్ హరికృష్ణ,ఎన్నికల డీటీ ఉదయ్ కిరణ్,ఆర్ఐ వెంకటేశ్వర్ రెడ్డి,సూపర్‌వైజర్ తిమ్మప్ప, బీఎల్ఓ సునీత తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతికతతో మరింత సమర్థ పోలీసింగ్‌కు ప్రాధాన్యం:జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల జూలై 17(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా పోలీసు కార్యాలయంలోని పోలీస్ కంట్రోల్ రూమ్,కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్,ఐటీ సెల్ విభాగాల



పనితీరును జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు శుక్రవారం సమీక్షించారు.ఈ సందర్భంగా కార్యాలయాల పరిసరాలు,రికార్డుల నిర్వహణ,సాంకేతిక పరికరాల వినియోగం,సేవల నాణ్యతను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,జిల్లా పోలీసు వ్యవస్థలో పోలీస్ కంట్రోల్ రూమ్ సమన్వ యానికి కేంద్ర బిందువుగా పనిచేస్తోందని తెలిపారు.ఐటీ సెల్ జిల్లాలో నమోదయ్యే నేరాల దర్యాప్తుకు సాంకేతిక సహకారం అందించడంతో పాటు గద్వాల పట్టణంలో సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.కార్యాలయాల్లోని కంప్యూటర్లు,ఇతర పరికరాలు,రికా ర్డులను ఎప్పటికప్పుడు శుభ్రంగా,క్రమబద్ధంగానిర్వహించాలని,5ఎస్ విధానానికి అనుగుణంగా పరిశుభ్రత,రికార్డు నిర్వహణపై సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. డయల్–100,పెట్రో కార్లు,నైట్ పెట్రోలింగ్,హైవే పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్,బీట్ సిబ్బంది కార్యకలాపాలను కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సమయంలో సమన్వయం చేయాలని సూచించారు.ప్రజల నుంచి వచ్చే అత్యవసర ఫిర్యాదులపై వెంటనే స్పందించి బాధితులకు సత్వర పోలీసు సేవలు అందించడం ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యత అని స్పష్టం చేశారు.సెంట్రల్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా జిల్లా కేంద్రంలోని పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అనుమానాస్పద కదలికలను గుర్తించి సంబంధిత పోలీసు అధికారులకు వెంటనే సమాచారం అందించడం ద్వారా నేరాల నివారణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.అలాగే ప్రస్తుతం అమల్లో ఉన్న సీసీటీఎన్ఎస్ 2.0లో ప్రతి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని,కేసుల వివరాలను సకాలంలో ఆన్‌లైన్‌లో నమోదు అయ్యేలా ఐటీ సెల్ అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్లతో సమన్వయం చేసుకుని ఫాలోఅప్ చేయాలని ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో గద్వాల డీఎస్పీ వై.మొగిలయ్య,గద్వాల సీఐ టంగుటూరి శ్రీను,స్పెషల్ బ్రాంచ్ ఎస్సై వెంకట్‌స్వామి,ఐటీ సెల్ ఎస్సై షకూర్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సీతా దయాకర్ రెడ్డికి తీవ్ర గాయాలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 17 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్పర్సన్, మాజీ ఎంఎల్ఏ సీతాదయాకర్ రెడ్డి తీవ్ర గాయాలకు గురయ్యారు.



గుజరాత్ పర్యటనలో భాగంగా గత శనివారం నాడు ద్వారక నందలి రుక్మిణి దేవాలయం సందర్శిస్తున్న సమయంలో అదే సమయంలో కరెంటు పోవడంతో మెట్ల మీదనుండి తూలి కింద పడడంతో తీవ్ర గాయాలకు గురయ్యారు. ఆమె ముఖానికి, చేతి,కాలుకు తీవ్ర గాయాలవ్వ డంతో విపరీతమైన రక్తస్రావం జరిగినట్లు తెలుస్తుంది.వెంటనే ఉన్నతాధికారుల సహాయంతో ఇండిగో విమానయాన సంస్థ వారు ప్రత్యేక ఎర్పాట్లు చేసి హైదరాబాద్ కు తరలించారు. ఏఐజీ హాస్పిటల్ గచ్చిబౌలిలో ఏడు గంటలు సుదీర్ఘంగా వివిధ ఆపరేషన్లు చేసి ఆమె యొక్క ఆరోగ్యాన్ని కుదుటపర్చారు. ప్రస్తుతం ఆమె ఏఐజీ ఆసుపత్రిలో నిలుకడగా కోలుకుంటున్నది. ఆమె పరిస్థితి మెరుగైనట్లుగా తెలుస్తుంది. సీతా దయాకర్ రెడ్డి ప్రమాదవశాత్తు గాయాలకు గురి కావడం పట్ల మఖ్తల్ నియోజకవర్గ ప్రజలు ఆందోళనకు గురయ్యారు. సీత దయాకర్ రెడ్డి వెంటనే కోరుకోవాలని అభిమానులు కార్యకర్తలు దేవుని ప్రార్థించారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమంపై బూత్ కన్వీనర్లు కో కన్వీనర్లు, కార్యకర్తల సమీక్షా సమావేశం

- అర్హత గల ప్రతి ఒక్క ఓటరు ఓటును నమోదు చేయించాలి
- బిఎల్ఏలు, బిఎల్ఏలతో కలిసి సమన్వయంతో పని చేయాలి
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి – శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి జులై 17 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోనీ బీ ఆర్ ఎస్ మండల పార్టీ కార్యాలయంలో ఎస్ఐఆర్లో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బూత్ కన్వినర్‌లు, కో కన్వినర్ లు, గ్రామ పార్టీ ముఖ్య నాయకులతో మండల పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులేశాల మేరకు సమీక్షా సమావేశం నిర్వహించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపతి శ్రీనివాస్ రెడ్డి.మరియు రాయపర్తి బీ ఆర్ ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్ మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఐత రామ్ చందర్ ఈ సమీక్షా సమావేశంలో బూత్ కన్వినర్ లు, కో కన్వినర్ లు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలి

– విద్యాశాఖ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 17 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల నమోదును పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో కేజీబీవీ, మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, ఏకరూప దుస్తుల పంపిణీ, తెలంగాణ పబ్లిక్ పాఠశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయుట తదితర అంశాలపై విద్యా, పంచాయతీరాజ్ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.?ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చల్లగరిగ పాఠశాలలో తెలంగాణ పబ్లిక్ పాఠశాల ఏర్పాటుకు తక్షణమే అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన సమీక్షా సమావేశానికి గైర్హాజరైన తెలంగాణ రాష్ట్ర విద్యా మరియు సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ టిజిఈడబ్ల్యూఐడిసి విభాగం డీఈ, ఏఈలపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారికి వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని స్పష్టం చేశారు. 5 నుండి 8వ తరగతుల విద్యార్థులు ఎక్కువగా డ్రాపౌట్ అవుతున్నారని, వారిని తిరిగి బడిబాట పట్టించడంపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని సూచించారు.విద్యార్థులకు ఏకరూప దుస్తుల కుట్టు పనులను వేగంగా పూర్తి చేస్తున్న మహిళా స్వయం సహాయక సంఘాలను కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, డీఆర్డీఓ బాలకృష్ణ పాల్గొన్నారు.

## పొన్నం సత్తయ్య సేవాస్ఫూర్తితో మహిళలకు అండ

– ఏడాది పూర్తి చేసుకున్న పొన్నం సత్తయ్య స్టీల్ బ్యాంక్
– సేవా కార్యక్రమాలే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : రాజిరెడ్డి



**భీమదేవరపల్లి జులై 17 ప్రజా జ్యోతి :** సంఘాల ఆర్థిక సాధికారతకు, సామాజిక కార్యక్రమాలకు అండగా నిలుస్తున్న “పొన్నం సత్తయ్య స్టీల్ బ్యాంక్” తొలి వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్టీల్ బ్యాంక్ ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి వార్షికోత్సవాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఒకరినొకరు అభినందించుకొని సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి హాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని వీవో సంఘాలకు ఏడాది క్రితం స్టీల్ బ్యాంక్ సామగ్రిని అందజేయడం వల్ల గ్రామీణ మహిళలకు ఎంతో ఉపయోగం చేకూరిందన్నారు. వివాహాలు, శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాల కోసం అవసరమైన స్టీల్ సామగ్రి అందుబాటులో ఉండటంతో మహిళా సంఘాలపై ఆర్థిక భారం తగ్గిందని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తీసుకున్న ఈ ప్రజాహిత నిర్ణయం వల్ల వేలాది కుటుంబాలు పరోక్షంగా లబ్ధి పొందుతున్నాయని, నియోజకవర్గ ప్రజల తరఫున ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాజిరెడ్డి అన్నారు. ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు మహిళా సంఘాలను మరింత బలోపేతం చేస్తాయని, గ్రామీణ అభివృద్ధికి దోహదపడతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం వేణు, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆదరి రవి, ఊసకోయిల ప్రకాష్, అశోక్ ముఖర్జీ, సదానందం, మార్కెట్ కమిటీ వైస్ చైర్‌పర్సన్ స్రవంతి, వివో సంఘాల సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



### ఎస్ఆర్ఎస్పి కెనాల్ నీటిని విడుదల చేయాలని మైలారంలో

# బిఆర్ఎస్ నాయకుల మహాధర్నా

- ఎస్.ఆర్.ఎస్.పి కెనాల్‌లో వెంటనే నీటిని విడుదల చేయాలి
- రైతులను సాగునీరు అందించి ఆదుకోవాలి అని కోరుతూ బి ఆర్ ఎస్ నాయకులు
- జాతీయ రహదారిపై ధర్నా
- రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నాం
- రైతుల పంటలను కాపాడేందుకు ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్‌లో తక్షణమే నీటిని తక్షణమే విడుదల చేయాలని కోరుతూ బీ ఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి 563 పై మహాధర్నా, రాస్తారోకో



**రాయపర్తి జులై 17 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామ శివారులో ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ వద్ద జాతీయ రహదారి పై బీ ఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం చేపట్టి వెంటనే రాష్ట్ర మాజీమంత్రి ఎర్రవెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు కెనాల్ లో నీళ్లను విడుదల చేసి, రైతులు పంట పొలాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేసి, అనంతరం స్థానిక సబ్ స్టేషన్ కు వెళ్లి రైతులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి మరియు బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఐత రామ్ చందర్, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, చిట్యాల వెంకన్న, చిన్నల లక్ష్మీనారాయణ, బొడ్డు రంగయ్య, సంధి దేవేందర్ రెడ్డి, గుడెల్లి వెంకటయ్య, చందు రామ్, చిన్నల ఉప్పాలయ్య, సంకినేని ఎల్లస్వామి, గబ్బేట యాకయ్య, చెడుపాక కుమార్, ఐత రవి,గుగులోత్ గౌస్, చందు లక్ష్మన్, ఐత జంపి, గుగులోత్ శ్రీనివాస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారూ.

# ప్రజలకు నిరంతరాయంగా సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం

– చీటకోడూరు పరిధిలోని పట్టణ నీటి శుద్ధి కేంద్రం డ్యాంను పరిశీలించిన కలెక్టర్



**జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 17 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రజలకు నాణ్యమైన, పరిశుభ్రమైన తాగునీటిని అందించేందుకు సమర్థవంతంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. శుక్రవారం, జనగామ మండలంలోని చీటకోడూరు పరిధిలోని పట్టణ నీటి శుద్ధి కేంద్రం (పంప్ హౌస్), చీటకోడూరు డ్యాంను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పంప్ హౌస్ పనితీరు, మోటార్ల సామర్థ్యం, నీటి శుద్ధి ప్రక్రియ, నీటి నిల్వ, పంపిణీ విధానం, తదితర అంశాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే 5 లక్షల లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంకును పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ట్యాంకు వినియోగంతో తాగునీటి నిల్వ సామర్థ్యం పెరిగి ప్రజలకు నిరంతరాయంగా నీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పంప్ హౌస్‌లో పనిచేస్తున్న మోటార్లకు అవసరమైన మరమ్మతులు వెంటనే చేపట్టి, యంత్రాలు ఎలాంటి అంతరాయం లేకుండా పనిచేసేలా చూడాలన్నారు. అవసరమైన విడిభాగాలను వెంటనే సమకూర్చి మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. తాగునీటి నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని పేర్కొన్న కలెక్టర్, నీటి శుద్ధి ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ, క్లోరినేషన్, నాణ్యత పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు సరఫరా చేసే ప్రతి చుక్క నీరు సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సరఫరా వ్యవస్థలో లీకేజీలు, పైప్‌లైన్ సమస్యలు, విద్యుత్ అంతరాయాలు వంటి సమస్యలను ముందుగానే గుర్తించి, వెంటనే పరిష్కరించాలని, పంపింగ్ వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పంప్ హౌస్ పరిసరాలను పరిశుభ్రంగా నిర్వహిస్తూ, భద్రతా ప్రమాణాలను పాటించాలని, నీటి నిల్వ కేంద్రాల వద్ద పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. విద్యుత్ పరికరాలు, పంపింగ్ యంత్రాల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా తరచూ తనిఖీలు నిర్వ హించాలని సూచించారు. ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, సమస్యలు వచ్చిన వెంటనే స్పందించి, పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి, మిషన్ భగీరథ (ఇంట్రా) ఈఈ శ్రీకాంత్, మిషన్ భగీరథ (గ్రిడ్) సూర్య, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

– బాలవికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం
– సర్పంచ్ చిన్న పాక రజిత రాజబాబు







**రాయపర్తి జులై 17 ప్రజా జ్యోతి :** ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సన్నూరు గ్రామ సర్పంచ్ చిటపాక రజిత రాంబాబు అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సన్నూరు గ్రామంలో లుమినీస్ హాస్పిటల్ వారి సహకారంతో బాలవికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చినపాక రజిత రాంబాబు మాట్లాడుతూ గ్రామస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ముఖ్యంగా మహిళలు, వారి యొక్క ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటే రక రకాల క్యాన్సర్లు, బారిన పడకుండా ఉండవచ్చు అన్నారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యారాణి బృందం డాక్టర్ తేజస్విని, డాక్టర్ సంకీర్తన, కృష్ణవేణి, ప్రసన్న, రాజేష్, బిక్షపతి, ఉప సర్పంచ్ సిహెచ్ కరుణాకర్, పంచాయితీ సెక్రటరీ సత్యనారాయణ, బాలవికాస మెయిన్ కోఆర్డినేటర్ ఎం రమ, ఎం,సరిత, పాల్గొన్నారు ఈ ఆరోగ్య శిబిరాన్ని 120 మంది పరీక్షలు చేయించుకోవడం జరిగింది.

### విద్యార్థి ఉద్యమాల నుంచి జిల్లా నాయకత్వం వరకు..

# పృథ్వి రాజకీయ ప్రస్థానం

**సిద్ధిపేట్ జిల్లా బీజేపీ కార్యదర్శిగా పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్**



**భీమదేవరపల్లి జిల్లా 17 ప్రజా జ్యోతి :** భారతీయ జనతా పార్టీలో గ్రామ స్థాయి కార్యకర్తగా ప్రారంభమైన రాజకీయ ప్రస్థానం, నేడు జిల్లా స్థాయి కీలక బాధ్యత వరకు చేరింది. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ, క్రమశిక్షణతో పనిచేసిన నాయకుడిగా గుర్తింపు పొందిన మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్‌ను బీజేపీ సిద్ధిపేట్ జిల్లా కార్యదర్శిగా నియమించింది.

ఈ నియామకం పార్టీ పట్ల ఆయన చూపిన అంకితభావానికి నిదర్శనంగా పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి. విద్యార్థి దశలోనే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ )లో చేరిన పృథ్వీరాజ్ గౌడ్ విద్యార్థి సమస్యలపై ఉద్యమాలు చేపట్టారు. అనంతరం 2009లో భారతీయ జనతా పార్టీలో చేరి గ్రామ స్థాయి కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తూ క్రియాశీలక నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. పార్టీలో ఆయన చేపట్టిన బాధ్యతల్లో 2009--2014 వరకు బీజేపీ యువమోర్చా మండల అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు, 2014--2015లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువమోర్చా కార్యదర్శిగా, 2015--2019లో మండల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా రెండు పర్యాయాలు, 2019--2020లో హనుమకొండ జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడిగా, 2020--2025 వరకు భీమదేవరపల్లి మండల బీజేపీ అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు, 2025--2026లో జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా పనిచేశారు. ప్రస్తుతం సిద్ధిపేట్ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. భీమదేవరపల్లి మండలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక ధర్నాలు, నిరసనలు, సేవా కార్యక్రమాలకు నాయకత్వం వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు పొందారు. ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుల్లో ఒకరైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసే అవకాశం తన రాజకీయ జీవితంలో మరపురాని ఘట్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ మాట్లాడుతూ, “ప్రజల సమస్యలే నా అజెండా -- సేవే నా లక్ష్యం. నాపై విశ్వాసం ఉంచి ప్రతి బాధ్యతను అప్పగించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు. పార్టీ సిద్ధాంతాల కోసం మరింత అంకితభావంతో అహర్నిశలు శ్రమిస్తూ, పార్టీ బలోపేతానికి, ప్రజా సేవకు నా జీవితాన్ని అంకితం చేస్తాను” అని పేర్కొన్నారు. అనంతరం తన నియామకానికి సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, సిద్ధిపేట్ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బోయినిపెల్లి ప్రవీణ్ రావు, గుర్రాల లక్ష్మారెడ్డి తదితర నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## మద్దులపల్లి గ్రామపంచాయతీలో ఉచిత వైద్య శిబిరం



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 17 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం రోజున ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని పరిశీలించారు. శిబిరంలో గ్రామస్తులకు వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, దోమల నివారణ చర్యలు తీసుకోవడం, జ్వరం లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సర్పంచ్ సరిత గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎం విజయ,ఆశా వర్కర్ స్వరూప, అంగన్‌వాడీ టీచర్ శ్రీకళ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో యథేచ్ఛగా ‘గ్లైసిల్’ విక్రయాలు

– దుకాణదారు? ఇళ్లలో నిల్వ ఉంచి బ్లాక్ మార్కెట్లో అమ్మకాలు
– పక్క రాష్ట్రాల నుంచి మండలం లోకి దిగుమతులు
– అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్




**పలిమెల జూలై 17 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాల పల్లి జిల్లా పలిమేల మండలంలో గ్లైసిల్ గడ్డి మందు విక్రయాలు యదేచ్ఛగా సాగుతున్నాయి. రైతు సంక్షేమమే ధ్యేయంగా, పంట దిగుబడి తగ్గకూడదనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అగ్రికల్చర్ సైంటిస్టులతో కలిసి ప్రత్యేక పరిశోధనలను జరిపి ఇందులో భాగంగా భూసారానికి, పర్యావరణానికి తీవ్ర నష్టం చేకూర్చే ‘గ్లైసిల్’, ‘ఎమర్జెన్సీ’ వంటి ప్రమాదకరమైన గడ్డి మందులపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిషేధం విధించిన విషయం విదితమే కాగా మండలంలో మాత్రం ఈ నిషేధాజ్ఞలు కాగితాలకే పరిమితమయ్యాయి. నిబంధనలను బేఖాతరు చేస్తూ కొందరు వ్యాపారులు పక్క రాష్ట్రాల నుండి మండలంలోకి దిగుమతి చేసి ఈ నిషేధిత గడ్డి మందులను యథేచ్ఛగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గుట్టుచప్పుడు కాకుండా నివాస గృహాల్లోనే అడ్డా పెట్టి మండలంలోని కొన్ని ఫెర్టిలైజర్ షాపుల నిర్వాహకులు అధికారుల తనిఖీలకు దొరకకుండా సరికొత్త ఎత్తుగడలు వేస్తూ నిషేధిత గడ్డి మందులను దుకాణాలలో ఉంచకుండా, తమ నివాస గృహాలలో మరియు వారికి సంబంధించిన చుట్టూ ప్రక్కల వారి ఇళ్లలో నిల్వ ఉంచుతున్నారు. ఎవరికైనా కావాలి అంటే నమ్మకమైన వ్యక్తుల ద్వారా సమాచారం తెలుసుకుని, ఇళ్ల నుంచే నేరుగా తెచ్చి ఇస్తూ బ్లాక్ మార్కెట్ దందాను జోరుగా సాగిస్తున్నారు. ఇంత పెద్ద మొత్తంలో మోసం జరుగుతున్నా ఎవరూ పట్టించుకోకపోవడం బాధాకరమని మండలంలోని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిఘా కరువు కావడంతో ?ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిషేధించిన రసాయనాలు మండలంలో విచ్చలవిడిగా దొరుకుతుండటంపై స్థానిక ప్రజలు, రైతుకు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్పందించి ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, నిషేధిత గడ్డి మందులను విక్రయిస్తున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పాలకుల నిర్లక్ష్యానికి పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి

**సిపిఎం ఆధ్వర్యంలో ఆసుపత్రి సందర్శన**

**పాలకుర్తి జూలై 17/ ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కమిటీ సభ్యులు సోమ సత్యం, ఆధ్వర్యంలో సందర్శించి పేషంట్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆస్పత్రి లో అనేక సమస్యలు ఉన్నాయని ఆస్పత్రిలో ఎక్రే, స్కానింగ్ సెంటరు లేక ప్రజలు ఇబ్బంది పడుతూ ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తూ వేల రూపా యలు ఖర్చు పెడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, కనీసం జనరేటర్ లేకపోవడం సమస్యగా మారిందని అన్నారు. సిటీ స్కాన్, ఆఫ్ దవన్ స్కానర్, ఈసీజీ సెంటరు ఏర్పా టు చేయాలని,30 పడకల నుంచి 50 పడకల కు ప్రభుత్వం పెంచింద ని 50 పడలకు సంబం ధించిన భవన నిర్మాణ దశలో ఉందని ఈ ఆసుపత్రిని 100 పడకలకు పెంచి ఈ ప్రాంత ప్రజలు ప్రభు త్వానికి విజ్ఞప్తులు చేస్తున్నా ప్రభుత్వం పెడచెవిన పెడుతుంద ని తెలిపారు. పోస్టు మార్టం గది లక్షలు వేయించి నిర్మాణంచేసి ఏళ్లు గడుస్తున్న వినియోగంలోకి తేవడంలో విఫలమైతు న్నారని, మండలాల ప్రజలకు అనుకూలంగా ఉండాలనే లక్ష్యంతో నిర్మించిన గదిని ప్రజాపాలన పేరుతో పరిపాలన సాగిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం సామా న్య ప్రజలకు అందుబాటులో ఉండే పోస్టు మార్టం గదిని వినియో గంలోకి తెచ్చి ప్రజలకు సేవలు అందించాలని వారు డిమాండ్ చేశారు. నియోజకవర్గ కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరిం చాలని లేనియెడల ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మాసంపల్లి నాగయ్య, మూస్కు ఇంద్రారెడ్డి, కౌడగాని మల్లేష్, లగవత్ రాజు, జిట్టబోయిన హేమలత, అంజమ్మ, బిక్షపతి, లక్ష్మణ్, అనిత తది తరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని సహస్ర కలశ జలాభిషేకం

రామన్నపేట జూలై 17 (ప్రజా జ్యోతి): రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ శంభు లింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ సర్పంచ్ ఈడెం రాధా శ్రీనివాస్ మరియు





రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని "సహస్ర కలశ జలాభిషేకం", "వరుణ జపాలు" మరియు ప్రత్యేక పూజలు చేశారు. తీవ్ర వర్షాభావం కారణంగా పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో, దేవుని కృపతో మంచి వర్షాలు పడి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు.ఈ సందర్భంగా మహిళలు స్వామి వారికి అభిషేకం చేశారు. వేద పండితులు వరుణ జపాలు, రుద్రాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలతోనే నేరాల నియంత్రణ

### ఎస్.లింగోటంలో అవగాహన సదస్సు

చౌటుప్పల్ జులై 17 ( ప్రజా జ్యోతి ): గ్రామాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాల నియంత్రణతో పాటు నిందితులను త్వరగా గుర్తించడం సాధ్యమవుతుందని చౌటుప్పల్ సీఐ జి.మన్మథ కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల




మేరకు శుక్రవారం ఎస్.లింగోటం గ్రామంలో ఎస్ఐ యాదగిరితో కలిసి సీసీ కెమెరాల ప్రాధాన్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. గ్రామంలోని కిరాణా దుకాణాలు, హోటళ్లు, ఇతర వ్యాపార సంస్థల నిర్వాహకులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజల సహకారంతోనే గ్రామాలను మరింత సురక్షితంగా తీర్చిదిద్దవచ్చన్నారు. పోలీసుల పిలుపునకు స్పందించిన సర్పంచ్ బీమిడి ప్రదీప్ జీ, వ్యాపారులు గ్రామంలోని ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో వీలైనంత త్వరగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఆశా కార్యకర్తగా సంతోషకు జిల్లా స్థాయి ప్రశంసా పత్రం

భూదాన్ పోచంపల్లి, జూలై 17(ప్రజాజ్యోతి): ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్య



రంగంలో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులను ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పోచంపల్లి మండలంలోని కాప్రాయపల్లి గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త సంతోషను ఉత్తమ ఆశా కార్యకర్తగా ఎంపిక చేసి ప్రశంసా పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణితో పాటు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## పారిశుధ్యమే రక్షణ.. డ్రై డేలో వైద్య సిబ్బంది సందేశం

భూదాన్ పోచంపల్లి, జూలై 17 (ప్రజాజ్యోతి): భూదాన్ పోచంపల్లిలో శుక్రవారం నిర్వహించిన డ్రై డే కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జె. శంకర్ ఆధ్వర్యంలో పారిశుధ్యం, దోమల నివారణ, డెంగ్యూ–మలేరియా వంటి వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటిస్తూ దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజలు సహకరించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రభాకర్, హెల్త్ అసిస్టెంట్ పద్మావతి, జానకి, లక్ష్మణ్‌బాబు, ఆశా కార్యకర్తలు కె. మమత, వి. మమతతో పాటు మున్సిపల్ వార్డ్ అధికారి పాల్గొన్నారు.



## పంచాయతీ నిధుల మళ్ళింపును ఉపసంహరించుకోవాలి

### అదనపు కలెక్టర్ కు చౌటుప్పల్, నారాయణపురం మండలాల సర్పంచుల వినతి

### ఆర్థిక సంఘం నిధులు గ్రామాభివృద్ధికే కేటాయించాలి

### విద్యుత్ బకాయిలను ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్

చౌటుప్పల్,జూలై 17 ( ప్రజా జ్యోతి ): గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి కోసం ఉద్దేశించిన 15వ ఆర్థిక సంఘం నిధులను, పెండింగ్ విద్యుత్ బిల్లుల చెల్లింపులకు మళ్ళిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను తక్షణమే వ్యవస్థ బలహీనపడటంతో పాటు, గ్రామాల్లో అత్యవసర అభివృద్ధి పనులు పూర్తిగా కుంటుపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా అధికారులు ఈ ఉత్తర్వులపై పునరాలో



ఉపసంహరించుకోవాలని చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం మండలాల సర్పంచులు డిమాండ్ చేశారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి లను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, ప్రజా సంక్షేమం కోసం కేటాయించే నిధులను విద్యుత్ బకాయిల పేరుతో మళ్ళించడం సరికాదన్నారు. దీనివల్ల స్థానిక స్వపరిపాలన చించాలని కోరారు. గ్రామ పంచాయతీల్లో పేరుకుపోయిన విద్యుత్ బిల్లుల బకాయిల బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరించాలని, నేరుగా ప్రభుత్వ ఖజానా నుంచే వాటిని చెల్లించాలని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం అంకిరెడ్డి గూడెం సర్పంచ్ సూర్వి మల్లేష్ గౌడ్, మల్కాపూర్ సర్పంచ్ జి. నిరంజన్ గౌడ్, గుండ్ల బావి నందగిరి వెంకటేష్ గౌడ్, కొయ్యలగూడెం సర్పంచ్ కె. స్వప్న, కాట్రేవ్ సర్పంచ్ బి. మహేంద్ర మణి, జై కేసారం సర్పంచ్ ఎస్. భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంకుశం లోవరాజు జ్ఞాపకార్థంగా అన్నదానం

నార్కట్ పల్లి, జూలై 17 ( ప్రజా జ్యోతి): నర్సిపట్నం, తూర్పుగోదావరి జిల్లా వాస్తవ్యులు కీ "శే అంకుశం లోవరాజు జ్ఞాపకార్థంగా ప్రేమతో వారి భార్య ఎదురుగా మేం చిన్న వ్యాపారం నడుపుతూనే చూస్తుంటాం, నిత్యం ఇక్కడ నిరుపేదలకు ఉచితంగా 100మందికి అన్నం పెట్టడం మాకు చాలా నచ్చింది,ఎప్పటినుంచో ఇక్కడ మేం




అంకుశం ఉమదుర్గ, కూతుర్లు అల్లుండు పూర్ణ దుర్గ – మెహర్ బాబు, మరియు లలిత అంబికా,కలిసి బిక్షాటన చేసే వారికీ,నిరుపేదలకు, బాటసారులకు, నిస్సహాయులకు 100మందికి మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా 602 రోజున పౌష్టిక ఆహారమైనటువంటి చికెన్ తోటి అన్నదానం చేయడం జరిగింది.అంకుశం లలిత అంబికా మాట్లాడుతూ... మా నాన్న ఆకస్మికంగా మా నుండి దూరమైనా, జ్ఞాపకాలు చెరిగిపోలేదు,ఈ అన్నదానం కీ కూడా అన్నదానం చేపియాలి అనుకున్నాము ఆర్థికంగా లేకపోయినా ఇతరులకు సహాయం చేసే స్నేహ గుణం నేర్పాడు మా నాన్న , ఆ స్ఫూర్తి తోనే ఈ రోజు 100 మంది నిరుపేదల ఆకలి తీర్చటం జరిగింది.ఎప్పటికి ఇలాగే జరుపుతాం అని తెలియజేసారు, ఈ రోజు చాలా ఆనందంగా ఉంది అని వారి కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఓరుగంటి నాగమణి,విక్రమా చారి గుంటూరి ఈశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మేంద్ర ప్రధాన్ చే రాజీనామా చేయించాలి

### సోనం వాంగ్ చుక్ ప్రాణాలు కాపాడాలి : ప్రజా సంఘాల డిమాండ్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 17(ప్రజాజ్యోతి): పర్యావరణవేత్త,ఉద్యమకారులుసోనం వాంగ్ చుక్ నిరాహార దీక్షను ప్రభుత్వం విరమింప చేయాలి,ఆయన ఆరోగ్యాన్ని కాపాడాలని నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని



డిమాండ్ చేశారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద పర్యావరణవేత్త,ఉద్యమకారులుసోనం వాంగ్ చుక్ గత 20 రోజులుగా దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిననిరాహార దీక్షకు మద్దతుగా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యావేత్త,పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్ చుక్ నీట్ పేపర్ లీకేజీ అంశాన్ని తీవ్రంగా పరిగణించాలని,నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చే రాజీనామా చేపించాలని డిమాండ్ చేస్తూ 20 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న కేంద్రం స్పందించకపోవడం సరైన విధానం కాదన్నారు.ప్రజా ఉద్యమాలను గౌరవించి ధర్మేంద్ర ప్రధాన్ చెరాజీనామా చేపించి వాంగ్ చుక్ విలువైన జీవితాన్ని కాపాడాలని వారు డిమాండ్ చేశారు.ప్రవేశ పరీక్షలు,ఉద్యోగ పరీక్షలు లీక్ అంశాన్ని ప్రభుత్వాలు తీవ్రంగా పరిగణించాలని అన్నారు.మరణించిన విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు.పేపర్ లీకేజీ చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ లింగంపల్లి భద్రయ్య,సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు,డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రేపాక లింగయ్య,డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి షేక్ ఉమర్,పాల్వాయి బిక్షం ,కె యోగానంద, బయ్య దేవేందర్, ఫజల్ ఆబ్ ఖాన్, ఏ గణిత,కరీం ,కోటయ్య, మాధవరెడ్డి ,విద్యార్థి సంఘ నాయకులు ఆవుల నాగరాజు , చర్లపల్లి వెంకటయ్య,నవీన్, మెంతబోయిన సైదులు, రామకృష్ణ, క్రాంతికుమార్, మన్నూరు నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జిల్లాలకు వర్ష సూచన

ఎండలు, ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న తెలంగాణకు వాతావరణశాఖ చల్లని కబురు చెప్పింది. బంగాళాఖాతంలో ఉత్తర ఒడిశా–పశ్చిమబెంగాల్ తీర ప్రాంతంలో అల్పపీడనం.. ఇటు మరో ద్రోణి కూడా ఏర్పడింది. ఈ ప్రభావంతో రాష్ట్రంలో పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.ఇవాళ ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో పలు చోట్ల జల్లులతో పాటు ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురు గాలులు వీస్తాయని అంచనా వేస్తున్నారు. శుక్రవారం వేకువజామున హైదరాబాద్‌లో కూడా వాన పడింది. శనివారం ఉత్తర తెలంగాణ జిల్లాల్లో బలమైన ఉపరితల గాలులు వీస్తాయని వాతావరణశాఖ తెలిపింది. ఈ నెల 22 వరకు కొనసాగుతాయని వాతావరణ శాఖ



తెలిపింది.రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు మొదలయ్యాయి. ఆయా జిల్లాల్లో మోస్తరు వర్షాలు, జల్లులు పడ్డాయి. రంగారెడ్డి జిల్లా రెడ్డిపల్లిలో 4.3 సెంటీ మీటర్లు.. నల్గొండ జిల్లా చండూరులో 3.5 సెంటీమీటర్లు వాన పడింది. అంతేకాదు గురువారం పలు జిల్లాల్లో పగటిపూట సాధారణం కన్నా 3 డిగ్రీల పైన ఉ ష్ణోగ్రత లు న మోద య్యాయి. అ త ్యధిక ంగా నిజామాబాద్‌లో 3.8 డిగ్రీలు పెరిగి 35.5 డిగ్రీలు నమోదైంది. అయితే తెలంగాణ జిల్లాల్లో గురువారం సాయంత్రం నుంచి వాతావరణం మారిపోయింది.. వానలు పడ్డాయి. దీంతో ఎండలు, ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న జనాలకు కాస్త ఉపశమనం లభించింది. గత 24 గంటల్లో తెలంగాణ లోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి వానలు పడ్డాయి. రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, మహబూబ్‌నగర్, భూపాలపల్లి, ములుగు, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో పలుచోట్ల వర్షాలు కురిశాయి. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలకు అవకాశం లేదని.. కాకపోతే ప్రస్తుతం కురుస్తున్న ఈ వర్షాలు ఎండల తీవ్రత మధ్య ప్రజలకు కొంత రిలీఫ్ దక్కుతుందంటున్నారు. తెలంగాణలో నైరుతి రుతుపవనాలు విస్తరించినా ఆశించిన విధంగా వర్షాలు లేకపోవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. ప్రస్తుతం అల్పపీడనం ప్రభావంతో పడుతున్న వర్షం వ్యవసాయ పనులకు ఊతమిచ్చే అవకాశం ఉంది అంటున్నారు. మొత్తం మీద తెలంగాణలో అల్పపీడన ప్రభావంతో వాతావరణం మారింది.

## ఆందోళ్ మైసమ్మ హుండీ లెక్కింపు

### 144 రోజుల కానుకలతో రూ.15.13 లక్షల ఆదాయం

చౌటుప్పల్, జులై 17 ( ప్రజా జ్యోతి ) : చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని శ్రీ ఆందోళ్ మైసమ్మ దేవస్థాన హుండీని శుక్రవారం లెక్కించగా రూ.15,13,204 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో



మోహన్‌బాబు తెలిపారు. గత 144 రోజులుగా భక్తులు సమర్పించిన కానుకల్లో నోట్ల రూపంలో రూ.14,26,800, చిల్లర రూపంలో రూ.86,404 లభించినట్లు వెల్లడించారు. దేవాదాయ శాఖ నల్గొండ సహాయ కమిషనర్ కె. భాస్కర్ పర్యవేక్షణలో ఆలయ ప్రాంగణంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ కంచర్ల అశ్విన్‌రెడ్డి, ధర్మకర్తలు జొన్నగంటి దాసు, రాజేష్, రాజీవ్, బాబు, ఆనందరెడ్డి, శివచారి, నరసింహా, మహేందర్‌రెడ్డి యువరాజు, పి. రమేష్ శ్రీకాంత్, సబిత, ఉపసర్పంచ్ మీసాల నరసింహా, జూనియర్ అసిస్టెంట్ సత్తిరెడ్డి, శ్రీవారి సేవా సమితి సభ్యులు, ఆలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చేనేత సమస్యలపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి వినతి

### మెగా షోరూమ్ నిధులు, టెస్కో ధరల పెంపు కోరిన పాలకవర్గం

చౌటుప్పల్,జులై 17 ( ప్రజా జ్యోతి ): కొయ్యలగూడెం చేనేత సహకార సంఘం లిమిటెడ్ నూతన పాలకవర్గం,స్థానిక కాంగ్రెస్ నాయకుడు మాచర్ల సంతోష్ కుమార్‌తో కలిసి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యలను



వివరిస్తూ ఎమ్మెల్యేకు వారు వినతిపత్రం అందజేశారు. మెగా షోరూమ్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రభుత్వం నుంచి తక్షణమే నిధులు విడుదల చేయాలని, టెస్కో ద్వారా చేనేత వస్త్రాల కొనుగోలు ధరలను పెంచాలని, చేనేత కార్మికులకు బకాయిలను సకాలంలో చెల్లించాలని కోరారు. చేనేత సహకార సంఘాలకు ఉన్న క్యాష్ క్రెడిట్ రుణాలను మాఫీ చేసి చేనేత రంగానికి ఊతమివ్వాలని విజ్ఞప్తి చేశారు. చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారని మాచర్ల సంతోష్ కుమార్ తెలిపారు . ఈ కార్యక్రమంలో సంఘం నూతన పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రామన్నపేట తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి

### కేకే కమిటీ సభ్యులకు వినతి పత్రం అందించిన బొడ్డుపల్లి లింగయ్య

రామన్నపేట జూలై 17 (ప్రజా జ్యోతి): రామన్నపేట మండలం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య హైదరాబాదులో



నిర్వహించిన ఉద్యమకారుల సమావేశానికి హాజరై ప్రభుత్వం నియమించినటువంటి కేకే కమిటీకి రామన్నపేట మండల వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ప్రతి ఉద్యమకారుడికి న్యాయం చేయాలని వినతి పత్రం అందించడం జరిగినది.

## ఎస్ఐఆర్‌లో నిర్లక్ష్యం వద్దు..

- ఫారాలు త్వరగా సమర్పించండి
- బీఎల్ఓకు ఫారాలు ఇచ్చి తప్పనిసరిగా రసీదు

తీసుకోవాలి: బీజేపీ వట్‌పల్లి మండల అధ్యక్షుడు అశోక్

అందోల్, (ప్రజాజ్యోతి):
ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రతి అర్హత కలిగిన ఓటరు చురుకుగా పాల్గొని తమ ఫారాలను త్వరితగతిన నింపి సంబంధిత బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ)కి అందజేయాలని బీజేపీ వట్‌పల్లి మండల అధ్యక్షుడు అశోక్ కోరారు.



శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఓటు హక్కును పరిరక్షించుకోవడానికి ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఫారాలు సమర్పించిన అనంతరం తప్పనిసరిగా బీఎల్ఓ నుంచి రసీదు తీసుకోవాలని, అదే భవిష్యత్తులో ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఓటర్లందరూ చివరి తేదీ వరకు వేచి చూడకుండా వీలైనంత త్వరగా ప్రక్రియను పూర్తి చేసి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని అశోక్ విజ్ఞప్తి చేశారు.

## పిట్లం-కల్హేర్ బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన. పిట్లం సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్.

కల్హే ర్. 17.జూలై. ప్రజా జ్యోతి
సంగారెడ్డి జిల్లా లోని సరిహద్దు. కల్హే ర్ పిట్లం, జుక్కల్ శాసనసభ్యులు శ్రీ తోట లక్ష్మీకాంతరావు గారి ఆదేశాల మేరకు పిట్లం గ్రామ సర్పంచ్ శ్రీ కుమ్మరి చంద్రశేఖర్ పిట్లం నుండి కల్హేర్ వరకు సీఆర్ఆర్ (సీర్ ) నిధులతో చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఈరోజు శంకుస్థాపన చేశారు.



ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఈ రహదారి నిర్మాణం పూర్తయితే పిట్లం–కల్హేర్ మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు స్థానిక



ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్లం మండల అధ్యక్షులు రవి , పెద్ద కొడప్గల్ అధ్యక్షులు షామప్ప , (పాక్స్ )చైర్మన్ శపథం రెడ్డి , ఫెరోజ్.యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇమ్రోజ్ , అశోక్ గ, నవీన్ , ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, సభ్యులు, గ్రామస్థులు మరియు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బిచ్కుంద రూ.43 లక్షలతో జూనియర్ కళాశాల అభివృద్ధి

బిచ్కుంద 17 జులై ( ప్రజా జ్యోతి )
జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు సహకారంతో బిచ్కుంద జూనియర్ కళాశాల ఆధునీకరణ. రూ.43 లక్షలతో మౌలిక సదుపాయాల కల్పన చేపడుతున్నట్లు వెల్లడి. బిచ్కుంద (కామారెడ్డి) స్థానిక ఎమ్మెల్యే సహకారం తో బిచ్కుంద ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి దిశగా మరో అడుగు ముందుకు పడింది. కళాశాల లో నూతన సూచిక బోర్డు ను ఏర్పాటు చేయగా, కళాశాల ఆవరణలో ఇతర మరమ్మత్తు పనులు కొనసాగుతున్నట్లు కళాశాల కమిటి కార్యదర్శి, బిచ్కుంద మున్సిపల్ కౌన్సిలర్ అసద్ అలీ తెలిపారు. కళాశాల అభివృద్ధి పనుల కోసం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు 43 లక్షలు మంజూరు చేయడంతో కళాశాల మౌలిక సదుపాయాల అభివృద్ధి కి ఊతం లభించింది. ఈ నిధులతో కళాశాల లోని విద్యార్థులకు మెరుగైన విద్య వాతావరణం



కల్పించేందుకు గాను అవసరమైన పనులు చేపడుతున్నట్లు అసద్ అలీ తెలిపారు. కళాశాల అభివృద్ధి కి సహకరించిన ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు కు కళాశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ కళాశాలలో చేపట్టుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు మరింత ఉపయోగపడాలని ఆకాంక్షించారు.కార్యక్రమం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మోహన్ రెడ్డి, లెక్చరర్ శివ, సీనియర్ అసిస్టెంట్ రజాక్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు ఖలీల్ తోపాటు కళాశాల లెక్చరర్లు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు అత్యంత కీలకమైనవి

కేసముద్రం, జూలై 17(ప్రజాజ్యోతి):
కేసముద్రం మండలంలోని మహమూద్ పట్నం గ్రామపంచాయతీ పరిధిలో గల శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో శుక్రవారం విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు మాక్ ఎన్నికలను నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యత, ఎన్నికల నిర్వహణ విధానం, ఓటర్ల బాధ్యతల గురించి విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.మాక్ ఎన్నికల్లో విద్యార్థులు ఓటర్లుగా, పోలింగ్ సిబ్బందిగా, అభ్యర్థులుగా వ్యవహరిస్తూ ఎన్నికల ప్రక్రియను ఉత్సాహంగా నిర్వహించారు. ఓటరు జాబితా పరిశీలన, ఓటు నమోదు, రహస్య బ్యాలెట్ విధానం, ఓట్ల లెక్కింపు వంటి అంశాలను విద్యార్థులు ఆసక్తిగా నేర్చుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం



గౌడ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు అత్యంత కీలకమైనవని, దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తి ఓటుకు ఉందని తెలిపారు. చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, బాధ్యతాయుత పౌరసత్వ భావన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా తెలుసుకోవడం ద్వారా భవిష్యత్తులో చైతన్యవంతమైన ఓటర్లుగా ఎదుగుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్., ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## యూడీఐడీ, సదారం, ఎన్ఎఫ్‌బీఎస్ పథకాలపై అవగాహన సదస్సు

-ఆధార్,మీసేవ కేంద్రాల్లో మెరుగైన సేవలు అందించాలి
-ఈడీఎం ఉదయ్‌కుమార్

సంగారెడ్డి, ప్రజాజ్యోతి జూలై 17:
అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి కలెక్టరేట్‌లో శుక్రవారం ఈడీఎం ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో యూడీఐడీ యూనిక్ డిసెబిలిటీ ఐడీ, సదారం వికలాంగుల వైకల్య నిర్ధారణ వ్యవస్థ, ఎన్ఎఫ్‌బీఎస్ జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై ఆధార్, మీసేవ నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడీఎం ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. యూడీఐడీ కేంద్ర ప్రభుత్వం జారీ చేసే జాతీయ వికలాంగుల గుర్తింపు కార్డని, దీని ద్వారా ప్రభుత్వ శాఖల్లో సులభంగా సేవలు పొందడంతో పాటు సంక్షేమ పథకాలు, విద్యా రాయితీలు, ఉద్యోగ రిజర్వేషన్లు, ప్రయాణ రాయితీలు, పెన్షన్లు తదితర ప్రయోజనాలు పొందవచ్చని వివరించారు. దరఖాస్తు విధానం, అవసరమైన పత్రాలు, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు.

సదారం వ్యవస్థపై సమగ్ర వివరణ
సదారం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వికలాంగుల వైకల్య నిర్ధారణ వ్యవస్థ అని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని మెడికల్ బోర్డు ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి వైకల్య శాతాన్ని నిర్ణయించి అధికారిక ధ్రువీకరణ పత్రం జారీ చేస్తారని చెప్పారు. శారీరక, దృష్టి, వినికిడి, మానసిక, మేధో వైకల్యాలు, ఆటిజం, సెరెబ్రల్ పాల్సీ, బహుళ వైకల్యాలు తదితర గుర్తింపు పొందిన వైకల్యాలకు సదారం వర్తిస్తుందని





తెలిపారు. సమీప మీసేవ కేంద్రంలో నమోదు చేసుకుని సదారం స్లాట్ పొందిన అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ బోర్డు పరీక్షలకు హాజరుకావాలని సూచించారు. వైకల్య శాతం ఆధారంగా ప్రయోజనాలు సదారం మెడికల్ బోర్డు పరీక్షల ఆధారంగా వైకల్య శాతాన్ని నిర్ణయిస్తారని తెలిపారు. 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్నవారిని బెంచ్‌మార్క్ వికలాంగులుగా గుర్తించి యూడీఐడీ కార్డు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు, ప్రయాణ రాయితీలు తదితర ప్రయోజనాలకు అర్హులుగా పరిగణిస్తారని చెప్పారు. 80 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్నవారిని తీవ్ర వైకల్యం (సివియర్ డిసెబిలిటీ)గా గుర్తించి ప్రత్యేక సౌకర్యాలు కల్పించే అవకాశముందని వివరించారు.

ఎన్ఎఫ్‌బీఎస్ పథకంపై అవగాహన
జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ఎఫ్‌బీఎస్) కింద కుటుంబ ప్రధాన పోషకుడు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సులో మరణించినప్పుడు అర్హత కలిగిన పేద కుటుంబాలకు ప్రభుత్వం ఒకేసారి ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు. ఈ పథకం 2017 తర్వాత మరణించిన అర్హులైన కుటుంబ ప్రధాన పోషకులకు వర్తిస్తుందని వివరించారు. అలాగే కుటుంబంలో 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు కూడా అర్హత నిబంధనల మేరకు ప్రయోజనం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

ఆధార్, మీసేవ కేంద్రాల్లో మెరుగైన సేవలు అందించాలి
ఆధార్, మీసేవ నిర్వాహకులు ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలని, యూడీఐడీ, సదారం, ఎన్ఎఫ్‌బీఎస్ వంటి సంక్షేమ పథకాల దరఖాస్తుల విషయంలో ప్రజలకు సరైన మార్గదర్శకత్వం అందించాలని అధికారులు సూచించారు. ఆధార్, మీసేవ కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సదస్సులో పాల్గొన్న ఆధార్, మీసేవ నిర్వాహకులు యూడీఐడీ, సదారం, ఎన్ఎఫ్‌బీఎస్ పథకాలపై తమ సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.
అనంతరం యూడీఐడీ యునిక్ డిజిబిలిటీ ఐడి కరపత్రాలను ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జ్యోతి, టీజీటీఎస్ జిల్లా మేనేజర్ ప్రదీప్ కుమార్, డీపీఎం షావర్ బేగం, ఏపీఎం శైలజ, సీసీ నగేష్, కంప్యూటర్ ఆపరేటర్ ముకేశ్, డేటా ఎంట్రీ ఆపరేటర్ సాయి శ్రేష్ఠ, మణికంఠతో పాటు జిల్లాలోని ఆధార్, మీసేవ కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూత

నేరడిగుంట, మక్తగూడెం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు పాఠశాల బ్యాగుల పంపిణీ

విద్యపై పెట్టుబడే సమాజ భవిష్యత్తుకు పెట్టుబడి: సర్పంచ్ వొగ్గు సాయికిరణ్

అందోల్, (ప్రజాజ్యోతి):
గ్రామీణ విద్యార్థుల విద్యాభ్యాసానికి ప్రోత్సాహం




అందించాలనే సంకల్పంతో నేరడిగుంట, మక్తగూడెం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ వొగ్గు సాయికిరణ్ శుక్రవారం పాఠశాలలో బ్యాగులను పంపిణీ చేశారు. విద్యార్థుల భవిష్యత్తే గ్రామాభివృద్ధికి బలమైన పునాది అనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా సర్పంచ్ వొగ్గు సాయికిరణ్ మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి భారతదేశానికి బంగారు భవిష్యత్తు. ప్రతి చిన్నారి ఆత్మవిశ్వాసంతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. ఆర్థిక ఇబ్బందులు ఏ విద్యార్థి చదువుకు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. విద్యపై పెట్టే ప్రతి పెట్టుబడి సమాజ భవిష్యత్తుపై పెట్టే పెట్టుబడే అని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, భవిష్యత్తులో కూడా విద్యార్థుల సంక్షేమానికి అవసరమైన కార్యక్రమాలు కొనసాగిస్తామని సర్పంచ్ సాయి కిరణ్ హామీ ఇచ్చారు.

విద్యార్థుల్లో ఉత్సాహం
కొత్త పాఠశాల బ్యాగులను అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల ముఖాల్లో కనిపించిన చిరునవ్వులు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో చదువుపై మరింత ఆసక్తిని పెంపొందిస్తాయని ప్రదానోపాధ్యాయులు ప్రతాభారాణి అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొడండ ఈశ్వర్, వార్డు సభ్యులు, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు ప్రతిభారాణి, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ గ్రామపంచాయతీ తరపున ధన్యవాదాలు తెలిపారు.

## ఇద్దరు కూతుళ్లతో సహా యువతి అదృశ్యం.. తండ్రి ఫిర్యాదు.

కల్హేర్, జూలై 17 (ప్రజా జ్యోతి):
సంగారెడ్డి జిల్లాలోని మండల కల్హే ర్ కేంద్రమైన బీబీపేట గ్రామంలో జరిగిన సంఘటన ఇద్దరు చిన్నారులతో కలిసి ఓ యువతి అదృశ్యమైన ఘటన కల్హేర్ మండల పరిధిలో చోటుచేసుకుంది. బాధితురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాడబోయిన అంజయ్య కుమార్తె కయ్యా ముక్తాబాయి (23)కి కొత్తపల్లి గ్రామానికి చెందిన శంకర్‌తో ఏడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి అనూష (4), అమృత (2) అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్యాభర్తల మధ్య తలెత్తిన కుటుంబ కలహాల నేపథ్యంలో ముక్తాబాయి గత 15 రోజులుగా బీబీపేట్ గ్రామంలోని తన తల్లిదండ్రుల వద్ద నివాసం ఉంటోంది. ఈ నెల 13వ తేదీ ఉదయం తన ఇద్దరు కుమార్తెలను వెంట తీసుకుని ఇంటి నుంచి వెళ్లిన ఆమె తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు, తెలిసిన ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదు. దీంతో ఆమె తండ్రి తాడబోయిన



అంజయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి యువతి, ఆమె ఇద్దరు కుమార్తెల ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## డాకూరు గ్రామ బాలికకు గిన్నిస్ వరల్డ్ రికార్డు ఘనత

మార్షల్ ఆర్ట్స్‌లో ప్రతిభ చాటిన మాల్వే విహాన

గ్రాండ్ మాస్టర్ పోచయ్య శిక్షణతో అరుదైన విజయం – గ్రామస్తుల హర్షం

అందోల్, (ప్రజాజ్యోతి):
అందోల్ మండలం డాకూరు గ్రామానికి చెందిన మాల్వే రామేశ్వర్, మాల్వే అశ్విని దంపతుల కుమార్తె మాల్వే విహాన చిన్న వయసులోనే గిన్నిస్ వరల్డ్ రికార్డులో భాగస్వామ్యమై జిల్లా, గ్రామానికి గుర్తింపు తీసుకొచ్చింది.



ప్రస్తుతం సంగారెడ్డిలో నివాసం ఉంటున్న ఈ కుటుంబం తమ కుమార్తెను ది మాస్టర్‌మైండ్స్ ఈ–టెక్నో స్కూల్, సంగారెడ్డిలో 7వ తరగతి చదివిస్తోంది. చిన్నప్పటి నుంచే మార్షల్ ఆర్ట్స్‌పై ఆసక్తి కనబరిచిన విహాన, వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, సంగారెడ్డిలో గ్రాండ్ మాస్టర్ పోచయ్య ఆధ్వర్యంలో కఠిన శిక్షణ పొందింది. ఇటీవల హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన భారీ మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శనలో పాల్గొని, గిన్నిస్ వరల్డ్ రికార్డు నమోదైన కార్యక్రమంలో తన ప్రతిభను చాటింది.
ప్రశంసా పత్రం అందుకున్న విహాన గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధనలో భాగమైనందుకు గుర్తింపుగా సంగారెడ్డిలో వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మాల్వే విహానకు గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అకాడమీ ప్రతినిధులు, శిక్షకులు ఆమెను అభినందించి, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.




డాకూరు గ్రామానికి గర్వకారణం
దాకూరు గ్రామానికి చెందిన ఓ బాలిక గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామం నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం సంతోషకరమని గ్రామ సర్పంచ్ వసంత్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి లు మాల్వే విహాన, ఆమె తల్లిదండ్రులు మాల్వే రామేశ్వర్, అశ్వినిలకు శుభాకాంక్షలు తెలిపారు.
విహాన కృషికి ఫలితం
విద్యతో పాటు క్రీడల్లోనూ సమానంగా రాణిస్తున్న మాల్వే విహాన విజయం వెనుక ఆమె పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహం, గ్రాండ్ మాస్టర్ పోచయ్య అందించిన శిక్షణ కీలక పాత్ర పోషించాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ విజయం మరెందరో విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## ఇంటి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి


నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 17:
ఇంటి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్ వి. ప్రశాంతి అన్నారు. శుక్రవారం వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఫ్రైడే–డ్రైడే కార్యక్రమంలో భాగంగా నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటి చుట్టుపక్కల చెత్తాచెదారం తొలగించి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. నీరు నిల్వ ఉండే కుండీలు, టైర్లు, కూలర్లు, కొబ్బరి చిప్పలు తదితర వస్తువులను తరచూ పరిశీలించి నీరు నిల్వ కాకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే–డ్రైడే కార్యక్రమాన్ని తప్పనిసరిగా పాటించడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టి సీజనల్ వ్యాధులను నివారించవచ్చని ప్రజలకు వివరించారు.మున్సిపాలిటీ చేపడుతున్న పరిశుభ్రత కార్యక్రమాలకు ప్రజలందరూ సహకరించి ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు.




ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య అధికారి శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా, కంది సెంట్రల్ జైలును సందర్శించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా, కంది గ్రామంలోని సెంట్రల్ జైలును జిల్లా పోలీసు ఎస్పీ పరితోష్ పంకజ్ సందర్శించి, జైలు సూపరింటెండెంట్ సంజయ్ రాయ్ తో కలిసి జైలు భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా జైలు ఆవరణ, ప్రధాన ప్రవేశ ద్వారాలు, సీసీ కెమెరాల పనితీరు, భద్రతా సిబ్బంది విధులు తదితర భద్రత అంశాలను పరిశీలించారు.



ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జైలులోని ఖైదీల ప్రవర్తనను నిరంతరం పర్యవేక్షిస్తూ అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిషేధిత, హానికరమైన వస్తువులు జైలు లోపలికి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జైలులో భద్రతను మరింత పటిష్టం చేయడానికి ఆకస్మిక తనిఖీలను తరచూ నిర్వహించాలని, సందర్శకుల తనిఖీలను అత్యంత కట్టుదిట్టంగా చేపట్టి ప్రతి ఒక్కరి వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. జైలు పరిసరాల్లో 24 గంటల పాటు నిరంతర నిఘా కొనసాగిస్తూ సీసీ కెమెరాలు ఎల్లప్పుడూ పనిచేసేలా పర్యవేక్షించాలని, జైలు గోడలు, ప్రవేశ ద్వారాల వద్ద భద్రతను మరింత బలోపేతం చేసి, సెంట్రీ విధులను అప్రమత్తంగా నిర్వహించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు భద్రతా సిబ్బందికి క్రమం తప్పకుండా మాక్ డ్రిల్స్ నిర్వహించాలని, జైలు భద్రతకు సంబంధించిన ప్రతి అంశంలో పోలీసు శాఖ మరియు జైలు శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ విజిటింగ్ లో ఎస్పీ గారి వెంబడి అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి ఐపిఎస్, ఇతర జైలు అదికారులు తదితరులు ఉన్నారు.

## సంగారెడ్డి పట్టణంలో ట్రాఫిక్ సమస్యల నివారణపై పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ శాఖలు, ప్రజాప్రతినిధులతో కో-ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ.

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:
సంగారెడ్డి పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించి ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థను కల్పించేందుకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ పరితోష్ పంకజ్, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సంగారెడ్డి చౌరస్తా నుంచి ఓల్డ్ బస్ స్టాండ్ వరకు, బైపాస్ రోడ్డు, సాయిబాబా కమాన్, కల్వకుంట రోడ్డు, ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలను గుర్తించి, అక్కడ ట్రాఫిక్ సమస్యలకు గల కారణాలను పరిశీలించినట్లు తెలిపారు. ట్రాఫిక్ సమస్యలను శాశ్వతంగా అధిగమించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు చేసి, వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణాలను వెనక్కి తరలించడం లేదా వారికి ప్రత్యామ్నాయ




స్థలాలను కేటాయించడం, ఆటోరిక్షాల పార్కింగ్ కోసం ప్రత్యేక ఆటో స్టాండ్లను ఏర్పాటు చేయడం, అవసరమైన చోట బొల్లార్డ్స్ ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని, అన్నారు. పాదచారులు సురక్షితంగా ఫుట్‌పాత్‌లపై నడిచేలా ఫుట్‌పాత్ ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అలాగే అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి సంగారెడ్డి పట్టణంలోని ట్రాఫిక్ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత, వైస్ చైర్మన్ షైక్ షఫీ, ఆర్డీఓ రాఘవేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎంఆర్ఓ జయరాం, సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, టౌన్, రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్, ఇతర పోలీసు అధికారులు, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వీరన్నపేట అంగన్వాడీలో ఘనంగా గోరింటాకు వేడుకలు

చేర్యాల, జూలై 17(ప్రజాజ్యోతి): చేర్యాల మండలం వీరన్నపేట గ్రామంలోని అంగన్వాడీ రెండవ సెంటర్–2లో ఆషాడ మాసం సందర్భంగా గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు.అంగన్వాడీ టీచర్ తేలు అరుణ



ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆషాడ మాసంలో మహిళలు ఇష్టంగా చేతులకు గోరింటాకు పెట్టుకుంటారని, ఈ సంప్రదాయాన్ని కొనసాగించేందుకు ఈ వేడుకను ఏర్పాటు చేసినట్లు అరుణ తెలిపారు.మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా గోరింటాకు పెట్టుకుని సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,వార్డు మెంబర్లు,ఏఎన్ఎమ్ రిలయన్స్ ఫౌండేషన్ అధ్యక్షురాలు స్వప్న, మహిళలు,అంగన్వాడీ విద్యార్థులు పాల్గొన్నారు.

# చేర్యాలలో బెల్టు షాపులపై నిరసన

– రద్దు చేయాలని కౌన్సిలర్ గీతాంజలి ఆధ్వర్యంలో నిరసన

చేర్యాల, జూలై 17(ప్రజాజ్యోతి): చేర్యాల మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులో బెల్టు షాపులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కౌన్సిలర్ గీతాంజలి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ గీతాంజలి మాట్లాడుతూ బెల్టు షాపుల వల్ల 24 గంటలు విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. వీటి వల్ల యువకులు,పౌరులు మద్యానికి



బానిసలై డబ్బులు పోగొట్టుకుంటూ,ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని,ఇలాంటి పరిస్థితులను అరికట్టాలంటే బెల్టు షాపులను వెంటనే బంద్ చేయాలని డిమాండ్ చేశారు. సుమారు 200 మందితో సంతకాలు సేకరించి అనంతరం వినతి పత్రాన్ని చేర్యాల పట్టణ అబ్కారీ సీఐకి, మున్సిపల్ కమిషనర్‌కు, చేర్యాల పోలీస్ శాఖకు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చెవిటి లింగం,చందా అనిల్ కుమార్, కాటం మహేష్, చిన్న మహేష్, కమలాపురం రాజశేఖర్, ఆకుల అంజయ్య, వలిమే భాను, బుడిగే భాను తదితరులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు బాగు చేయాలని ఎంపీకి వినతి


– 11 వ వార్డు కౌన్సిలర్ ఎం.డి. ఎజాజ్ అహ్మద్

చేర్యాల, జూలై 17(ప్రజాజ్యోతి): చేర్యాల పట్టణంలోని అంగడి బజారు నుండి ఆకునూరు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి దుస్థితిపై 11వ వార్డు కౌన్సిలర్



ఎం.డి.ఎజాజ్ అహ్మద్ ఆందోళన వ్యక్తం చేశారు.గత 20 సంవత్సరాలుగా ఈ రహదారికి ఎలాంటి మరమ్మత్తులు జరగలేదని, వర్షాకాలంలో బురదతో,ఎండా కాలంలో దుమ్ముతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.విద్యార్థులు,రైతులు, ఉద్యోగులు,వృద్ధులు,అత్యవసర సేవ వాహనాలు కూడా ఈ రోడ్డుపై ప్రయాణించడానికి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా శాశ్వత పరిష్కారం లభించలేదన్నారు.ఈ మేరకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేసి,రహదారి అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి నాణ్యమైన రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు.ఈ రోడ్డు బాగుపడితే చేర్యాల పట్టణం,పరిసర గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని ఎజాజ్ అన్నారు.

## జులై 31లోపు రేషన్ కార్డుల ఈ-కేవైసీ పూర్తి చేయాలి



సిద్ధిపేట ,జులై 16,(ప్రజాజ్యోతి): రేషన్ కార్డుదారులందరూ ఈ నెల 31వ తేదీలోపు తప్పనిసరిగా ఈ–కేవైసీ పూర్తి చేసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు నిరంతరాయంగా ఆహార ధాన్యాల పంపిణీ కొనసాగించేందుకు ఈ–కేవైసీ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాల్సి ఉందన్నారు.సిద్దిపేట జిల్లాలో మొత్తం 10,47,075 మంది లబ్ధిదారులు ఉండగా, ఇప్పటివరకు 8,48,446 మంది ఈ–కేవైసీ పూర్తి చేశారని తెలిపారు. దీంతో జిల్లాలో 81.03 శాతం ఈ–కేవైసీ పూర్తయిందన్నారు. కొన్ని రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల్లో ఒకరు లేదా ఇద్దరు మాత్రమే ఈ–కేవైసీ పూర్తి చేసి, మిగిలిన సభ్యులు ఇంకా చేయించుకోలేదని గుర్తించామని చెప్పారు. ఈ–కేవైసీ పూర్తి చేయని కుటుంబ సభ్యుల వివరాలను క్షేత్రస్థాయి సిబ్బందికి అందజేశామని, సంబంధిత అధికారులు, చౌక ధరల దుకాణాల డీలర్లు, ఫీల్డ్ సిబ్బంది ఆయా కుటుంబాలను సంప్రదించి ఈ–కేవైసీ పూర్తి చేయించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఇంకా ఈ–కేవైసీ పూర్తి చేయని రేషన్ కార్డుదారులందరూ తమ సమీప చౌక ధరల దుకాణాన్ని సంప్రదించి వెంటనే ఈ–కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# భారీ ర్యాలీతో రాష్ట్ర నాయకులు మహిపాల్ రెడ్డి..

- గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి నర్సారెడ్డికి వరకు పుట్టింది
- మార్కెట్ కమిటీ లో అవినీతి
- 30 ఏళ్లుగా పని చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలను బెదిరింపులు
- నాచారం లక్ష్మీనరసింహ టెంపుల్ వద్దకు రా నేను వస్తున్నా
- పోలీసులను అడ్డుపెట్టి అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులను
- రాష్ట్ర నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి

మనోహరాబాద్, జూలై 17( ప్రజా జ్యోతి ) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని రాష్ట్ర నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి, తన కార్యకర్తలతో శుక్రవారం బైకులపై ర్యాలీగా వస్తుంటే టోల్ ప్లాజా వద్ద పోలీసుల అడ్డుకొని నాచారం వెళ్లవద్దని తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చిట్కుల మైపాల్ రెడ్డి మాట్లాడుతూ నర్సారెడ్డి జాగ్రత్త నీ స్థాయి విమర్శలు చేసే అంత స్థాయి కాదు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పిసిసి మహేష్ కుమార్ గౌడ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన నర్సారెడ్డి స్థాయి మరిచి మాట్లాడుతున్నాడని మహిపాల్ రెడ్డి విమర్శించారు. మీరు ఎమ్మెల్యే కావటానికి కారణం ఎవరు నీకు తెలియదా అంటూ అనుచిత వ్యాఖ్యలు చేసుడు మానుకొని కాంగ్రెస్ పార్టీ పేరు నిలబెట్టు పెట్టాలని 30 ఏళ్లుగా మేము కాంగ్రెస్ పార్టీలో పని చేస్తుంటే కాంగ్రెస్ పార్టీని అమ్ముడు పెట్టిన నర్సారెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని గాంధీభవన్లో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్కు ఫిర్యాదు చేశామని మహిపాల్ రెడ్డి. గజ్వేల్ నియోజకవర్గం లో ఎక్కడ చూసినా భూకబ్జాలకు పాల్పడుతున్నాడని దందాలు





చేసి కాంగ్రెస్ కార్యకర్తలు బెదిరింపులకు గురి చేస్తూ మార్కెట్ కమిటీ లో అవినీతి చేసిన నర్సారెడ్డిని వెంటనే కాంగ్రెస్ నుంచి భర్త రఫ్ చేయాలని మైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి వెంట గజ్వేల్ నియోజకవర్గం మండలాల నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు నాయకులు సర్పంచులు తరలివచ్చారు. జై కాంగ్రెస్ అంటూ జై మహిపాల్ అన్న అంటూ నినాదాలు చేస్తూ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద కాంగ్రెస్ పండుగ వాతావరణం నెలకొంది.

# చేర్యాల మండలంలో నూతన భవనాల ప్రారంభోత్సవం

– నూతన భవనాలను ప్రారంభించిన ఎంపీ,ఎమ్మెల్యే,కలెక్టర్

చేర్యాల, జూలై 17(ప్రజాజ్యోతి): చేర్యాల మండల పరిధిలోని ఆరు గ్రామాల్లోని స్వయం సహాయక బృందాలు,విలేజ్ ఆర్గనైజేషన్ నూతన



భవనాలను,రెండు గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీ భవనాలను భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,సిద్దిపేట జిల్లా



కలెక్టర్ కె. హైమావతి శుక్రవారం ప్రారంభించారు.పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల నూతన భవనంతో పాటు, మండలంలోని ఆకునూరు, రాంపూర్, శభాష్ గూడెం, నాగపూరి, పెద్దరాజుపేట, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో స్వయం సహాయక బృందాలు,వివో ఆర్గనైజేషన్ నూతన భవనాలను ప్రారంభించారు.అదేవిధంగా గుర్జకుంట,చుంచనకోట గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీ భవనాలను కూడా ప్రారంభించారు.అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతకు స్వయం



సహాయక బృందాలు బలమైన వేదికగా నిలుస్తున్నాయన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని కుటుంబాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.వివో భవనాల ద్వారా మహిళా సంఘాల కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా సాగడంతో పాటు సమావేశాలు,శిక్షణ కార్యక్రమాలు,పొదుపు,రుణాల నిర్వహణకు మెరుగైన వసతులు ఎంతో తోడ్పడతాయన్నారు. మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సదానందం,అడిషనల్ డీఆర్డీఏ సుధీర్ బాబు, ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామాల మహిళా సమాఖ్య సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

గజ్వేల్ ఏసిపి నరసింహులు

కొండపాక, జూలై 17: (ప్రజా జ్యోతి): వనమహోత్సవం–2026 కార్యక్రమంలో భాగంగా కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలోని పోలీస్ క్వార్టర్స్ ముందు శుక్రవారం 30 పండ్ల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసీపీ, తోగుట సీఐ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ఎంతో ముఖ్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో తొగుట సిఐ లతీఫ్ ,కుకునూరుపల్లి ఎస్సై బాలకృష్ణ, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొని పండ్ల మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు.



# మాటిండ్ల రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

సిద్ధిపేట రూరల్,జులై 16,(ప్రజాజ్యోతి): నారాయణరావుపేట మండలం మాటిండ్ల గ్రామ రైతులు




ఎదుర్కొంటున్న వ్యవసాయ సమస్యలను పరిష్కరించాలని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పూజల హరికృష్ణను శుక్రవారం కోరారు.సిద్ధిపేటలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో పూజల హరికృష్ణను కలిసిన రైతులు, సాగునీటి కొరత కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. తమ వ్యవసాయ భూములకు నీరు అందేలా వెంటనే సాగునీటి కాలువలను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో పండిస్తున్న వరి ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేసేందుకు ప్రభుత్వ గోదాం ఏర్పాటు చేయాలని కోరారు.రైతుల సమస్యలను పూర్తిగా విన్న పూజల హరికృష్ణ, ఈ అంశాలను సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను కోరనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి చింతల రాజ్‌వీర్, బుగ్గ రాజేశ్వర గుడి చైర్మన్ బాగన్నగారి కరుణాకర్, ఏఎంసీ డైరెక్టర్ రాగుల అశోక్, మాటిండ్ల ఉపసర్పంచ్ దొందడి పరశురాములు, మండల మైనారిటీ అధ్యక్షుడు ఎండీ ఇబ్రహీం, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు దాసరి ఉమ, జక్కాపూర్ గ్రామ అధ్యక్షుడు మాట్ల రాజుతో పాటు పలువురు రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# టీబీ రోగులకు పోషకాహార ఫుడ్ బాస్కెట్ల పంపిణీ

కొండపాక, జూలై 17: (ప్రజా జ్యోతి): కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో టీబీ వ్యాధితో బాధపడుతున్న రోగులకు పోషకాహార ఫుడ్ బాస్కెట్లను



శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ధనరాజ్ ముఖ్య అతిథిగా హాజరై టీబీ రోగులకు ఫుడ్ బాస్కెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీబీ వ్యాధి చికిత్సతో పాటు సమతుల్యమైన పోషకాహారం తీసుకోవడం ద్వారా త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం టీబీ నిర్మూలన లక్ష్యంగా పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా టీబీ ప్రోగ్రామ్ అధికారులు డా. నిర్మల, డా. వినోద్, కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. శ్రీధర్, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, టీబీ సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరు సుభిక్షంగా ఉండాలి

ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి

సిద్దిపేట అర్బన్, జూలై 17 (ప్రజాజ్యోతి): శ్రీ స్వయంభు ముత్యాల పోచమ్మ అమ్మవారి అనుగ్రహంతో సిద్దిపేట నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో జీవించాలని ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి





అన్నారు. సిద్దిపేట అర్బన్ పరిధి రంగదాంపల్లి శ్రీ స్వయంభూ ముత్యాల పోచమ్మ ఆలయం 10వ వార్షికోత్సవ మహోత్సవాలు భక్తుల కోలాహలం మధ్య ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు , వి.ఆర్.ఆర్. టీం సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భౌతిక శాస్త్ర బోధన పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

సిద్ధిపేట ,జులై 16,(ప్రజాజ్యోతి): సిద్దిపేట జిల్లాలోని తెలంగాణ మైనారిటీస్ గురుకుల విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న పీజీటీ భౌతిక శాస్త్ర బోధనా పోస్టును అవుట్‌సోర్సింగ్ విధానంలో భర్తీ చేయనున్నట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి డి. నాగార్జమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోస్టుకు అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు తమ తాజా రెజ్యూమ్‌తో పాటు విద్యార్హతలు, అనుభవ ధ్రువపత్రాలు, ఇతర అవసరమైన పత్రాల ప్రతులను జూలై 20 నుంచి 23 వరకు జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.దరఖాస్తుల పరిశీలన అనంతరం అర్హులైన అభ్యర్థులకు డెమో, ఇంటర్వ్యూ, సర్టిఫికెట్ల ధృవీకరణ కార్యక్రమాన్ని జూలై 24న సిద్దిపేటలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల నిర్వహించనున్నట్లు తెలిపారు.అవుట్‌సోర్సింగ్ విధానంలో జరిగే ఈ నియామకానికి అర్హతలు కలిగిన మహిళా అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి డి. నాగార్జమ్మ విజ్ఞప్తి చేశారు.



## ర్యాండమైజేషన్ విధానంలోను 80 శాతం అనర్హులకే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు

- నిజమైన పేదలకు అందించాలి బిజెపి డిమాండ్



**తాండూరు జులై 17 ప్రజా జ్యోతి :** తాండూరు మున్సిపల్ కమిషనర్ కు మెమోరాండం ఇవ్వడం జరిగిందని తాండూరు బిజెపి ఫ్లోర్ లీడర్ 28వ వార్డ్ కౌన్సిలర్ నాగారం మల్లేశం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా పంపిణి చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో అత్యధిక శాతం అనార్హులకే వచ్చాయని గుర్తు చేశారు. అధికారులు నేరుగా లబ్ధిదారుల ఎంపిక విషయంలో వారి స్థితిగతులపై పారదర్శకంగా (ఎంక్వయిరీ) చేసి అర్హత ఉన్న పేద కుటుంబాల గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ర్యాండమైజేషన్ విధానం లో ను పేదలకు అన్యాయం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్లు అంతారం కిరణ్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షుడు దోమ కృష్ణ, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బండారు శ్రీకాంత్, పట్టణ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు షాబుద్దీన్, పట్టణ కమిటీ సభ్యులు బిచ్చప్ప, చందు, బబ్లు, తదితరులు ఉన్నారు.

## నేడు పరిగిలో రూ.185 కోట్ల రోడ్ల పనులకు శంకుస్థాపన

- రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాక
- సుల్తాన్‌పూర్ గేట్ నుంచి ఏబీఎస్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ



**పరిగి, జూలై 17 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలో నేడు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొననున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సుమారు రూ.185 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రోడ్ల అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమం మధ్యాహ్నం 12 గంటలకు సుల్తాన్‌పూర్ గేట్ వద్ద ప్రారంభం కానుండగా, అనంతరం సుల్తాన్‌పూర్ గేట్ నుంచి ఏబీఎస్ ఫంక్షన్ హాల్ వరకు భారీ కార్లు, బైకులతో ర్యాలీ నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో పరిగి నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (ఎస్ఐఆర్) డా. టి. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా, డబుల్ రోడ్లను నాలుగు లైన్ల రోడ్లుగా విస్తరిస్తూ పరిగి ప్రాంత సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ డిక్లరేషన్ల వైఫల్యాలను ఎండగడుదాం

- యువ సంగ్రామ సదస్సు విజయవంతం చేయాలి
- బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు కడల శ్రీశైలం



**కొత్తూర్ జులై 17 (ప్రజాజ్యోతి) :** యూత్ డిక్లరేషన్ పేరిట యువత, నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం భారీ మోసం చేసిందని బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు కడల శ్రీశైలం మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన డిక్లరేషన్లలోని హామీల వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు బీఆర్ఎస్ వరుసగా సభలు నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ నెల 18న సరూర్‌నగర్ స్టేడియంలో యువత, విద్యార్థులతో భారీ యువజన సదస్సు నిర్వహించనున్నట్టు కేటీఆర్ ప్రకటించారు. తద్వారా కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ వైఫల్యాలను ప్రజల ముందుంచనున్నట్టు ఆయన పేర్కొన్నారు. యువ సంగ్రామ సదస్సు కార్యక్రమంలో ప్రతి ఒక్క బిఆర్ఎస్ కార్యకర్త పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరైతుకు అన్యాయం జరగదు

- ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తాం
- బహదూర్ గూడ భూముల మేలిక సబితా రెడ్డి పుణ్యమే
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జల్లపల్లి నరేందర్



**రాజేంద్రనగర్, జూలై 17 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జల్లపల్లి నరేందర్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్ గూడ గ్రామానికి సంబంధించిన భూముల వ్యవహారంపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణలకు ఖండిస్తూ శుక్రవారం శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,నర్కుడ సర్పంచ్ శేఖర్ యాదవ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచ్లతో కలిసి మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జలపల్లి నరేందర్. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటేనే పేదలు రైతుల పక్షపాతి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతుకు ఏ ఒక్క పేద వాడి కూడా అన్యాయం జరగదని గుర్తు చేశారు. గత 70 ఏళ్లుగా ప్రతి పేదవాడికి ఉచితంగా భూములు పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇల్లు కట్టించిన అది కాంగ్రెస్ పార్టీ పుణ్యమే అన్నారు. బహుదూర్ గూడ భూముల వ్యవహారం వేదిక మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా చేసిన సబితా ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లి అక్కడ కూడా మంత్రిగా పనిచేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలోనే బహదూర్ గూడ భూములను నిషేధిత జాబితాలో పెట్టారని గుర్తు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు బదులు కూడా రైతులను ప్రజలను పట్టించుకోని సబితా ఇంద్రారెడ్డి ఇప్పుడు అధికారం పోయాక తన కుమారుడిని పంపి రైతులకు న్యాయం చేస్తానని చెప్పడం దయ్యాలు వేదాలు వెల్లించినట్లే అన్నారు. బహదూర్ గూడ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చలు జరుపుతున్నారన్నారు. ఇప్పటికే బహుదూర్గుడాలో ఉన్న రైతుకు ఎకరానికి 500 గజాల ఇండ్ల స్థలాలు ప్రభుత్వం ప్రకటిస్తే, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో 600 గజాల స్థలం ఇచ్చేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులను రెచ్చగొట్టి పబ్బం కడుక్కోవాలని చూస్తున్నారు తప్ప రైతులకు న్యాయం చేయాలని ఎప్పుడూ చూడలేదన్నారు. బహదూర్గుడాలో బుల్లెట్ ట్రైన్ హబ్, ఆర్టీసీ బస్ టర్మినల్, మెట్రో రైల్ లాంటి పెద్ద ప్రాజెక్టులు వస్తుంటే బిఆర్ఎస్ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ ప్రాజెక్టు రావడం వల్ల రైతులకు ఎంతో మేలు జరగడమే కాకుండా స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తున్నాయి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులకు అండగా ఉంటాం ఎవరు ఉదయిర్యపడుద్దన్నారు. చెప్పుడు మాటలు నమ్మొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, సర్పంచులు కోటేశ్వర్ గౌడ్, బిక్షపతి, రవి నాయక్,ఎలుగని ప్రభాకర్ గౌడ్, రవీందర్ నాయక్,నాయకులు రమేష్ యాదవ్,నీరటి శేఖర్, శ్రీనివాస్, గుంటి ప్రవీణ్, మల్లికార్జున్, ఆంజనేయులు, దేవేందర్, కృష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మురికి కూపాలుగా మారిన ఎస్సీ కాలనీ

- రాత్రికి దోమల మోత, పగటికి ఈగల మోత - ఇండ్ల మధ్యన సంచరిస్తున్న పందులు
- భరించలేకపోతున్నామని కాలనీవాసుల మొర - పట్టించుకోని పాలకులు, అధికారులు





**తాండూరు, జులై 17, ప్రజా జ్యోతి :** తాండూరు మండలం జినుగుర్తి గ్రామంలోని ఎస్సీ కాలనీ దుస్థితి దారుణంగా మారింది. ప్రత్యేక అధికారుల పాలన అనంతరం కొలువుతీరిన సర్పంచులు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నారనే సంకేతాలు వినిపిస్తున్నాయి. ఎస్సీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో మురుగు నీటి కాలువలో చెత్తాచెదారంతో నిండి పోయి అధ్వానంగా మారిందని స్థానికులు చెప్తున్నారు. నూతనంగా నిర్మించాల్సిన డ్రైనేజీ కాలువ నిర్మించకపోవడంతో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. దీంతో నివాసాల నుండి వెలువడిన వ్యర్థపు నీరుకు డ్రైనేజ్ వ్యవస్థ సరిగ లేకపోవడంతో మురికి నీరు అంతా రోడ్లపైకి వచ్చి నిలుస్తుంది. రోడ్లపైకి వచ్చే ప్రజలు నడవలేని స్థితిలో డ్రైనేజీ నుండి వెలువడుతున్న మురుగునీరు రోడ్డు పై పా రుతున్న దృశ్యం కనిపిస్తుంది. రాత్రి పూట అలసిపోయి నిద్రిద్దాం అన్న దోమల బెడదతో నిద్ర లేమితో బాధపడుతున్నట్లు స్థానికులు చెప్తున్నారు. ఇలాగే ఉంటే మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల ప్రభావం పొంచి ఉందనే భయం వెంటాడుతున్నట్లు చెప్పారు. పగలు ఈగల మోత పందుల సంచారం తో వెలువడుతున్న దుర్వాసనతో ఉండలేకపోతున్నారు ప్రజలు. ఇట్టి విషయం పై కాలనీవాసులు చాలాసార్లు అధికారులకు, పాలకులకు విన్నవించిన ఎటువంటి చర్యలు లేవని వాపోతున్నారు. మేము మనుషులమే కదా" అంటూ ఎస్సీ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎప్పటికప్పుడు పారిశుధ్య వ్యవస్థను మెరుగుపరచడం కోసం కార్మికులను పంపి, డ్రైనేజీ వ్యవస్థను శుభ్రం చేయించి, దోమల మందు పిచికారీ చేయించాలని వారు కోరుతున్నారు.

# అంగన్‌వాడీ సేవల్లో నాణ్యతకు ప్రాధాన్యం




- దుర్గం చెరువు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రత్యేకంగా సందర్శించిన స్పెషల్ అధికారి అభిషేక్ తివారి

**మోమిన్‌పేట్ జూలై 17 (ప్రజా జ్యోతి) :** మోమిన్‌పేట్ మండలం దుర్గం చెరువు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని స్పెషల్ అధికారి అభిషేక్ తివారి గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్ చిన్నపిల్లలకు ఎలాంటిఇబ్బందులు రాకుండా పిల్లల పట్ల ప్రత్యేకంగా సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న సేవలు, పోషకాహార పంపిణీ, హాజరు నమోదు, నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడిన ఆయన, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హ లబ్ధిదారునికి సమర్థవంతంగా చేరేలా చూడాలని సూచించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు కేంద్రంలో ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా విధులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. కేంద్రంలో పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, పోషకాహార నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పుష్పలత, సూపర్వైజర్ వైష్ణవి, అంగన్‌వాడీ టీచర్ మంగమ్మ, అంగన్‌వాడీ టీచర్ రాములమ్మ, లక్ష్మి, అనసూయ సెంటర్ హెల్పర్ తదితరులు పాల్గొన్నారు. అధికారులు చేసిన సూచనలను పాటిస్తూ కేంద్రాన్ని ఆదర్శవంతంగా నిర్వహిస్తామని సిబ్బంది తెలిపారు.

# దర్గా బచావో - డంపింగ్ యార్డ్ హటావో

- సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ఉద్యమంలో కీలక మలుపు.. - జహంగీర్ పీర్ దర్గాను కాపాడాలని మైనార్టీల ఆందోళన
- రేపు రంగారెడ్డి కలెక్టరేట్‌కు భారీ ర్యాలీ.. - కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత - సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ఉద్యమంలో కొత్త మలుపు
- "దర్గా బచావో " నినాదంతో మైనార్టీల పోరాటం - జహంగీర్ పీర్ దర్గాకు ముప్పు వాటిల్లనివ్వమన్న నాయకులు
- లక్షలాది మంది భక్తుల మనోభావాలను గౌరవించాలి - ఎల్లారం శేఖర్ రెడ్డి నేతృత్వంలో ఉద్యమానికి వేగం
- ఎల్లారం శేఖర్ రెడ్డితో భేటీ అయిన ఎండి ఖాదర్ గోరి - ఉద్యమానికి కృష్ణ మహేష్ ప్రజాసేన సంపూర్ణ మద్దతు





**కొత్తూర్ జులై 17 (ప్రజా జ్యోతి) :** కొత్తూరు మండలం సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ వ్యవహారం రోజురోజుకు కొత్త మలుపులు తిరుగుతోంది. ఇప్పటికే రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు, ప్రజా సంఘాలు ఉద్యమంలో భాగమవుతుండగా, ఇప్పుడు జహంగీర్ పీర్ దర్గా పరిరక్షణ పేరుతో మైనార్టీ వర్గాలు కూడా ఉద్యమంలోకి దిగుతున్నాయి. "దర్గా బచావో -- డంపింగ్ యార్డ్ హటావో" నినాదంతో పెద్ద ఎత్తున పోరాటాన్ని చేపట్టనున్నట్లు నాయకులు ప్రకటించారు.

సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట నాయకుడు, కొత్తూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆగిరి రవికుమార్ గుప్తా, యువ నాయకుడు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని నిర్ణయించారు. డంపింగ్ యార్డ్ ప్రతిపాదనతో జహంగీర్ పీర్ దర్గా పరిసర ప్రాంతాల ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నందున అన్ని వర్గాలను ఏకం చేసి ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ ఉద్యమానికి కృష్ణ మహేష్ ప్రజాసేన ఆల్ ఇండియా అధ్యక్షుడు ఎండి ఖాదర్ గోరి మద్దతు ప్రకటించారు. మైనార్టీ నాయకుడిగా, ప్రజాసేన అధ్యక్షుడిగా జహంగీర్ పీర్ దర్గా పరిరక్షణ కోసం జరుగుతున్న ఉద్యమానికి సంపూర్ణ సంఘీభావం తెలుపుతూ తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎల్లారం శేఖర్ రెడ్డి, ఆగిరి రవికుమార్ గుప్తాలను కలిసి తన మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఎండి ఖాదర్ గోరి మాట్లాడుతూ, దేశ నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు దర్శించుకునే హజ్రత్ జహంగీర్ పీర్ బాబా దర్గా సమీపంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాధాన్యం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. దర్గా పరిసర ప్రాంతం పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజల మనోభావాలను, ముఖ్యంగా మైనార్టీ భక్తుల భావాలను గౌరవిస్తూ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ అంశంపై ప్రత్యేకంగా స్పందించి, మైనార్టీల ఆందోళనలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎండి ఖాదర్ గోరి విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎల్లారం శేఖర్ రెడ్డి ప్రకటించారు. జహంగీర్ పీర్ దర్గా నుంచి వేలాది మంది భక్తులు, దర్గా ప్రాంత ప్రజలు, పరిసర గ్రామాల ప్రజలతో కలిసి కలెక్టరేట్‌కు చేరుకుని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఇనుముల నర్వ ప్రాంతంలో ఎండి ఖాదర్ గోరి, కొత్తపేట ఉస్మాన్, అక్రమ్ తదితర నాయకులతో సమావేశమై ఉద్యమ కార్యాచరణపై చర్చించారు. మైనార్టీ వర్గాల తరఫున సంపూర్ణ మద్దతు అందిస్తామని, దర్గా పరిరక్షణ కోసం అన్ని విధాలుగా సహకరిస్తామని వారు హామీ ఇచ్చారు. సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమం ఇప్పుడు రైతులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలను దాటి ఆధ్యాత్మిక క్షేత్రాల పరిరక్షణ అంశంగా మారుతుండటంతో ఈ ఉద్యమం మరింత విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# సులోచనమ్మ.. ప్రజలకు మీరు అందించిన సేవలు మరువలేమమ్మ




- ఏఎన్ఎం సులోచన సేవలు అమోఘం
- కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్
- బదిలీపై వెళ్లిన ఏఎన్ఎం సులోచనకు ఘన సత్కారం

**కొత్తూర్ జులై 17 (ప్రజాజ్యోతి) :** విధినిర్వహణలో ఆరోగ్య ఉప కేంద్రం లో వచ్చిన ప్రజలకు, వైద్య పరంగా వచ్చిన రోగులకు మీరు అందించిన సేవలు ఎప్పటికి మరిచిపోలేనివని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు జండగూడెం సుదర్శన్ గౌడ్ పేర్కొన్నారు. కొత్తూరు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఏఎన్ఎంగా 16 సంవత్సరాలు విశిష్ట సేవలు అందించిన సులోచన సరూర్ నగర్ ఆరోగ్య కేంద్రానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు ఆమెను ఘనంగా సత్కారం చేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ.. కొత్తూరు పట్టణవాసుల ఆరోగ్య సంరక్షణకు ఆమె నిరంతరంగా చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలు,చిన్నారులకు ఏఎన్ఎం మెరుగైన సేవలు అందించినట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఏఎన్ఎం సులోచన సేవలు అమోఘం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, కర్రోళ్ల లక్ష్మయ్య, చిలకమర్తి నరసింహ, అంగన్వాడి టీచర్ ఇందిర, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పరిమితికి మించి ఎర్రమట్టి తరలింపు

- అత్యధిక లోడుతో సిమెంట్ కంపెనీలకు భారీ వాహనాలు
- రోడ్లు ధ్వంసం, ప్రమాదాల భయం



**తాండూరు, జులై 17 ప్రజాజ్యోతి :** తాండూరు మండలం జిన్గుర్తి ప్రధాన రోడ్డుపై పరిమితికి మించి(50 టన్నుల మేరకు) ఎర్రమట్టిని లోడ్ చేసి సిమెంట్ కంపెనీలకు భారీ టిప్పర్ల ద్వారా యథేచ్ఛగా తరలిస్తున్నారు.

గరిష్ట సామర్థ్యానికి మించి ఎర్రమట్టితో రోడ్లపై దూసుకుపోతున్నాయి. పైన గ్రీన్ పరదా కట్టినా కూడా ఎర్ర మట్టి గాలిలో నిండిపోతుంది. కర్ణాటక సరిహద్దు ప్రాంతంలోని సిమెంట్ కంపెనీలకు ఎర్రమట్టి టిప్పర్లు ఓవర్ లోడ్ వల్ల రోడ్లు గుంతలమయంగా మారుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అతివేగంతో వెళ్లడం వల్ల పిల్లలు, ద్విచక్ర వాహనదారులు భయపడుతున్నారు. ఆర్టీఏ(రవాణా శాఖ) అనుమతి లేకుండా పరిమితికి మించి సుమారు 50టన్నుల కంటే ఎక్కువగా తీసుకెళుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో సిమెంట్ కంపెనీలకు చెందిన వాహనాలు రోజుకు వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నాయి. వెంటనే తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## 15 ఏళ్లగా కాంగ్రెస్ జెండా మోసం

- ఏఎంసీ వైస్ చైర్మన్ బీసీకి ఇవ్వాలి
- బద్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరేందర్



**బషీరాబాద్ జులై 17 ప్రజా జ్యోతి :** తాను గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ పార్టీ జెండా మోస్తున్నానని పార్టీ బలోపేతానికి కృషిచేసిన అని బద్లపూర్ గ్రామానికి చెందిన నరేందర్ తెలిపారు. 2013కాశీం పూర్ గ్రామ పంచాయతీ సర్పంచిగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా మాఅమ్మ గెలుపొందడం జరిగింది. ప్రజా ఆదరణతో ప్రజాసేవ కొనసాగిస్తున్నానన్నారు నీపారుదల సంఘంలో మూడుసార్లు వైస్ చైర్మన్, 2006 ఒక్కసారి అధ్యక్షుడిగా ఎన్నికై రైతులకు సేవలు అందించినట్లు పేర్కొన్నారు. 2023 శాసనసభ ఎన్నికల్లో బుయ్యాన్ని మనోహర్ రెడ్డి, విజయానికి పార్టీ తరఫున కష్టపడి పని చేశామని పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు సముచిత గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. బషీరాబాద్ ఏఎంసీ చైర్మన్ పదవి ఏసి రిజల్ట్ కావడంతో ఏఎంసి వైస్ చైర్మన్ , సొసైటీ వైస్ చైర్మన్ పదవిని బీసీ వర్గానికి చెందిన తన కేటాయించాలని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డినివిజ్ఞప్తి చేశారు. పార్టీ కోసం ఎన్నో ఏళ్లగా సేవలందిస్తున్న నాయకులు కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పించాలని నరేందర్ కోరారు.

## మూసాపేట డిప్యూటీ కమిషనర్‌కు ఘన సన్మానం.. సేవలకు ప్రశంసల జల్లు!

- తెలంగాణ రాష్ట్ర ఓసి సంఘం ప్రధాన కార్యదర్శి వై. భాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారం



**కూకట్ పల్లి, జూలై 17 (ప్రజా జ్యోతి) :** మూసాపేట సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ఓసి సంఘం ప్రధాన కార్యదర్శి వై. భాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రజలకు పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలందిస్తూ మున్సిపల్ పరిపాలనలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వై. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిబద్ధతతో పనిచేస్తే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందన్నారు. డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ మున్సిపల్ సేవలను మెరుగుపరిచేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సహకారంతో నగరాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా మరింత సమర్థవంతంగా సేవలందిస్తామని తెలిపారు. ఈ మర్యాదపూర్వక భేటీ ఆత్మీయ వాతావరణంలో సాగగా, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో పలువురు ఓసి సంఘం నాయకులు, మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాదాద్రి ప్రైవేటీకరణపై విద్యుత్ ఉద్యోగుల నిరసన

కొడిమ్యాల, జూలై 17 (ప్రజాజ్యోతి): యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లోని కోల్, యాష్ హ్యాండ్లింగ్ విభాగాల నిర్వహణను ప్రైవేటుపరం చేస్తూ ప్రభుత్వం టెండర్లు పిలవడాన్ని నిరసిస్తూ టీజీపీఈజేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని టీజీఎన్‌పీడీసీఎల్ సెక్షన్ కార్యాలయం ఆవరణలో విద్యుత్ ఉద్యోగులు శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి ఆందోళన చేపట్టారు.




ఈ సందర్భంగా టీజీపీఈజేఏసీ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థలను ప్రైవేటుపరం చేయడం వల్ల ప్రజా ప్రయోజనాలతో పాటు ఉద్యోగుల హక్కులు, సంస్థల మనుగడకు ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌లోని కోల్, యాష్ హ్యాండ్లింగ్ విభాగాల ప్రైవేటీకరణకు సంబంధించిన టెండర్లను వెంటనే రద్దు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసనలో ఇన్‌చార్జి ఏఈ భాస్కర్, జనరల్ సెక్రెటరీ ఎస్ఎల్ఐ రాంజీ నాయక్,రమేష్‌బాబు,రాజమల్లు, ఎల్ఐలు కొమురయ్య,లక్ష్మీనారాయణ, ఎల్ఎం శంకర్, జేఎల్ఎం మనోజ్, మధుకర్‌తో పాటు విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మారేడుపల్లి లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం,

ఎండపల్లి జులై 17,ప్రజా జ్యోతి జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని మారేడు పల్లి గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను సంక్షేమ శాఖ



మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామ సర్పంచ్ బాలసాని శారద మల్లేశం గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి మహిళా సంఘ భవనం, సిసి రోడ్డు, డ్రైనేజీ, పలు అభివృద్ధి పనుల నిమిత్తం మా గ్రామానికి నిధులు మంజూరు చేసినందుకు గాను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు గ్రామ సర్పంచ్ బాలసాని శారద మల్లేశం,పాలక వర్గం సభ్యులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు, కార్యక్రమంలో సర్పంచ్ బాలసాని శారద మల్లేశం , గ్రామ పంచాయతీ కార్యదర్శి మహ్మద్ అఫిజ్,ఉప సర్పంచ్ చీమల శ్రీనివాస్,వార్డ్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వర్షాల కోసం కప్పతల్లి ఆట

కొడిమ్యాల, జూలై 17,(ప్రజాజ్యోతి): మండలంలోని గౌరాపూర్ గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ రైతులు, యువకులు శుక్రవారం సంప్రదాయ కప్పతల్లి ఆటలు నిర్వహించారు. కప్పను బట్టలో వేలాడదీసి



గ్రామ వీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లగా, గ్రామస్తులు ప్రతి ఇంటి వద్ద కప్పతల్లిపై నీళ్లు పోసి వరుణదేవుడిని ప్రార్థించారు. అనంతరం వరద పాశం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బండ శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు ఎడెల్లి చిరంజీవి, కాసాని లక్ష్మణ్, బొడ్డు రమేష్, కాసాని తిరుపతి, కాసాని గంగాధర్, కాసాని లచ్చయ్య, కాసాని హనుమంతు, వేముల శ్రీనివాస్‌తో పాటు రైతులు, యువకులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారానికే భూ రీ సర్వే

ఎండపల్లి, జులై 17, ప్రజా జ్యోతి దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారానికి భూ రీ సర్వే ఉపయోగపడుతుందని మండల తహశీల్దార్ఎడ్ల అనిల్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని పడకల్ గ్రామంలో భూ రీ ,సర్వే కార్యక్రమంపై శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సదస్సుకు మండల తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ హాజరై మాట్లాడారు భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా పెండింగ్‌లో ఉన్న దీర్ఘకాలిక భూ సమస్యలను, పరిష్కరించే దిశగా, భూ రికార్డులను ఆధునికికరించి ,



డిజిటల్ రూపంలో అందుబాటులోకి తీసుకురావడానికి, రీ సర్వే ఉపయోగపడుతుందని,ప్రభుత్వ భూములతో పాటు పట్టా భూములు గ్రామ పరిధిలోని అన్ని భూములను సమగ్రంగా సర్వే చేపడతామని ఈ ప్రక్రియతో భూముల సరిహద్దులు స్పష్టంగా నమోదై భవిష్యత్తులో భూ వివాదాలు తగ్గుతాయని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అన్వేష్ ,రెవెన్యూ సిబ్బంది , గ్రామ సర్పంచ్ బెడ్డల ప్రవీణ్,పంచాయతీ కార్యదర్శి విజయ్, వ్యవసాయ విస్తరణ అధికారిని మౌనిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్‌లోపు తొలి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

కరీంనగర్ బ్యూరో,జూలై 17( ప్రజాజ్యోతి ) ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో కరీంనగర్ జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. తొలి విడత కింద మంజూరైన ఇళ్ల నిర్మాణాలను సెప్టెంబర్‌లోపు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, పెద్ద ఎత్తున గృహప్రవేశాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎంపీడీవోలు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో తొలి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి, రెండో విడతలో అర్హులైన లబ్ధిదారుల ఎంపికపై జిల్లా కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మాణ పనుల పురోగతి, బిల్లుల చెల్లింపులు, గృహప్రవేశాల నిర్వహణలో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలోనే ఉత్తమ జిల్లాగా నిలిచేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మొదటి విడత ఇందిరమ్మ ఇల్లు సత్వరమే పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రెండో విడతలో నిజమైన అర్హులైన పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రభుత్వ సంకల్పానికి ప్రతీక అని కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రతి అర్హుడైన పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ లక్ష్య సాధనలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల




అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జెడ్పి డిప్యూటీ సీఈవో పవన్ కుమార్ గృహ నిర్మాణ శాఖ పిడి గంగారాం ఎంపీడీవోలు, గృహ నిర్మాణ శాఖ ఏఈలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నీట్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల సత్తా

## ఉత్తర తెలంగాణలో మరోసారి విజయదుందుభి

కరీంనగర్, జూలై 17 (ప్రజాజ్యోతి) నీట్–యూజీ 2026 ఫలితాల్లో కరీంనగర్ శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. శుక్రవారం విడుదలైన ఫలితాల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర వైద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన నీట్ పరీక్షలో కళాశాల విద్యార్థులు విశేష మార్కులు సాధించి ఉత్తర తెలంగాణలో శ్రీ చైతన్య విజయపతాకాన్ని ఎగురవేశారు.720 మార్కులకు గాను బి. విశ్వజీత్ రెడ్డి 575 మార్కులతో కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచారు. జి. అర్చన 492, షేక్ హుస్సేన్ 468, ఎం. సాయి సాత్విక్ 450, ఈ. అఖిల్ 448, ఎన్. భార్గవి 439, ఎస్. స్ఫూర్తి శ్రీ 436, మహేశ్వరి 436, ఎం. సాత్విక 425, సీహెచ్. శ్రీషా 425, పి. శిరీష 424, ఎన్. హారిక 410 మార్కులు సాధించారు.ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ఎం. రమేష్ రెడ్డి మాట్లాడుతూ, నిరంతర కృషి,




పటిష్ట ప్రణాళిక, అధ్యాపకుల సమర్థ మార్గనిర్దేశం వల్లే ఈ ఘన విజయాలు సాధ్యమయ్యాయని అన్నారు. వివిధ కేటగిరీల్లో మరెందరో విద్యార్థులు మెడికల్ సీట్లు సాధించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కళాశాల స్థాపించిన నాటి నుంచి ప్రతి ముగ్గురిలో ఇద్దరిని వైద్యులుగా తీర్చిదిద్దుతూ విద్యారంగంలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నామని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్, ఎంసెట్, ఐఐటీ–జేఈఈ, నీట్ తదితర పోటీ పరీక్షల్లో ప్రతి ఏడాది తమ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ ఉత్తర తెలంగాణలో శ్రీ చైతన్యను అగ్రస్థానంలో నిలబెడుతున్నారని చెప్పారు.నీట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన ఆయన, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, ఏజీఎం శ్రీనివాస్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పోతుగల్‌లో ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ – లబ్ధిదారుల స్థలాల్లో భూమి పూజ

ముస్తాబాద్, జూలై 17 ( ప్రజా జ్యోతి ): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు గృహ నిర్మాణ అనుమతి ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా సర్పంచ్ యాదమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ, సొంత స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న లబ్ధిదారులకు గృహ నిర్మాణం కోసం విడతల వారీగా రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుందని చెప్పారు. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం పూర్తిగా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేశామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని త్వరగా గృహ నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు.

ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ అనంతరం లబ్ధిదారుల ఇండ్ల స్థలాల్లో శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్లు



మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి, గృహ నిర్మాణ శాఖ మంత్రికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

మొదటి విడతలో ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు: తూఫ్రాన్ కృష్ణమాచారి, కేసీగాని హంస, దొడ్ల జమున, జంగ సుమలత, నామాపురం సౌజన్య.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి దేవరాజ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అనమేని రాజు, ఎన్ఆర్ఐ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు తలారి నరసయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మెరుగు కిరణ్, చంద్రమౌళి, ఆంజనేయులు, జంగరాజు, మాధవరావు, విద్యాధర్, బాలకృష్ణతో పాటు లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిప్పలపల్లిలో నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

## – గురువు జన్మదినాన్ని సేవా కార్యక్రమంతో గుర్తుచేసిన దాతలు

ముస్తాబాద్, జూలై 17 ( ప్రజా జ్యోతి ) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో తొలి ఏకాదశి సందర్భంగా 25 మంది నిరుపేదలు, వృద్ధులు, వికలాంగులకు 13 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మటి రాజమల్లు సూచన మేరకు, గూడెం గ్రామానికి చెందిన శ్రీ చిట్నేని మాధవి, వెంకటేశ్వరరావు, విద్యాసాగర్ రావు తమ గురువైన శ్రీ గంటెల వెంకటరమణ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో ఆపన్నులకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. గతంలో కూడా చిప్పలపల్లి గ్రామంలోని నిరుపేదలకు పుస్తెమట్టెలు, చీరలు, దుప్పట్లు, బియ్యం, ఆర్థిక సహాయం అందించినట్లు గుర్తు చేశారు.

చిప్పలపల్లి గ్రామ ప్రజలు ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన శ్రీ చిట్నేని మాధవి, వెంకటేశ్వరరావు, విద్యాసాగర్ రావులకు ప్రత్యేక



కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే వారి గురువైన శ్రీ గంటెల వెంకటరమణ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మటి శ్రీనివాస్, బొమ్మ సతీష్, బొమ్మ నాగరాజు, కొమ్మటి అంజలి, పొన్నాల లింగం, పోసిగొండ నరసింహులు, మద్దికుంట నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గురువుగారి జన్మదిన సందర్భంగా అన్నపూర్ణ ఫౌండేషన్‌కు నిత్యావసర వస్తువుల విరాళం

ముస్తాబాద్, జూలై 17 ( ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలోని అమ్మ అన్నపూర్ణ ఫౌండేషన్కు గురువుగారు శ్రీ గంటెల వెంకటరమణ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీ చిట్నేని మాధవి–వెంకటేశ్వరరావు–విద్యాసాగర్ రావు కుటుంబ సభ్యులు నిత్యావసర సరుకులు, కూరగాయలు, బియ్యాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా వారు గురువుగారు శ్రీ గంటెల వెంకటరమణ ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని, భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా వారికి ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గూడెం గ్రామ సర్పంచ్ తాటిపల్లి శంకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజన్ రావు, ఉప సర్పంచ్ భవిత–నవీన్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరావు, అన్నపూర్ణ ఫౌండేషన్ సభ్యులు కుర్ర సావిత్రి, బొప్ప విజయ, స్వరూప, శంకరావు, బొప్ప పద్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడెం గ్రామ ప్రజల తరఫున శ్రీ చిట్నేని మాధవి, వెంకటేశ్వరరావు, విద్యాసాగర్ రావు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.




# సోమారంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో లంపి వైరస్ టీకాలు

ఇల్లంతకుంట జూలై 17(ప్రజజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని సోమారంపేట గ్రామంలో శుక్రవారం రోజు పశువులు లంపి చర్మ వ్యాధి బారిన పడకుండా గ్రామంలోని పశువులు వైరస్ బారిన పడకుండ గ్రమ సర్పంచ్ భారతమ్మ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో టీకాలు వేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ లంపి చర్మ వ్యాధి అనేది భారత



దేశంలోని పశువులను, ముఖ్యంగా ఆవులను ప్రభావితం చేసే అంటువ్యాధనీ ఈ వ్యాధి దోమలు, ఈగలు, పేలు వంటి కీటకాలు కుట్టడం ద్వారా వ్యాపిస్తుందనీ వ్యాధి సోకిన జంతువు మరొక జంతువుతో సన్నిహితంగా ఉన్నప్పుడు, కొత్త ప్రదేశాలకు వెళ్లినప్పుడు కూడా ఇది వ్యాపిస్తుందనీ.దీనికి తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సింది,వ్యాధి రాకుండా పశువులకు ముందస్తుగా ప్రత్యేక లంపీ వ్యాక్సిన్లు వేయించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ వెటర్నరీ డాక్టర్ గ్రామస్తుల పాల్గొన్నారు

# ప్రజా జ్యోతి ఎలిగేడు 17 కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలుస్తలేదు



ఆందోళనలో రైతులు

ఎల్వి నా ప్రభావంతో వర్షాలు తక్కువ కురుస్తాయని వాతావరణ శాఖ అయ్యిందim d ప్రకటించడంతో వర్షాలు కురవక వర్షాలు రాక కరెంటు రైతులు ఆందోళన చెందుతున్నారు పాలకులు అధికారులు త్రీఫేస్ కరెంటు ఎప్పుడు ఇస్తారో రైతులకు సమాచారం ఇవ్వాలని టిఆర్ఎస్ నాయకుడు బద్దం తిరుపతిరెడ్డి కోరాడు రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటు ఇవ్వడంలో విఫలం చెందిందని విమర్శించారు నార్లు పోసి ఎండిపోతున్న పాలకులు పట్టించుకోవడం లేదన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వంలో 9 గంటలు నాణ్యమైన విద్యుత్ను అందించిన సబ్ స్టేషన్ల ముట్టడి పేరిట డ్రామాలు చేసిన ప్రస్తుత ఎమ్మెల్యే పంటలు ఎండిపోతున్న పట్టించుకోవడం లేదన్నారు.

# బోర్వెల్, కరెంట్, వైర్,మరమ్మతులు చేయించిన కౌన్సిలర్

వేములవాడ,జులై,17:ప్రజాజ్యోతి. 26 వార్డులోని చెక్కపల్లి రోడ్ ముదిరాజ్ సంఘము వద్ద బోర్ వెల్,కరెంట్ మీటర్ బాక్సులు పాడవడం వలన షార్ట్ సర్క్యూట్ లాంటి ప్రమాదాలు సంభవిస్తాయని కౌన్సిలర్ మామిండ్ల అమర్న దృష్టికి తీసుకు రాగానే వెంటనే స్పందించి వర్షకాలం దృష్ట్యా వాటిని బోర్ వెల్ లోపలనుండి వైరు కొత్త మీటర్ బాక్సులు వరకు వైర్



ఏర్పాటు చేయడం జరిగింది. చెక్కపల్లి రోడ్డులో ఉన్న ముదిరాజ్ సంఘం దగ్గర మోటార్ బాక్స్ నుండి వైర్ ను ప్రతిసారి దొంగిలిస్తున్నారని దానికి శాశ్వత పరిష్కారంగా జెసిబి తో తవ్వించి పైప్ లైన్ వేసి సరి చేయడం జరిగినది. ఇందుకు సహకరించిన 26 వార్డ్ కౌన్సిలర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది కి వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# మత్తడి పోచమ్మ బోనాలకు హాజరైన టిఆర్ఎస్, నాయకులు

వేములవాడ,జులై,17:ప్రజాజ్యోతి. వేములవాడపట్టణంలోమత్తడిపోచమ్మబోనాలుఅంగరంగవైభవంగాజరిగినాయి. కార్యక్రమమునకు,టి.ఆర్.ఎస్,నాయకులు,మాజీసెస్,డైరెక్టర్,రామతీర్థం.రాజు,మాజీకౌన్సిలర్,నిమ్మశెట్టి.విజయ్,మాజీకౌన్సిలర్,మారం.కుమార్,జంగిటి.సంజీవ్,హాజరుఅయ్యి అమ్మవారిని దర్శనం చేసుకొని పూజలు చేశారు. పోచమ్మదేవాలయం,చైర్మన్,కూరగాయల.కొమురయ్య,వారికిసన్మానంచేశారు. ఈకార్యక్రమంలోమున్నూరుకాపురాష్ట్ర అధ్యక్షులు,కొండా.దేవయ్య,బొందిల.మహేష్,సోమినేని.మహేష్,ఉప్పుల.దేవ రాజు, తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య

సత్తుపల్లి జూలై17(ప్రజా జ్యోతి): సత్తుపల్లి మండలంలో ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని,రైతులు ఎల్ నినో ప్రభావం వల్ల సంభవించే వర్షాల హెచ్చుతగ్గుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,జిల్లా వ్యవసాయ అధికారి ఖమ్మం శ్రీ డి. పుల్లయ్య తెలిపారు. మండల వ్యవసాయ అధికారి సత్తుపల్లితో కలిసి పంటల పరిస్థితిని పరిశీలించిన అనంతరం కిష్టారం సొసైటీ నందు జరిగిన ప్రత్యమ్నాయ పంటల సాగు మరియు పంట కుంటల నిర్మాణం కార్యకమానికి ముఖ్య అతిథిగా హాజరైఆయన ఈ సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షాలు ఆలస్యంగా పడటం, మధ్యలో దీర్ఘకాలిక వర్ష విరామాలు, అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఈ పరిస్థితులు వరి, పత్తి, మొక్కజొన్న, కంది, పెసర, మినుము తదితర ఖరీఫ్ పంటల పెరుగుదలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.వర్షాభావ పరిస్థితుల వలన వరి పంట



ను తగ్గించి, ప్రత్యామ్నాయ పంటలు అయిన పెసర, మినుము, జొన్న, సజ్జ, రాగులు, నువ్వులు, ఉలవ పంట లు సాగు చేయాలని అధిక నీటి వినియోగించే పంటలు నీ తగ్గించాలని,ముఖ్యంగా చెరువులు కింద, బోర్ బావుల కింద వరి పంట సాగు చేయొద్దని దీనివలన భూగర్భజలాలు అడుగంటి తాగు నీరు కూడా అందక ఇబ్బంది పడే ప్రమాదం ఉందని తెలిపారు.వ్యవసాయ శాఖ సిఫారసు చేసిన స్వల్పకాలిక, కరవును తట్టుకునే పంట రకాలను ఎంపిక చేసుకోవాలి. నీటి సంరక్షణ చర్యలలో భాగంగా రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల యందు తప్పకుండా పంట కుంటల నిర్మాణాన్ని చెప్పట్టాలి తెలియజేశారు.వాతావరణ శాఖ సూచనలు మరియు వ్యవసాయ శాఖ సలహాలను ఎప్పటికప్పుడు పాటించాలి. ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని,పంటల నిర్వహణలో శాస్త్రీయ పద్ధతులు పాటిస్తే దిగుబడిలో నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలుకులు వి శ్రీనివాస రెడ్డి , మండల వ్యవసాయ అధికారి సత్తుపల్లి డి యన్ కె శ్రీనివాసరావు, ఏ ఈ ఓ నరేష్, సొసైటీ చైర్మన్ లక్ష్మి నారాయణ, సర్పంచ్ నరుకుళ్ల రాజేశ్వరి అప్పారావు సొసైటీ సీఈవో జగన్మోహన్ రెడ్డి , సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కిష్టారం అంబేద్కర్ నగర్ లో ప్రత్యేక వైద్య శిబిరం


సత్తుపల్లి జులై17(ప్రజా జ్యోతి) మండల పరిధిలోని కిష్టారం గ్రామం లో గల అంబేద్కర్ నగర్ కాలనీలో వాతావరణ మార్పుల కారణంగా సంక్రమించే వ్యాధుల దృష్ట్యా గ్రామ ఎం.ఎల్.హెచ్.పి నర్సింగ్ వైద్యురాలు ప్రసన్న ఆధ్వర్యంలో శుక్రవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య



శిబిరంలో జ్వరాలు, రక్తహీనత, షుగర్ వ్యాధులు ఉన్నవారికి రక్త పరీక్షలు నిర్వహించి తగిన మందులను అందించారు. వృద్ధులకు బిపి పరీక్షలు నిర్వహించి,నెలవారి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రసన్న మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తుండడంతో గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని,దోమల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని, రెండు రోజులకు మించి జ్వరం వస్తే వెంటనే వైద్యశాలను సంప్రదించి,రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం లు బేగం, సుమతి, ఆశా కార్యకర్తలు సుజాత, చిలకమ్మా తదితరులు పాల్గొన్నారు.

# మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ స్పెషల్ ఫేస్ అడ్మిషన్లు ప్రారంభం

మధిర, ప్రజా జ్యోతి: మధిరప్రజా జ్యోతి డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు సంబంధించిన దోస్త్ స్పెషల్ ఫేస్ అడ్మిషన్లు ఈ నెల 20 నుంచి ప్రారంభం కానున్నట్లు మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. రవీంద్రారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.



స్పెషల్ ఫేస్‌లో రిజిస్ట్రేషన్లు ఈ నెల 20 నుంచి 26 వరకు నిర్వహించబడతాయని, వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునేందుకు ఈ నెల 27 వరకు అవకాశం ఉంటుందని తెలిపారు. ముందస్తు దశల్లో దోస్త్ రిజిస్ట్రేషన్ చేసుకోలేకపోయిన విద్యార్థులు ఈ స్పెషల్ ఫేస్ ద్వారా దరఖాస్తు చేసుకుని డిగ్రీలో ప్రవేశం పొందవచ్చని సూచించారు. అర్హులైన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయనీ, అత్యుత్తమ విద్యా వాతావరణం, ఆధునిక సౌకర్యాలు, అనుభవజ్ఞులైన అధ్యాపకుల మార్గదర్శకత్వంతో కూడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిరలో చేరి తమ ఉన్నత విద్యకు బలమైన పునాది వేసుకోవాలని విద్యార్థులకు ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు. ఇతర వివరాల కోసం కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. రవీంద్రారెడ్డి (9440257256), వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి జి. అరుణ (9441786508), దోస్త్ సమన్వయకర్త డా. ఎస్. ఇందిర (9553359879), డా. పి. సుజాత (9177734879)లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల ప్రణాళిక అవసరం

## ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులు ఆదాయం పెంచుకోవాలి: వ్యవసాయ శాఖ అధికారి బాబురావు

అన్నపురెడ్డిపల్లి, జూలై 17, (ప్రజా జ్యోతి): కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు రైతులకు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు విధానాలపై అవగాహన కల్పించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తు ప్రణాళికతో పంటలను ఎంపిక చేసుకోవాలని, సంప్రదాయ సాగుతో పాటు ప్రత్యామ్నాయ పంటల వైపు కూడా దృష్టి సారించాలని





సూచించారు. ప్రస్తుతం వర్షపాతం, నీటి లభ్యతను బట్టి వరి సాగుకు బదులుగా పప్పుధాన్యాలు, కూరగాయల పంటలు, ఆయిల్‌పామ్ వంటి పంటలను సాగు చేస్తే సాగు ఖర్చులు తగ్గడంతో పాటు మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. పంటల వైవిధ్యీకరణ ద్వారా నేల సారవంతత పెరగడమే కాకుండా ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలను కూడా కొంత మేర తగ్గించుకోవచ్చని వివరించారు. వ్యవసాయ శాఖ సూచించిన శాస్త్రీయ పద్ధతులను అనుసరించి, నాణ్యమైన విత్తనాలు, సమతుల్య ఎరువుల వినియోగం, సమయానికి పురుగు–తెగుళ్ల నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. సందేహాలు ఉన్నప్పుడు వ్యవసాయ అధికారులను సంప్రదించి వారి సలహాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ), వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ), వ్యవసాయ శాఖ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

# పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ పూర్తి పారదర్శకంగా,నిబంధనల మేరకు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### జాబితా ఖరారైన వెంటనే రుణాలు మంజూరు చేసి,లబ్ధిదారుల ఆమోదంతో పాడి పశువులు కొనుగోలు చేయాలి

### ఇందిరా మహిళా డెయిరీ పథకంలో పరిపాలనా వ్యయాలను నియంత్రించాలి

### పాడి పశువుల కొనుగోలుకు ఎస్ఓపీ ఖరారు చేసి ప్రతి మండలంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఇందిరా మహిళా డెయిరీ పథకం అమలులో పరిపాలనా వ్యయాలను నియంత్రిస్తూ,నాణ్యత,పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరా మహిళా డెయిరీ పథకం అమలుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ అధికారు ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు.పరిపాలనా వ్యయాలను నియంత్రించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్న కలెక్టర్, సాధారణ పశువుల కొనుగోళ్లకు అమలు చేస్తున్న పరిపాలనా వ్యయ విధానాన్నే ఇందిరా మహిళా డెయిరీ పథకం పశువుల కొనుగోలులోనూ అనుసరించాలని, పరిపాలనా వ్యయాలకు ఒక ప్రామాణిక విధానాన్ని రూపొందించి నిర్ణీత పరిమితికి మించి ఖర్చు చేయరాదని



లకు పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ లబ్ధిదారుల జాబితా ఖరారైన వెంటనే సంబంధిత కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. రుణాలు మంజూరైన వెంటనే ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పాడి పశువుల కొనుగోలు ప్రక్రియను చేపట్టాలని సూచించారు.పాడి పశువుల కొనుగోలు ప్రక్రియలో లబ్ధిదారుల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలని, లబ్ధిదారులు పరిశీలించి ఆమోదించిన పశువులనే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు.కొనుగోలు బృందంలో లబ్ధిదారులతో పాటు అనుభవజ్ఞులైన పశువైద్యులు, సంబంధిత అధికారులు మాత్రమే పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రతి వారం 25 మంది లబ్ధిదారులకు మొత్తం 50 పాడి పశువులను కొనుగోలు చేసే విధంగా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.

కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని, అదే సమయంలో నాణ్యత విషయంలో స్పష్టం చేశారు.లబ్ధిదారులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమాల్లోనే పాడి పశువుల కొనుగోలు తేదీలు, కొనుగోలు విధానం, లబ్ధిదారుల బాధ్యతలు, అనుసరించాల్సిన నిబంధన లపై సమగ్ర అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.పాడి పశువుల కొనుగోలు ప్రక్రియను పూర్తిగా నిబంధనల మేరకు నిర్వహించేందుకు ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్ఓపీ)ని తక్షణమే ఖరారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో పాడి పశువుల కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కమిటీ కొనుగోలు ప్రక్రియలో నాణ్యత,పారదర్శకత, ప్రభుత్వ మార్గదర్శకాల అమలును నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, డిఆర్డిఓ శ్రీరామ్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి.జ్యోతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎం.డి. ముజాహిద్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.పురంధర్,ఎంపీడీవోలు,ఏపీఎంలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కళాశాల బస్సులపై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక నిఘా

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరు బస్సు డ్రైవర్లు పట్టివేత

## కళాశాల యాజమాన్యాలకు ట్రాఫిక్ పోలీసుల హెచ్చరిక

కొత్తగూడెం టౌన్, జూలై 17 (ప్రజాజ్యోతి): కొత్తగూడెం పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు చెందిన బస్సులపై ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీల్లో




మద్యం సేవించి బస్సులు నడుపుతున్న ఇద్దరు ప్రైవేట్ కళాశాలల బస్సు డ్రైవర్లను గుర్తించి కేసులు నమోదు చేశారు. త్రీ టౌన్ ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో కేఎల్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల (పాల్వంచ)కు చెందిన బస్సు డ్రైవర్ సనప భాస్కర్, ఎస్ఆర్‌డీజీ కళాశాల (కొత్తగూడెం)కు చెందిన బస్సు డ్రైవర్ మేడి అజయ్ మద్యం సేవించి బస్సులు నడుపుతూ పట్టుబడ్డారు. వారిపై మోటార్ వెహికల్స్ చట్టంలోని సెక్షన్ 185 కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వెంటనే సంబంధిత కళాశాల యాజమాన్యాలకు సమాచారం ఇచ్చి,




ప్రత్యామ్నాయ డ్రైవర్ల ద్వారా విద్యార్థులను సురక్షితంగా తరలించేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. విద్యార్థుల ప్రాణ భద్రత అత్యంత ముఖ్యమని, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు బస్సు డ్రైవర్లకు తప్పనిసరిగా బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించిన తర్వాతే విధులకు అనుమతించాలని సూచించారు. భవిష్యత్తులో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులు మళ్లీ పట్టుబడితే సంబంధిత యాజమాన్యాలపైనా కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు.

# తిరుమలాపురంలో ఎన్‌సీడీ ఉచిత వైద్య శిబిరం కార్యక్రమం

## పాల్గొన్న సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, డాక్టర్ సుప్రియ

చింతకాని, జూలై 17 ప్రజాజ్యోతి : చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్ (ఎన్ సి డి ) కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మరియు డాక్టర్ సుప్రియ ముఖ్య



అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్), గుండె సంబంధిత వ్యాధులు, ఇతర దీర్ఘకాలిక వ్యాధుల గుర్తింపునకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సలహాలు అందించారు. డాక్టర్ సుప్రియ మాట్లాడుతూ, 30 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఎన్‌సీడీ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా తీవ్రమైన ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఆరోగ్య సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఉమారాణి, ఏఎన్ఎం బానోత్ రాజ్యం, ఆశా వర్కర్ చాపలమడుగు రాణి, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో ఆరో నిందితుడు అరెస్టు

## బెటాలియన్ కానిస్టేబుల్ వెంకటేష్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

## మైనర్ బాలికకు ఆశ్రయం కల్పించినట్లు ఆరోపణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి | జూలై 17, ప్రజా జ్యోతి: కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో ఆరో నిందితుడు, బెటాలియన్ కానిస్టేబుల్ వెంకటేష్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ విషయాన్ని కొత్తగూడెం డీఎస్పీ ఎల్. ఆదినారాయణ శుక్రవారం విడుదల చేసిన ప్రెస్‌నోట్‌లో వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం, ప్రధాన నిందితులు మైనర్ బాలికను కొత్తగూడెం పాత డిపో ప్రాంతంలోని ఒక గదికి తీసుకెళ్లిన సమయంలో, ఆ



గదిలో ఆశ్రయం కల్పించిన వ్యక్తిగా వెంకటేష్‌పై ఆరోపణలు ఉన్నాయి. దర్యాప్తులో సేకరించిన ఆధారాల మేరకు ఆయనను కొత్తగూడెం టూ టౌన్ పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి బాధితురాలి తల్లి జూలై 11న కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇప్పటికే పలువురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు, తాజాగా ఆరో నిందితుడు వెంకటేష్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్టుతో కేసులో నమోదైన ప్రధాన నిందితులపై దర్యాప్తు మరింత ముందుకు సాగనుంది. పరారీలో ఉన్న మరో నిందితుడు జాలే నవీన్ కోసం గాలింపు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# ఐఐటీ ఖరగ్‌పూర్‌లో సీటు దక్కించుకున్న చరణ్ సంజయ్



అన్నపురెడ్డిపల్లి, జూలై 17, (ప్రజా జ్యోతి): అన్నపురెడ్డిపల్లి మండలం రాజాపురం గ్రామానికి చెందిన తేజావత్ చరణ్ సంజయ్ జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈఈ (అడ్వాన్స్‌డ్)–2026 పరీక్షలో ప్రతిభ కనబర్చి దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ఐఐటీ ఖరగ్‌పూర్‌లో సీటు దక్కించుకున్నాడు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో అర్హత సాధించిన అనంతరం జోసా కౌన్సెలింగ్ ద్వారా ఈ అవకాశాన్ని పొందాడు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన చరణ్ సంజయ్ 1000 మార్కులకు 990 మార్కులు సాధించి తన విద్యా ప్రతిభను చాటుకున్నాడు. అదే కృషి, పట్టుదలతో జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో విజయం సాధించి ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ప్రవేశం పొందాడు. రాజాపురం గ్రామం నుంచి ఐఐటీలో సీటు సాధించిన తొలి విద్యార్థిగా నిలవడం విశేషం. చరణ్ సంజయ్ తల్లిదండ్రులు ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులు. కుమారుడు ప్రతిష్ఠాత్మక ఐఐటీలో సీటు సాధించడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు, బంధుమిత్రులు చరణ్ సంజయ్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట ఉపాధ్యక్షుడుగా గంట సుదర్శన్ నియామకం

రంగారెడ్డి జూలై 17 (ప్రజాజ్యోతి)
తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా గంట సుదర్శన్ నియమితులయ్యారు. ఈ మేరకు గంట సుదర్శన్ కు బుధవారం తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రూబీ స్టీవెన్ సన్, ప్రధాన కార్యదర్శి పిండిగ వెంకన్న చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు.తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న గంట సుదర్శన్ ఉద్యమ కారుల సంక్షేమం కోసం భవిష్యత్తులో పని చేస్తారని ఆశిస్తూ ఈ నియామకం చేయడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షుడు రూబీ స్టీవెన్ సన్ పేర్కొన్నారు.రాష్ట్ర సాధనలో రాజీలేని పోరాటం చేసిన గంట



సుదర్శన్ తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమం హక్కుల కోసం క్రియాశీలకంగా పాల్గొంటారని ఆయన తెలిపారు.తెలంగాణ కోసం 2001 నుంచి సుదర్శన్ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారని రాష్ట్ర ప్రధాన పిండిగ వెంకన్న అలియాస్ తెలంగాణ వెంకన్న అన్నారు. తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు రూబీ స్టీవెన్ సన్, ప్రధాన కార్యదర్శి పిండిగ వెంకన్న కు గంట సుదర్శన్ ధన్యవాదాలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఉద్యమ కారుల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర నాయకులు బి. జాన్,జిల్లా నాయకులు ఇరుగు కిరణ్,కొమ్ము రాజశేఖర్,ఇరుగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ ఫలితాల్లో" అపోలో" మెడికల్ అకాడమీ ప్రభంజనం

రంగారెడ్డి జూలై 17 (ప్రజా జ్యోతి)
దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలలో దిల్ సుఖ్ నగర్ "అపోలో" మెడికల్ అకాడమీ ప్రభంజనం సృష్టించి అత్యుత్తమ ర్యాంకులు సాధించమని అపోలో మెడికల్ అకాడమీ చైర్మన్ పోసిరెడ్డి




శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అకాడమీలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ అకాడమీ నుండి 620 మంది నీట్ రాయగా 405 విద్యార్థులు మెడికల్ సీట్లతో పాటు, 720 మార్కులకు గాను యస్. నిఖిల్ 700 మార్కులు సాధించినట్లు తెలిపారు. విద్యా విధానంలో మార్పులకు అనుగుణంగా అనుభవ జ్ఞులైన అధ్యాపక బృందంతో బోధించడం వల్లనే అత్యుత్తమ ఫలితాలు రాబట్టగలిగామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అల్వాల మధుసూదన్, అధ్యాపకులు శ్రీధర్, రాజు, కే వి ఆర్ ,సునిల్, ఎస్ ఎం ఆర్, హరి బాబు పాల్గొనడం జరిగింది.

# నీట్-2026లో షైన్ జూనియర్ కాలేజీ విద్యార్థుల ప్రభంజనం..

హనుమకొండ జిల్లా ప్రతినిధి జులై 17 (ప్రజాజ్యోతి).




హనుమకొండలోని షైన్ జూనియర్ కాలేజీ విద్యార్థులు నీట్ –2026 ప్రవేశ పరీక్షలో కార్పొరేట్ విద్యా సంస్థలకు సమానంగా ఫలితాలు సాధించినట్లు షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్, డైరెక్టర్లు మూగుల రమ ఆరూరి కవిత పి రాజేంద్ర కుమార్ ముగుల రమేష్ లు సంయుక్తంగా తెలియజేశారు. మీ సందర్భంగా వారు మాట్లాడుతూ.. షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి నీట్ జేఈఈ మెయిన్స్ మరియు అడ్వాన్సులలో అత్యుత్తమ శిక్షణను అందిస్తున్నామన్నారు జాతీయ స్థాయిలో కాలేజీ విద్యార్థి ఎం.డి. అఖిబ్ అలీ 504 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబర్చగా, ఎం. నలిన్ ప్రభాత్ 480, టీ. హసిని 406, ఎస్. సాయి ప్రశాంతి 396 మార్కులు సాధించారు. మొత్తం 15 మంది విద్యార్థులు 350కు పైగా మార్కులు సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కుమార్ యాదవ్ యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో షైన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మారబోయిన రాజు గౌడ్ శ్రీనివాస్ గౌడ్ ప్రశాంత్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణ గిరిజనుల ఆ ధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక నాగోబా దేవాలయం

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

## కేస్లాపూర్ నాగోబా ఆల యంలో ప్రత్యేక పూజలు చేసిన చైర్మన్, సభ్యులు

ఆదిలాబాద్ బ్యూరో, జూలై 17, (ప్రజా జ్యోతి) నాగోబా దేవాలయం తెలం గాణ గిరిజనుల ఆధ్యాత్మిక విశ్వాసానికి ఒక ప్రత్యేకగా



నిలిచిందని తెలంగాణ రా ష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చై ర్మన్ బక్కి వెంకటయ్య అ న్నారు.శుక్రవారం ఉదయం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామం లోని గిరిజనుల ఆరాధ్య దై వం శ్రీ నాగోబా దేవాలయా న్ని తెలంగాణ రాష్ట్ర ఎస్టీ, ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ స భ్యులతో కలిసి భక్తిశ్రద్ధల తో దర్శించుకున్నారు. ఆల య అర్చకులు ప్రత్యేక పూ జలు నిర్వహించి, నాగోబా దేవుని ఆశీస్సులు అందిం చారు. ఈ సందర్భంగా మె శ్రం వంశీయులతో ఆత్మీ యంగా సమావేశమైన కమి షన్ చైర్మన్ నాగోబా దేవాల య చరిత్ర, మెశ్రం వంశీయు ల సంప్రదాయాలు, నాగోబా జాతర విశిష్టత, గిరిజనుల ఆచార వ్యవహారాల గు రిం చి వివరంగా తెలుసుకున్నా రు. మెశ్రం పెద్దలు నాగోబా దేవత ఆవిర్భావం, జాతర నిర్వహణ విధానం, తరత రాలుగా కొనసాగు తున్న సంప్రదాయాలు, గిరిజనుల సామాజిక, సాంస్కృతిక జీ వన విధానంపై సమగ్రంగా వివరించారు. ఈ సందర్భం గా బక్కి వెంకటయ్య మాట్లా డుతూ నాగోబా దేవాల యం తెలంగాణ గిరిజనుల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీ కగా నిలిచిందన్నారు. నాగో బా జాతర దేశవ్యాప్తంగా గి రిజన సంస్కృతికి ప్రతిబిం బమని, గిరిజనుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలి చే





గొప్ప వార సత్వమని పే ర్కొన్నారు. గిరిజన సమా జం తమ మూలాలను, సం స్కృతిని, సంప్రదాయాలను పరిరక్షించుకుంటూ భావిత రాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నా రు.గిరిజనుల సంస్కృతి, ఆ చారాలు, సంప్రదాయాలు భారతీయ సంస్కృతిలో ప్ర త్యేక స్థానాన్ని సంపాదించా యని, నాగోబా వంటి ఆ ధ్యాత్మిక కేంద్రాలు గిరిజను ల ఐక్యతకు, సంస్కృతి పరి రక్షణకు నిదర్శనంగా నిలు స్తున్నాయని తెలిపారు. గిరి జనుల ఆధ్యాత్మిక విశ్వాసా లను, వారి సాంస్కృతిక వా రసత్వాన్ని ప్రభుత్వం పరిర క్షించేందుకు కట్టుబడి ఉంద ని పేర్కొన్నారు.అనంతరం కమిషన్ సభ్యులు ఆలయ పరిసరాలను పరిశీలించి, దే వాలయ విశిష్టత, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల గురిం చి సంబంధిత అధికారుల ను అడిగి తెలుసుకు న్నారు. నాగోబా దేవాలయం, జాత ర నిర్వహణకు సంబంధించి న పలు అంశాలపై స్థానిక పె ద్దలతో అభిప్రాయాలు పం చుకున్నారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ఎస్టీ, ఎస్సీ కమిషన్ సభ్యులు కు న్రం నీలాదేవి, మెశ్రం వంశీ యుల పెద్దలు, ఆలయ అ ర్చకులు, స్థానిక ప్రజా ప్రతి నిధులు,గిరిజన నాయకు లు, అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ రైల్వే చరిత్రలో

# మరో మైలురాయి

మొదటిపేజీ తరువాయి..




జాబితాలో భారత్ చేరడం గర్వకారణం. స్వచ్ఛమైన, సుస్థిర సాంకేతికతను రైల్వే రంగంలో విస్తరించేందుకు ఇది కీలక అడుగుగా నిలుస్తుంది' అని పేర్కొన్నారు. హైడ్రోజన్ రైలు సేవలను ప్రారంభించిన దేశాల జాబితాలో ఇప్పుడు భారత్ కూడా చేరింది. ఈ ప్రాజెక్ట్ విజయవంతమైతే.. రానున్న కాలంలో మరిన్ని మార్గాల్లో ఈ సేవల్ని విస్తరించే అవకాశాలున్నాయి. ఇది రైల్వే రంగంలో కాలుష్య నియంత్రణ, కార్బన్ ఉద్గారాల తగ్గింపు, స్వచ్ఛ ఇంధన వినియోగానికి కొత్త దిశను చూపనుంది.

జర్మనీ, జపాన్, చైనా, అమెరికా వంటి దేశాలు హైడ్రోజన్ ఆధారిత రైలు సాంకేతికతను ఇప్పటికే అభివృద్ధి చేస్తున్నాయి. కాగా.. ప్రపంచంలోనే తొలి హైడ్రోజన్ ప్యాసింజర్ రైలును జర్మనీ ప్రవేశపెట్టింది. 2002లో అల్‌స్టోమ్ కొరాడియా ఐలింట్ రైలు ఎలాంటి ఇంధనం లేకుండా 1,175 కి.మీ. ప్రయాణించి రికార్డు సృష్టించింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో 2024లో తొలి హైడ్రోజన్ రైలు సేవలు ప్రారంభమయ్యాయి. అయితే.. 2027 నాటికి జపాన్.. తొలి హైడ్రోజన్ హైబ్రిడ్ రైలును అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. దేశంలో ప్రారంభం అయిన ఈ హైడ్రోజన్ రైలు తొలుత ఉత్తర రైల్వే పరిధిలోని జింద్–సోనిపత్ సెక్షన్‌లో నడుస్తుంది. 89 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. మధ్యలో 12 స్టేషన్లలో ఆగుతుంది. 10 కోచ్‌లతో ఈ రైలును అందుబాటులోకి తెచ్చారు. ఇందులో 2600 మంది ప్రయాణించొచ్చు. త్వరలోనే కల్కా–శిమ్లా వంటి సాంస్కృతిక వారసత్వ రైల్వే లైన్‌లోనూ హైడ్రోజన్ పరిజ్ఞానాన్ని వినియోగంలోకి తీసుకురావాలని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం మన దేశంలో అందుబాటులో ఉన్న విద్యుత్ రైళ్లు.. పైన ఉండే కరెంటు తీగల నుంచి విద్యుత్‌ను తీసుకుంటాయి. ఇక, సంప్రదాయ డీజిల్ రైలు ఇంజిన్లు ఇంధనాన్ని మండించి యాంత్రిక శక్తిని ఉత్పత్తి చేస్తాయి. హైడ్రోజన్ రైలు సొంతంగా కరెంట్‌ను ఉత్పత్తి చేసుకుంటుంది. దీని కోసం రైల్లో 'ప్రొటాన్ ఎక్స్ఛేంజ్ మెంబ్రేన్ ఫ్యూయెల్ సెల్' అనే చిన్నపాటి పవర్‌ప్లాంట్ ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా హైడ్రోజన్ రైళ్లు ఇంకా ఆరంభ దశలోనే ఉన్నాయి. తొలిసారిగా జర్మనీ దీన్ని ప్రవేశపెట్టింది. ఫ్రాన్స్, ఇటలీ, చైనా, జపాన్ వంటి దేశాలు ప్రయోగాత్మకంగా నడపడమో లేక పరిమితంగా వినియోగంలోకి తీసుకురావడమో చేస్తున్నాయి. 1,200 కిలోవాట్ల సామర్థ్యం ఉండే ఫ్యూయెల్ సెల్‌లో హైడ్రోజన్, ఆక్సిజన్ మధ్య రసాయన చర్య జరుగుతుంది. తద్వారా విద్యుత్ ఉత్పత్తవుతుంది. హైడ్రోజన్‌ను ట్యాంకుల రూపంలో రైలు మోసుకెళుతుంది. ఆక్సిజన్‌ను పరిసరాల్లోని గాలి నుంచి సేకరిస్తుంది.

ఇలా ఉత్పత్తయిన విద్యుత్.. రైలులోని ట్రాక్షన్ మోటార్లకు శక్తిని అందిస్తుంది. అవి చక్రాలను నడుపుతాయి. దీని ప్రొపల్షన్ వ్యవస్థ సామర్థ్యం 3,200 హెచ్‌పీ. దీంతో ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వినియోగంలో ఉన్న శక్తిమంతమైన హైడ్రోజన్ రైళ్లలో ఒకటిగా ఇది నిలిచింది. ఇది గంటకు 75 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. ఇది శుద్ధ ఇంధన పరిజ్ఞానం. ఈ ప్రక్రియలో నీటి ఆవిరి, వేడి మాత్రమే ఉప ఉత్పత్తులుగా వెలువడతాయి. ఇందులో దహనచర్య జరగదు. అందువల్ల హానికారక పొగ, కర్బనఉద్గారాలు వెలువడవు. ధ్వని కూడా తక్కువే. రైల్లోని నాన్‌స్టాప్ వెంటిలేషన్ వ్యవస్థ.. గాలి ఎప్పటికప్పుడు బయటకు వెళ్లేలా చూస్తుంది. అందువల్ల ఏదైనా లీకేజీ తలెత్తినా అది గాల్లోకి వెళ్లి, పలుచబడిపోతుంది. ప్రమాదాన్ని గుర్తిస్తే.. ఆటోమేటిక్ షట్‌ఆఫ్ వ్యవస్థ తనంతట తాను హైడ్రోజన్ సరఫరాను నిలిపివేస్తుంది. ఈ రైల్లో బహుళ అంచెల భద్రతా వ్యవస్థలు ఉన్నాయి. అవి హైడ్రోజన్ లీకేజీలు, వేడి, మంటలు, పొగ వంటి ముప్పులపై ఎప్పటికప్పుడు కన్నేసి ఉంచుతాయి. ఏదైనా సమస్య ఉత్పన్నమైతే సెకన్లలోనే అప్రమత్తం చేస్తాయి. భద్రతకు ప్రాధాన్యమిస్తూ లోకోపైలట్ క్యాబిన్‌ను ప్రత్యేకంగా డిజైన్ చేశారు. లోకో పైలట్ ఎదుట ఉండే ఒక స్క్రీన్.. అన్ని అంశాలను ఎప్పటికప్పుడు తెలియజేస్తుంది.

# ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త

మొదటిపేజీ తరువాయి..

డిజిటల్ హెల్త్ కార్డులు, ట్రస్ట్ డీడ్‌ను మంత్రులు ఆవిష్కరించారు. ఈ పథకం ద్వారా మొత్తం 17.88 లక్షల మందికి ఆరోగ్య భద్రత లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా 886 ప్రైవేట్, 114 ప్రభుత్వ ఆస్పత్రుల్లో లబ్దిదారులకి నగదు రహిత చికిత్స పొందే అవకాశం కల్పించారు. అపోలో, యశోద, కిమ్స్, మెడికవర్, కేర్, కామినేని, కాంటినెంటల్, స్టార్, బసవతారకం వంటి కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ సేవలు పొందొచ్చు. మొత్తం 1,816 వైద్య, శస్త్రచికిత్స ప్యాకేజీలను ఈ పథకం ద్వారా అమలు చేయనున్నారు. ప్రీ–ఆథరైజేషన్ నుంచి ÷–లకెయిమ్ సెటిల్‌మెంట్ వరకు ప్రక్రియ మొత్తం పూర్తిగా డిజిటల్ విధానంలో కొనసాగనుంది. ఉద్యోగులు, పెన్షనర్ల భాగస్వామ్యంతో ఇఊఅ÷ ట్రస్ట్ ద్వారా దీన్ని అమలు చేయనున్నారు. ఉద్యోగుల కంట్రిబ్యూషన్‌కు సమానంగా ప్రభుత్వం కూడా వాటా ఇవ్వనుంది. దీని అమలు కోసం రాష్ట్రంలో ప్రస్తుతం 12 వెల్‌నెస్ సెంటర్లు ఉండగా.. త్వరలో మరో 24 వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. ఇకపై ప్రతి వెల్‌నెస్ సెంటర్‌ను ప్రభుత్వ జనరల్ ఆస్పత్రితో అనుసంధానం చేయనున్నారు. దీని ద్వారా నాణ్యమైన, పారదర్శక, సుస్థిర వైద్య సేవలను ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసినట్లైంది.



# నేడు బిఆర్ఎస్ యువ సంగ్రామ సభ

మొదటిపేజీ తరువాయి..

సరూర్‌నగర్ స్టేడియంలో సభ నిర్వహించుకోవచ్చని తెలిపింది. ఈ మేరకు షరతులతో కూడిన అనుమతిని హైకోర్టు ఇచ్చింది. సభ రోజు హైవేను బ్లాక్ చేయొద్దని విచారణ సందర్భంగా ధర్మాసనం ఆదేశించింది. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించొద్దని పేర్కొంది. పోలీసుల సూచనలు పాటించాలని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్




అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు రాష్ట్ర యువతకు అనేక హామీలు ఇచ్చారని బీఆర్ఎస్ యువజన విభాగం నేతలు చెబుతున్నారు. ఆ సమయంలో సరూర్‌నగర్ స్టేడియం నుంచే వారు యూత్ డిక్లరేషన్ ప్రకటించారని వెల్లడిస్తున్నారు. నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నో వాగ్దానాలను యువతకు ఇచ్చారని అంటున్నారు. నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు వారిని మోసం చేస్తోందని ఆరోపిస్తున్నారు. యువతకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ఇప్పటివరకు అమలు చేయలేదని బీఆర్ఎస్ యువజన విభాగం నేతలు పేర్కొంటున్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ యువ సంగ్రామ సభ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని గులాబీ నేతలు నిర్ణయించారు. అయితే, ఈ సభకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో తెలంగాణ హైకోర్టును బీఆర్ఎస్ నేతలు ఆశ్రయించగా.. తాజాగా వారి సభకు న్యాయస్థానం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు శనివారం నిర్వహించే సభకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు, విద్యార్థులు, యువత పెద్దఎత్తున తరలిరావాలని గులాబీ నేతలు పిలుపునిచ్చారు. కాగా, ఈ సభకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

ఈ నేపథ్యంలో ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. ' జూలై 18న సరూర్‌నగర్ స్టేడియంలో జరగబోయే యువ సంగ్రామ సదస్సును అడ్డుకొని, నిరుద్యోగ యువత గొంతు నొక్కుదామని ప్రయత్నించిన రేవంత్ రెడ్డి కుట్ర విఫలమయ్యింది. కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి నిరాకరిస్తే... గౌరవ హైకోర్టు ప్రజాస్వామ్య హక్కులను కాపాడుతూ, సదస్సుకు అనుమతి ఇచ్చిందని పేర్కొన్నారు. 'కాంగ్రెస్ ఎన్ని అవరోధాలు సృష్టించినా... యువత తరఫున బీఆర్ఎస్ పార్టీ గళం విప్పుతూనే ఉంటుంది. యువతీ యువకులారా.. తరలిరండి.. సరూర్‌నగర్ స్టేడియం వేదికగా కాంగ్రెస్ మోసాలను ఎండగడదాం. రేవంత్ సర్కార్ మెడలు వంచుదాం. హామీల అమలుకు జంగ్ సైరన్ పూరిద్దాం. ఛలో సరూర్‌నగర్ స్టేడియం. నేటి ఉదయం 10 గంటలకు' అని కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్నిక వేళ ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేదని బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది. ముఖ్యంగా యువతకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కార్ అమలు చేయలేదని విమర్శించింది. అందుకోసం జులై 18వ తేదీన సరూర్ నగర్ స్టేడియం వేదికగా యువ సంగ్రామ సదస్సు నిర్వహించాలని ఆ పార్టీ నిర్ణయించింది. ఈ సదస్సుకు హాజరుకావాలని యువతకు పిలుపునిచ్చింది. ఈ సదస్సు కోసం బీఆర్ఎస్ పార్టీ ఏర్పాట్లు చేసింది. అయితే దీనికి పోలీసులు అనుమతి ఇవ్వలేదు. దీంతో బీఆర్ఎస్ పార్టీ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై శుక్రవారం కోర్టు విచారణ జరిపింది. వాంతి భద్రతల సమస్య తలెత్తుతుందంటూ నిఘా వర్గాల నుంచి నివేదిక అందిందని ప్రభుత్వం తరఫున న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే సదస్సు నిర్వహించే ప్రాంతంలో పార్కింగ్ ఏర్పాట్లు లేవని తెలిపారు. దాంతో 17 రోజుల క్రితం ఈ సదస్సు అనుమతి కోసం దరఖాస్తు చేసుకుంటే.. ఎందుకు నిర్ణయం తీసుకోలేదని ప్రభుత్వం తరఫు న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ విషయాలను ఆ పార్టీ దృష్టికి ఎందుకు తీసుకెళ్లలేదంటూ ప్రశ్నించింది. దీంతో ఈ సదస్సు నిర్వహణకు షరతులతో కూడిన అనుమతిని హైకోర్టు మంజూరు చేసింది.

# ప్రయాణికుల్లో రెండో తరగతి సరికాదు

## సెకంట్ క్లాస్ కేవలం కోచ్ గుర్తింపునకే
## రైల్వేప్రయాణికుల భద్రతపైనా సుప్రీం కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,జులై17(ప్రజాజ్యోతి): రైల్వే ప్రయాణికుల ఆత్మగౌరవం, భద్రత, ప్రమాద పరిహారానికి సంబంధించి సుప్రీంకోర్టు కీలకమైన వ్యాఖ్యలు చేసింది. ఇకపై ప్రయాణికులను 'రెండవ తరగతి ప్రయాణికులు' అని సంబోధించవద్దని రైల్వే శాఖను ఆక్షేపించింది. 'క్లాస్' అనే విభజన కేవలం రైలు కోచ్‌లకు మాత్రమే పరిమితం కావాలని, మనుషులకు కాదని జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్. కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రయాణికులను అలా పిలవడం రాజ్యాంగం కల్పించిన సమానత్వ స్ఫూర్తికి విరుద్ధమని, ఇది గత చరిత్రలోని వర్గ విభజనలను గుర్తు చేస్తోందని ధర్మాసనం తీవ్రంగా ఆక్షేపించింది.
ఒక రైలు ప్రమాద బాధితురాలికి రూ. 8 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించిన కోర్టు.. ప్రమాద సమయంలో టికెట్ పోయినంత మాత్రాన పరిహారాన్ని నిరాకరించడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. బాధిత కుటుంబాలు అఫిడవిట్ ఇస్తే సరిపోతుందని, సదరు ప్రయాణికుడికి టికెట్ లేదని నిరూపించాల్సిన బాధ్యత పూర్తిగా రైల్వే శాఖదేనని స్పష్టం చేసింది. రైల్వే ప్రమాద పరిహార చట్టాలను మానవతా దృక్పథంతో, ఉదారంగా అమలు చేయాలని ధర్మాసనం హితవు పలికింది. భద్రతా నిబంధనలు కాగితాల్లో బాగున్నా.. క్షేత్రస్థాయిలో అమలు



లోపించిందని అసంతృప్తి వ్యక్తం చేసింది. రైల్వేల్లో ఉన్న ఖాళీలను తక్షణమే భర్తీ చేయడం ద్వారా యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా, రైల్వే భద్రతను కూడా మెరుగుపరచవచ్చని కోర్టు సూచించింది. అదే సమయంలో ప్రయాణికులు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని, ప్రాణాలకు తెగించి ఫుట్‌బోర్డ్ ప్రయాణాలు చేయవద్దని ధర్మాసనం హెచ్చరించింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967